అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 13-12-2024
సంపుటి : 10 సంచిక : 344 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



18 ఏండ్ల కుర్రాడు గుకేశ్ దొమ్మరాజు చదరంగంలో చరిత్ర సృష్టించాడు. 11 ఏండ్ల క్రితం భారత్ చేజారిన ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ కిరీటాన్ని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చాడు. చెస్ మాంత్రికుడు, చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్‌పై గుకేశ్ దొమ్మరాజు చారిత్రక విజయం సాధించాడు.

చదరంగ రారాజు గుకేశ్ దొమ్మరాజు

18 ఏండ్లకే వరల్డ్ చెస్ కిరీటం సొంతం

డింగ్ లిరెన్‌పై గుకేశ్ చారిత్రక విజయం

ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ 2025

వివరాలు 5లో

జమిలీకి క్యాబినెట్ ఆమోదం



ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు

రాజ్యాంగ విరుద్ధమంటున్న ప్రతిపక్షాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'ఒకే దేశం...ఒకే ఎన్నిక'కు సంబంధించిన ముసాయిదా బిల్లుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గం సమావేశమైంది. ఈ ముసాయిదా బిల్లును ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఆ తరువాత సంబంధిత పార్లమెంటరీ కమిటీకి పంపే అవకాశం ఉంది. ఈ కమిటీ ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభల స్వీకర్లను ...15లో



ప్రార్థనా స్థలాలపై సర్వేలు ఆపండి

కొత్త వ్యాజ్యాలు స్వీకరించొద్దు

మధ్యంతర ఆదేశాలు వద్దు : దిగువ కోర్టులకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల యాజమాన్యం, హక్కులను సవాలు చేస్తూ దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించవద్దని సుప్రీంకోర్టు గురువారం దేశంలోని న్యాయస్థానాలన్నింటినీ ఆదేశించింది. 'తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ కొత్తగా వ్యాజ్యాలు నమోదు చేయవద్దు. ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దు. ఇప్పటికే పెండింగులో ఉన్న పిటిషన్లకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు లేదా తుది ఆదేశాలు ఇవ్వకూడదు. సర్వేలు జరపాల్సిందిగా ఆదేశించకూడదు' అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వారణాసిలోని జ్ఞానవాపి వివాదం, మధురలోని కృష్ణ జన్మభూమి వివాదం సహా పలు ప్రార్థనా స్థలాలకు కూడా ...15లో

రైతుకు బేడీలు

పోలీసుల తీరుపై సీఎం సీరియస్

సంగారెడ్డి సెంట్రల్ జైల్లో లగచర్ల అన్నదాతకు గుండెపోటు

గతంలోనే గాంధీలో వైద్య పరీక్షలు చేయించిన జైలు సిబ్బంది

ఇంటి వద్ద ఉన్నపుడే అనారోగ్యం

బేడీలతో ఆస్పత్రికి తరలించిన పోలీసులు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి, సంగారెడ్డి

ఫార్మా సిటీ భూ సేకరణ కోసం వెళ్లిన కలెక్టర్‌పై జరిగిన దాడి కేసులో అరెస్టయి సంగారెడ్డి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న లగచర్ల రైతుకు గుండెపోటు వచ్చింది. రైతు హీర్యా నాయక్ జైల్లో అనారోగ్యం పాలవడంతో వైద్య పరీక్షలు చేస్తుండగా గుండెపోటు వచ్చిందన్న విషయం గుర్తించారు. దాంతో జైలు సిబ్బంది బుధవారం రాత్రి హుటాహుటిన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే మూడు రోజుల ముందే ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లిన జైలు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించి తీసుకువచ్చారు. మళ్లీ బుధవారం రాత్రి ఛాతీలో నొప్పి వస్తుందని చెప్పడంతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లడంతో వైద్యులు ...15లో

అన్యాయం

లగచర్ల దాడి కేసులో సంగారెడ్డి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతుకు ఛాతీనొప్పి వస్తే కనీస మానవత్వం లేకుండా బేడీలు వేసి తీసుకెళ్లడం దారుణం. రైతు హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలి. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

సీఎం క్రూర మనస్తత్వానికి నిదర్శనం

రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేటీఆర్

హైకోర్టు సుమోటోగా స్వీకరించాలి 15లో.



అంత అవసరమేంటీ!

కరుడగట్టిన నేరస్తుని మాదిరి సంకెళ్లా...?

తక్షణమే విచారణ చేసి నివేదిక ఇవ్వండి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



రిమాండ్ ఖైదీ లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండెపోటు వస్తే అతనికి ఖైదీకి వేసిన మాదిరిగా బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ విషయం మీడియాలో రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఘటనపై అధికారుల ద్వారా సమాచారం తెలుసుకొని జైలు అధికారులపై సీరియస్ అయ్యారు. రిమాండ్ ఖైదీకి బేడీలు వేయాల్సిన అవసరం ఏముందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. నిందితునికి గుండెపోటు వచ్చి చావు బతుకుల మధ్య ఉంటే కనీసం రైతు అని కూడా చూడకుండా, కరుడుగట్టిన నేరస్తుని మాదిరి సంకెళ్లు వేయడం పట్ల విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. జైలు సిబ్బంది తీరు పట్ల సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

దండకారణ్యంలో మళ్లీ పేలిన తూటా

అబూజ్‌మడ్‌లో 12 మంది మావోయిస్టుల మృతి

నారాయణపూర్-బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఘటన



నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ అబూజ్‌మడ్ అడవుల్లో మళ్లీ తూటా పేలింది. అటు దంతేవాడ జిల్లా ఇటు బీజాపూర్ జిల్లా సరిహద్దులోని అబూజ్‌మడ్ దండకారణ్యం రేఖ వాయ గ్రామ సమీపంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు దంతేవాడ ఎస్పీ గౌరవరై తెలిపారు. అయితే 15న కేంద్రహోం శాఖమంత్రి అమిత్‌షా బస్తర్ పర్యటనకు ముందే ఈ కాల్పులు జరగటం చర్చనీయాంశంగా మారింది.

ఎస్పీ గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన 40 నుంచి 50 మంది పెద్ద క్యాడర్ మావోయిస్టుల ఉనికి ఉన్నట్టు సమాచారం అందింది. దీంతో దంతెవాడ, నారాయణ పూర్, కొండగావ్, బస్తర్ జిల్లాలకు చెందిన సైనికులు, డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు అడవిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరంగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 12మంది మావోయిస్టులు మృతి చెందినట్టు ఎస్పీ ధ్రువీకరించారు. కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే, బీజేపీ ప్రభుత్వ హయాంలో కేవలం ఒక ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులు హతమయ్యారు.

అమిత్‌షా పర్యటనకు ముందు ఎదురు కాల్పులు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా 15న బస్తర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా భద్రతా బలగాలను దింపారు. అయితే మాడ్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వేయి మందికి పైగా సైనికులను ఆపరేషన్ కోసం రప్పించారు. మావోయిస్టులు సమావేశమైన ప్రాంతాన్ని చుట్టుముట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పు లతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైందని స్థానికులు తెలిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం మంత్రి విజయ్ శర్మ మాట్లాడుతూ మావోయిస్టులను నియంత్రించే చర్యలు కొనసాగుతాయని చెప్పారు.



దేశాన్ని అమ్మనీయం

పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన

అదానీ ముడుపుల వ్యవహారంపై జేపీసీకి పట్టు

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ నోటీస్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'దేశాన్ని అమ్మనీయం'(దేశ్ బిక్నే నహి దేంగే) అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఆవరణ దద్దరిల్లింది. అదానీ ముడుపుల వ్యవహారంపై చర్చకు పట్టుబడుతూ ఇండియా బ్లాక్ పార్టీలు గురువారం కూడా వినూత్నంగా ఆందోళన చేపట్టాయి. 'దేశ్ బిక్నే నహి దేంగే' అని హిందీలో ఒక్కో అక్షరంతో రాసి ఉన్న ఒక్కో ప్లకార్డు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. సభకు వెళ్లే ప్రధాన గేటు మకర ద్వారం, సంసద్ భవన్ (ఓల్డ్ పార్లమెంట్ భవనం) ముందు ప్రతిపక్ష ఎంపీలంతా మానవహారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ, అదానీకి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, శివసేన, డీఎంకే, ఎన్సీపీ, ఆప్, కేరళ కాంగ్రెస్, జేఎంఎం, ఐయూఎంఎల్ తదితర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జేపీసీ)తో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సుముఖంగా లేని కేంద్ర ప్రభుత్వం, ప్రజల దృష్టి మరల్చేలా వ్యవహరిస్తోందని, ఉభయ సభలను ఉద్దేశపూర్వకంగానే వాయిదా వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉభయ సభలు వాయిదా


పార్లమెంట్ ఉభయ సభలు గురువారంనాడూ వాయిదాల పర్వం తొక్కాయి. సభలు ప్రారంభమైన క్షణం నుంచి అధికార, ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలతో గందరగోళం నెలకొంది. దీంతో లోక్‌సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తరువాత మరోసారి మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్టు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తరువాత, జీరో అవర్‌లో ప్రతిష్ఠంభన మొదలైంది. కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులున్నట్టు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని స్పీకర్ చైర్‌లో ఉన్న ...15లో

రహదారుల అభివృద్ధికి సహకరించండి

ట్రిబుల్ ఆర్‌కు సాంకేతిక, ఆర్థిక అనుమతులివ్వండి

హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి

హైదరాబాద్-విజయవాడ ఆరు వరుసల విస్తరణకు డీపీఆర్ ఆమోదించండి : జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి (159 కిలో మీటర్ల) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులను వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం రాత్రి సమావేశమయ్యారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161 ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్‌హెచ్-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి వేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు 2024-25 బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని ఆరు వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్-63 (16) వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పర్వత్ మాల ప్రాజెక్ట్‌లో యాదాద్రి ...16లో

అసెంబ్లీ సమావేశాల్లోనే వేతనాల పెంపు ప్రకటించాలి

24 రోజుల సమ్మె కాలం బకాయిలు చెల్లించాలి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీత, జయలక్ష్మి

ధర్నాచౌక్‌లో అంగన్వాడీల భారీ ధర్నా

నవతెలంగాణ-ముషీరాబాద్

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ వేతనాలను రూ.18 వేలకు పెంచుతున్నట్టు శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.సునీత, జయలక్ష్మి అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద అంగన్వాడీలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలను పిల్లలకు రూ.1.15 పైసల నుంచి ...15లో



వికారాబాద్‌లో మాజీ మహిళా మంత్రుల అరెస్టు

ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థినుల పరామర్శకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు

చంగముల్ పీఎస్‌కు సబితాఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్

పోలీస్ స్టేషన్‌లోకి మీడియాను అనుమతించని పోలీసులు

నవాబుపేట పీఎస్‌కు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

అవసరమైతే మీడియాను కూడా అరెస్ట్ చేస్తారేమో..? ఎమ్మెల్యే సబిత

7లో..



ప్రపంచవ్యాప్తంగా 54 మంది జర్నలిస్టులు మృతి

ఈ ఏడాదిలో మరణాలపై రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ నివేదిక



పారిస్: ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాదిలో 54 మంది జర్నలిస్టులు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు లేదా వారి వృత్తి కారణంగా మృతి చెందారు. వారిలో మూడో వంతు ఇజ్రాయిల్ సైన్యం చేత చంపబడ్డారని గురువారం రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ (ఆరెస్ఎఫ్) ప్రచురించిన వార్షిక నివేదికలో పేర్కొంది. పత్రికా స్వేచ్ఛ, ఎన్జీఓల సమాచారం ప్రకారం ఈ సంవత్సరంలో 18 మంది జర్నలిస్టుల మరణాలకు ఇజ్రాయిల్ సాయుధ దళాలు కారణమ ...15లో

కొట్టినందుకు చింతిస్తున్నా..

మీ ఇంట్లో ఎవరైనా దూరితే అంగీకరిస్తారా

ఆడియోలో నటుడు మోహన్ బాబు

జర్నలిస్టుపై దాడి ఘటనలో హత్యాయత్నం కేసు



నవతెలంగాణ-సిటీబ్యూరో/ బడంగ్‌పేట్

జర్నలిస్టును కొట్టిన మాట నిజమే.. కానీ ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలని, అయినప్పటికీ అలా కొట్టినందుకు చింతిస్తున్నానని సినీ నటుడు మోహన్‌బాబు అన్నారు. గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఆయన 11 నిమిషాల ఆడియో విడుదల చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ.. "జర్నలిస్టును కొట్టాలని తాను దైవసాక్షిగా అనుకోలేదు. ఫ్యామిలీ విషయాల్లో ఇతరులు ఎవరైనా జోక్యం చేసుకోవచ్చా..? ఈ విషయాన్ని గురించి ప్రజలు, రాజకీయ ...7లో

కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్షను ఖండించండి : ఎస్‌సీకేఎస్

23న సింగరేణి డే సందర్భంగా నిరసనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి సంస్థ 'ఒకే కుటుంబం..ఒకే గమ్యం..ఒకే లక్ష్యం' నినాదం ఆచరణలో అమలు కావడం లేదనీ, 'అధికారుల కుటుంబం వేరు..పర్మినెంట్ కార్మికుల కుటుంబం వేరు..కాంట్రాక్టు కార్మికుల కుటుంబం వేరు' అన్నట్టుగా యాజమాన్యం వ్యవహరిస్తోన్నదని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం విమర్శించింది. యాజమాన్యం తీరును ఖండిస్తూ సింగరేణి డే సందర్భంగా ఈ నెల 23న నిరసనలు తెలుపుతున్నట్టు ప్రకటించింది. రెండో తరగతి పౌరులుగా చూస్తూ కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష చూపడాన్ని ఖండించింది. గురువారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీనివాస్, బి.మధు ఒక ప్రకటన విడుదల చేశారు. కోలిండియా వేతనాల అమలు, వైద్య సదుపాయాల కల్పన, క్యాంటీన్ సౌకర్యం, పండుగలు, జాతీయ సెలవుల అమలు, ఖాళీ క్వార్టర్స్ కేటాయింపు, ఇలా అన్నింటిలోనూ కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని వాపోయారు. వేతనాల పెంపు, చట్టబద్ధ సౌకర్యాల కల్పనపై నిరంతరం పోరాడుతున్నా యాజమాన్యా నికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు. 2022లో 18 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాన్ని సైతం యాజమాన్యం అమలు చేయడం లేదని వాపోయారు. తాము గెలిస్తే నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమ పట్ల యాజమాన్యం చూపుతున్న వివక్షను వ్యతిరేకంగా 23న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నల్లబ్యాడ్జీలు, నల్ల జెండాలతో నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S.NO. 971 OF 2020

BETWEEN::
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep. by its POA Holder and Manager, Mr. Karthik Punna S/o. Krishna Punna Aged 29 years, Occ: Manager R/o. Hyderabad. ...Plaintiff
AND
Battula Vamshi Krishna
To
Battula Vamshi Krishna
S/o. Battula Alakaiah, Aged about: 30 years, Occ: Private Employee R/o : Flat No. 607, A Block, Landmark Towers, Near HDFC Bank, Miyapur Hyderabad-500050 ...Defendant

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 06-01-2025 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

హైదరాబాద్‌లో భారీ దోపిడీ

మారణాయుధాలతో బెదిరించి కేజీ బంగారం చోరీ

నవతెలంగాణ - ముషీరాబాద్

హైదరాబాద్‌లోని దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ దోపిడీ జరిగింది. ఓ నగల వ్యాపారిని దుండగులు మారణాయుధాలతో బెదిరించి సుమారు కేజీ బంగారం దొంగిలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంజిత్ గోరి నగల వ్యాపారి. దోమలగూడలోని అరవింద్ కాలనీలో ఇంట్లోనే బంగారం వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అయితే, బుధవారం సుమారు ఏడు నుంచి 8 మంది దుండగులు ఇంట్లోకి చొరబడి కత్తులు, తుపాకులతో బెదిరించి దాదాపు కేజీ బంగారం ఎత్తుకెళ్లారు. వెంటనే వ్యాపారి స్థానిక దోమలగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. నిందితుల ఆచూకీ కోసం సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD- I
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, AT: HYDERABAD

O. A. 386 / 2024

Summons under sub-section (4)OF Section19 of the ACT, read with sub-rule(2A) of rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules 1993

Between:
Canara Bank, Pathergatti Branch, Hyderabad. ...Applicant
And
M/s. M.K. Foods and another ..Defendants
To,
1.M/s. M K FOODS (D.1)
rep. by Sole Proprietor Sri Irfan Ali Mardhani 4-299, Sriram Colony, Jalpally Village, Ranga Reddy District-500 077 and H.No.2-342/1, Jalpally (v), Balapur (M), R.R. District-500 005.
2. Sri Irfan Ali Mardhani (D.2)
S/o. Sri Mansoor Ali Mardhani
R/o. 4-299, Sriram Colony, Jalpally Village, Ranga Reddy District-500 077.

SUMMONS

Whereas the OA No.386 of 2024 was listed before the Hon'ble Presiding Officer / Registrar, on 4.12.2024.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/ Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.32,42,336.21ps., (Rupees Thirty Two Lakhs Forty Two thousand Three Hundred and Thirty Six and Twenty One paise only))

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on 17.1.2025 at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this tribnual on this the 4th day of december, 2024.

REGISTRAR,
DEBTS RECOVERY TRIBUNAL-I
3rd FLOOR, TRIVENI COMPLEX,
ABIDS, HYDERABAD-500001

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD- I
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, AT: HYDERABAD

Case No.O. A. /223 / 2024

Summons under sub-section (4)OF Section19 of the ACT, read with sub-rule(2A) of rule 5 of Debt Recovery Tribunal (Procedure) Rules 1993

Between:
Union Bank of India, Beeramguda Branch ...Applicant
And
M/s. Genex Tubing Solutions And others ...Defendants
To,
M/s. GENEX TUBING SOLUTIONS, (D.1)
Rep. by its partners, R/o. Plot No.390, S.Nos.229 to 246, BN Reddy Nagar Colony, Cherlapally, Hyderabad-500 051.

SUMMONS

Whereas the OA No.223 OF 2024 was listed before the Hon'ble Presiding Officer on 10-12-2024.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/ Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.39,01,648.39 ps., (Rupees Thirty Nine Lakhs One thousand Four hundred and Sixty Eight and Thirty Nine paise only)

In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on 20-1-2025 at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

Given Under my Hand and seal of this Tribnual on this the 10th Day of December, 2024.

REGISTRAR,
DEBTS RECOVERY TRIBUNAL-I
3rd FLOOR, TRIVENI COMPLEX,
ABIDS, HYDERABAD-500001

ప్రజాప్రతినిధులకు శిక్షణ

కొత్త సంప్రదాయానికి నాంది

- ముగింపు కార్యక్రమంలో గుత్తా, గడ్డం ప్రసాద్‌కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు శిక్షణ ఇవ్వడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంప్రదాయానికి నాంది పలికిందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చెప్పారు. గతంలో ఎప్పుడు నిర్వహించని విధంగా ప్రజాప్రతినిధులకు శాసనసభ విధి, విధానాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం సహకారం అందిస్తే త్వరలోనే అసెంబ్లీ, శాసన మండలిలో అన్ని కమిటీలను పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే స్టడీ టూర్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్టు వివరించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా చైర్మెన్, స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి అధికారికంగా శాసన పరిషత్తు, శాసనసభ సభ్యులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. శాసన వ్యవహారాలను తెలుసుకోవాలనే ఆసక్తితో సభ్యులు హాజరయ్యారని వివరించారు. మనం ఎంత థియరీ నేర్చుకున్నా దానిని ప్రాక్టికల్‌గా ఇంప్లిమెంట్ చేస్తేనే దానికి విలువ, నిజమైన గుర్తింపు ఉంటుందన్నారు. సభ్యులు తెలుసుకున్న విషయాలను వచ్చే సమావేశాల్లో అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్‌రెడ్డి, శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్, అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తారామతి బారాధారిలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, హాజరయ్యారు. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ కోదండరాం, టూరిజం డైరెక్టర్ హనుమంతు జండగే, టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ ఎమ్‌డీ ప్రకాష్ రెడ్డి స్వాగతం పలికారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : HUZURABAD
S.O.P No. 04 Of 2024

Between:
Kazipeta Sathyanarayana & others .... Petitioner
AND
Kazipeta Nimisha & others .... Respondents
To,
1. Kazipeta Nimisha, D/o Late Phanindra, aged about 9 years, minor R/by her natural mother namely Sriperumbudur Ravali @ Kazipeta Ravali, Occ: Doctor, H-No. 2-4-633/1, Ramnagar, Hanmakonda.
2. The Tahasildar, Huzurabad.
3. Bajaj Allianz life insurance company private Limited. Office at Bajaj Allianz house, Airport road, Yerawada, Pune-411006.
4. To whom so it may concern.

TO WHOMSOEVER IT MAY CONCERN

Whereas the above named petitioners have filed the above petition for issuance a succession certificate to the petitioners and the respondent No. 1 enabling them to get death benefits of Late Kazipeta Phanindra from the Bajaj Allianz life insurance private Limited company from under policy No. 0346129283 and that where as the notice to the respondent No. 4 is to be served through public notice.

Take notice that the above case stands posted on **20.12.2024** at 10.30 a.m. before the Hon'ble Senior Civil Judge Court, Huzurabad for your appearance and counter if any. In default of your appearance on the said date, at the said time, the matter will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-
Mukkera Rajamouly (Raju), Advocate - Huzurabad, 9440545576

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S. No. 3389 OF 2022

BETWEEN :
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep. by its POA Holder and Manager Mr. Devarobina Akshay S/o. Srinivas, Aged 23 years, Occ: Manager R/o. Hyderabad. ...Plaintiff
AND
Cheedella Nagarjun
To,
Cheedella Nagarjun
S/D/W/o. Bapiraju Cheedella
Aged about: 39 years, Occ: Private Employee, R/o: 8-2-293/82-23-C, Road No. 5, Indhira Nagar, Annapurna Studio, 7 Acres, Khairtabad, Hyderabad-500034 ...Defendant

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 06-01-2025 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

BY ORDER OF THE HONOURABLE COURT
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H. No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad- 82.

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
డిప్యూటీ డైరెక్టర్, యుబిడి, సికింద్రాబాద్ జోన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

[illegible] తేది: 12.12.2024 ... https://tender.telangana.gov.in ...

DIPR R.O.No.7822-PP/CL/ADVT/1/2024-25, Dt: 12-12-2024

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
నోటిఫికేషన్

నోటి నెం: 43/EE/D-14/GHMC/KZ/2024-25, తేది: 11-12-2024

[illegible]

DIPR R.O.No.7817-PP/CL/ADVT/1/2024-25, Dt: 12-12-2024

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	అస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	[illegible] LBHYD00006268815/ TBHYD00006247298	[illegible] 12.07.2024.	27/06/2024 Rs. 12,86,313.00/-	హైదరాబాద్

[illegible]

తేది : డిసెంబర్ 13, 2024
ప్రదేశం : హైదరాబాద్
నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

మహిళా సంఘాల సభ్యులకు చీరలు

- పలు రకాల డిజైన్లను పరిశీలించిన మంత్రి సీతక్క, అధికారులు
- అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకిచ్చే యూనిఫామ్ ఫైనల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ చరిత్రలో మొదటి సారి మహిళా సమాఖ్య సభ్యులకు చీరలను ఇవ్వబోతున్నది. 63 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు చీరలను ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ప్రత్యేక డిజైన్లను రూపొందించాలని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగానే గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్కకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, తదితర ఉన్నతాధికారులు పలు డిజైన్లతో కూడిన చీరలను చూపించారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో త్వరలో యూనిఫామ్ చీరలను త్వరలో ఫైనలైజ్ చేయనున్నారు. అనంతరం మహిళా సభ్యులకు చీరలను పంపిణీ చేస్తారు. అలాగే, అంగన్‌వాడీటీచర్లు, ఆయాలకు ఇచ్చే యూనిఫామ్ చీరల ఎంపికను మంత్రి సీతక్క, ఉన్నతాధికారులు ఫైనలైజ్ చేశారు. అయితే, అంగన్వాడీలకిచ్చే చీరలకు సంబంధించి మంత్రి సీతక్క పలు సూచనలు చేశారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY
O.S No.554 of 2007

Between:
R. Venugopal and others ....Petitioners/Plaintiff's No.391, 36,103,148,389
AND
1.Smt.K.Prabavathi, and other ...Respondents/Defendants 1 to 13
2.Allwyn Voltas Employees Co-operative Housing Society Rep. by its President & Secretary G.Lakshmi Narayana And E.Kameswar and others ...Respondents 14 to 457/ Plaintiffs No. 1 to 35, 37 to 102, 104 to 147, 149 to 388, 390, and 392 to 448

To,
Defendants 1 to 13 .
1.Smt.K.Prabavathi, W/o. Prabhakar Rao, Age 78 years, Occupation: Household, Plot No. 38, Monavikas Nagar,Bowenpally, Secunderabad.
2.Smt.D.Seetha, W/o.D.Sadanand Rao, Age 68 years, Occupation: Household, Plot No.38,Monavikas Nagar,Bowenpally, Secunderabad
3.Sri BalliBikshapathi, S/o. B.Sathaiah, Age 59yrs, Occupation: Agriculture, Plot No. 38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
4.Sri BalliPentaiah, S/o. B.Sathaiah, Age 57 years, Occupation: Agriculture, Plot No. 38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
5.Smt.V.Shusheela,W/o. V.Pochaiah Age 60yrs,Occupation :Household Plot No.38 Monavikas Nagar,Bowenpally, Secunderabad
6.Sri Ahmed Khan, S/o.Noor Khan Age80yrs,Occupation: Agriculture, Plot No.38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
7.Sri K.Madhava Reddy, S/o. K.Gal Reddy, Age 71yrs, Occupation: Business, R/o.Plot No.38, Parkview Enclave, Monavikas Nagar, Bowenpally, Secunderabad
8.Sri M.Krishna Raju, S/o. M.Narayana Raju, Age 66 years, Occupation:Agriculture,Plot No.38 Monavikas Nagar, Bowenpally, Secunderabad.
9.Smt.M.Varalakshmi, W/o. M.Krishanam Raju, Age 58 years, Occupation:Household Plot No.38 Monavikas Nagar, Bowenpally Secunderabad.
10.Sri P.V.Rama Raju, S/o. P.S.N.Raju, Age 56yrs, Occupation: Business,Plot No.38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
11.Sri P. Rama Krishana Raju, S/o.P.S.N. Raju, Age 52 years, Occupation:Agriculture Plot No.38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
12.M/s.K.M.R.Estates & Builders Pvt. Ltd., Office situated at Plot No.38, Parkview Enclave, Manovikas Nagar, Bowenpally, Secunderabad Rep by its Managing Director Sri.K.Madhava Reddy. S/o K. Gal Reddy
13.WINCON Housing Pvt. Ltd., Office situated at Plot No.38, Parkview Enclave, Manovikas Nagar, Bowenpally,Secunderabad Rep by its Managing Director Sri.K.Madhava Reddy.
....Defendant No.1 to 13

Please take notice that the Plaintiff, R.Venugopal and others has filed IA's to condon the delay and restoration of the suit in O.S. No. 554 of 2007 against you for Spesific Performance before the court mentioned above. You all are hereby called upon to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit and IA or who shall be accompanied by some person able to answer all questions on the 27thday of December, 2024 at 10-30 O' clocks in the forenoon to answer the claim, and further you are hereby called upon to file on that day counter of your defence and to produce on the said day all document in your possession or power upon which you base your defence.

TAKE notice that in default of your appearance on the day before mentioned the IA will be heard and determined in your absence.

C.P.VENU GOPAL
Advocate

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ ఆఫీసు : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ప్లాట్ నెం. -23, షాల్ టవర్, 3వ అంతస్తు, న్యూ రోహ్‌తక్ రోడ్, కరల్‌బాఘ్, న్యూఢిల్లీ-110005.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	విజయ్‌కుమార్ శుక్లా /మధు శుక్లా / LBDEL00006589867/ LBDEL00001791387	ఫ్లాట్ నెం.- 60, పాకెట్-3, బ్లాక్-హెచ్, రెండో అంతస్తు (ముందు పక్కన), సెక్టార్-18, ఢిల్లీ-110085/ డిసెంబర్ 07,2024.	August 16, 2024 Rs. 12,77,147/-	ఢిల్లీ / ఎన్‌సిఆర్ / తెలంగాణ

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : డిసెంబర్ 13, 2024
ప్రదేశం : సికింద్రాబాద్
నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

దిగువ సంతకందారుడు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ భౌతికంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	రాఘవ హేమంత్/ [illegible] LBNEL00006331571/ LBNEL00006331633/ TBNEL00006301988/ TBNEL00006301989	[illegible] / భౌతిక స్వాధీనత తేది: 07-12-2024	15/02/2024 Rs. 49,06,123.00/-	నెల్లూరు

[illegible]

తేది: డిసెంబర్ 13, 2024
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత(ల)/ పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	[illegible] LBHYD00005662150/ LBHYD00005735265	[illegible] / లాంఛనప్రాయంగా స్వాధీనత తేది: 09-12-2024	03/06/2024 Rs. 40,27,372.00/-	హైదరాబాద్

[illegible]

తేది: 13 డిసెంబర్ 2024
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు.- 560068.

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత(ల)/ పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	[illegible] LBHYD00005979951	[illegible] 07.12.2024.	11/09/2024 Rs. 24,71,158.51/-	హైదరాబాద్
2.	[illegible] LBHYD00006052483/ LBHYD00006055222	[illegible] 07.12.2024.	27/06/2024 Rs. 48,70,157.00/-	హైదరాబాద్
3.	[illegible] LBHYD00005195731/ LBHYD00005195743	[illegible] 07.12.2024.	27/06/2024 Rs. 42,15,680.00/-	హైదరాబాద్
4.	[illegible] TBHYD00006529868	[illegible] 07.12.2024.	11/09/2024 Rs. 16,95,033.46/-	హైదరాబాద్
5.	[illegible] LBHYD00006024421/ LBHYD00006131210	[illegible] 07.12.2024.	29/08/2024 Rs. 16,84,258.46/-	హైదరాబాద్

[illegible]

తేది : డిసెంబర్ 13, 2024
ప్రదేశం : హైదరాబాద్
నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.



లేబర్ కోడ్‌లు
పెట్టుబడిదారుల కోసమే

రద్దు కోసం కార్మిక వర్గం పోరాడాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా "లేబర్ కోడ్‌లు-కార్మిక వర్గ కర్తవ్యం"పై సెమినార్

నవతెలంగాణ-పటాన్ చెరు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు పెట్టుబడిదారుల కోసమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు. జనవరిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను పురస్కరించుకొని గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని ఐలాభవన్‌లో "లేబర్ కోడ్‌లు- కార్మిక వర్గ కర్తవ్యం" అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం వెనుక కార్పొరేట్లు, పెట్టుబడిదారుల లాభాలు దాగున్నాయని, వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ల వల్ల భవిష్యత్తులో కార్మికులు తమ హక్కులను కోల్పోతారని, పరిశ్రమలను ఎప్పుడైనా మూసుకోవచ్చని, కార్మికులను ఇష్టానుసారంగా తొలగించవచ్చని, కార్మిక హక్కులపై ఎటువంటి పర్యవేక్షణ చేసే అధికారులు, సిబ్బంది ఉండరని తెలిపారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ, సంక్షేమ పథకాలు కూడా వర్తించవని విమర్శించారు. వీటివల్ల కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రోజుకు రూ.174 ఉండాలని మోడీ ప్రతిపాదించారని, దీంతో కుటుంబ జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కార్మికులకు నష్టాన్ని చేకూర్చే లేబర్ కోడ్‌లను తిప్పికొడితేనే భవిష్యత్తు అని, దానికోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రైతాంగ పోరాటం స్ఫూర్తితో కార్మికులూ లేబర్ కోడ్‌లపై ఉద్యమించాలని తెలిపారు. అనంతరం సీపీఐ(ఎం) మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, ఉపాధ్యక్షులు కె.రాజయ్య, సీపీఐ(ఎం) నాయకులు పాండురంగారెడ్డి మాట్లాడారు. ఈ సెమినార్‌లో సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు, శాంత కుమార్, అనంత రావు, వాజీద్ అలీ, సంతోష్ కుమార్ గౌడ్, శ్రీకాంత్, మనోహర్, మురళి, శేషగిరి, శ్రీధర్, తిరుపతి, హరినాథ్, సురేష్, రామకృష్ణ, రాఘవేంద్ర, మల్లేష్, బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

కేరళ, తమిళనాడు
పరస్పర సహకారం

కేరళ సీఎం పినరయి విజయన్

తమిళనాడు, కేరళ రాష్ట్రాలు సహకార సమాఖ్య విధానానికి నిజమైన ఉదాహరణగా నిలుస్తున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. వైకోమ్ బీచ్‌లో గురువారం జరిగిన తంతై పెరియార్ మెమోరియల్, పెరియార్ లైబ్రరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారం అనేది మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కొనసాగుతోందని అన్నారు. ఆర్థిక స్వయంప్రతిపత్తితో సహా రాష్ట్రాల హక్కులపై నిరంతరం ఆక్రమణలు జరుగుతున్న ఈ దశలో మిగతా రాష్ట్రాల మధ్య కూడా ఇలాంటి సహకారం విస్తరించాలని విజయన్ అన్నారు. వైకోమ్ సత్యాగ్రహంలో సరిహద్దులు దాటి సహజీవనం, సహకారాన్ని చూశాం. కేరళ, తమిళనాడులు ఆ సహజీవనాన్ని, సహకారాన్ని కొనసాగిస్తున్నాయని అన్నారు.



పెరియార్ లైబ్రరీ జాతికి అంకితం

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. స్టాలిన్ వైకోమ్ తంతై పెరియార్ మెమోరియల్. పెరియార్ లైబ్రరీని జాతికి అంకితం చేశారు. ఇరు రాష్ట్రాల మంత్రులతో సహా నాయకులు, సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకోమ్ అవార్డు గ్రహీత కన్నడ రచయిత దేవనూర మహాదేవన్ ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సత్కరించారు. ముఖ్య అతిథిగా ద్రవిడ కజక అధ్యక్షుడు కె.వీరమణి హాజర య్యారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల మంత్రులు, నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, వైకోమ్ సత్యాగ్రహ నాయకుడు తంతై పెరియార్ జ్ఞాపకార్థం తమిళనాడు ప్రభుత్వం వైకోంలోని తంతై పెరియార్ మెమోరియల్ లైబ్రరీని స్థాపించింది. వైకోమ్ సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా, గత ఏడాది వైకోమ్‌లో పర్యటించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, వైకోమ్ నగరంలోని తంతై పెరియార్ మెమోరియల్, లైబ్రరీ పునరుద్ధ రణకు రూ.8.14 కోట్లు మంజూరు చేశారు.

వైకోమ్ : వ్యక్తుల ఆత్మగౌరవం కోసం పెరియార్ నిలబడితే, రాష్ట్రాలు.. వారి ఆత్మగౌరవం కోసం నిలబడాలని కాలం కోరుతోంది. కాలం కోరుకునే విధంగా కేరళ, తమిళనాడులు పరస్పర సహకారాన్ని ముందుకు తీసుకుపోతాయనడంలో సందేహం లేదు అని ఆయన అన్నారు. పెరియార్ స్మారక పునరుద్ధరణలో కూడా అదే స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుందని, రానున్న కాలంలో రెండు రాష్ట్రాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

పెరియార్ అలియాస్ ఈవి రామస్వామి నాయక్కర్ భారతదేశమంతటా సంఘ సంస్కర్తలలో ముందంజలో ఉన్నారు. శ్రీ నారాయణుడిని కేరళీయులందరూ గురువుగా పిలుచుకున్నట్లే, ఈవీఆర్‌ని తమిళులందరూ గౌరవంగా పెరియార్ అని పిలుస్తారు. వైకోమ్ మహాదేవ దేవాలయం చుట్టుపక్కల ఉన్న మార్గాల్లో నడవడానికి అవర్ణ హక్కు కోసం జరిగిన సత్యాగ్రహంలో పెరియార్ కీలకపాత్ర పోషించారు. పెరియార్, ఇతర నాయకులు ఉద్యమ స్వేచ్ఛను నిరాకరించడాన్ని మలయాళీలకే కాదు, దేశ ప్రజల సమస్యగా భావించారు. ఏప్రిల్ 13, 1924న పెరియార్ వైకోమ్ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. దాంతో వైకోంలో జనసముద్రం పోటెత్తింది. ట్రావెన్‌కోర్ పరిపాలన సూచనల మేరకు అతన్ని అరెస్టు చేసి ఆరుకుట్టి జైలులో ఉంచారు. విషయం తెలిసిన వెంటనే భార్య నాగమ్మ వైకోంకు వచ్చింది. మహిళల భాగస్వామ్యంతో సత్యాగ్రహం ప్రాముఖ్యతపై పెద్దఎత్తున ప్రచారం చేశారు. స్త్రీల వివాహ వయస్సును పెంచడం, భర్తను ఎంపిక చేసుకునేందుకు, విడాకులు తీసుకోవడానికి అనుమతించడం వంటివి పెరియార్ జోక్యంతో సాధించిన చారిత్రాత్మక విజయాలు. పెరియార్ యొక్క అన్ని నిశ్చితార్థాలలో నాగమ్మ సమానంగా పాల్గొనేవారు. ఆరుకుట్టి జైలు నుంచి విడుదలైన పెరియార్ మళ్లీ సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొనడంతో ప్రభుత్వం ఆయనను బహిష్కరించింది. పెరియార్ ట్రావెన్‌కోర్ పాలకుల ఆజ్ఞను ఉల్లంఘించడంతో ఆయనను మళ్లీ జైలులో పెట్టారు. ఆ తర్వాత రాజు వర్ధంతి సందర్భంగా పెరియార్ ఇతర సత్యాగ్రహులు విడుదలయ్యారు. ఈ విధంగా వైకోమ్ సత్యాగ్రహానికి పెరియార్ నిస్వార్థ నాయకత్వాన్ని అందించారని విజయన్ వివరించారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. మనుధర్మాన్ని వ్యతిరేకిద్దాం

ఆహార భద్రత కల్పన నుంచి తప్పించుకోజూస్తున్న కేంద్రం

- కేరళ వామపక్ష ప్రభుత్వానికి అండగా నిలుద్దాం: అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..మనుధర్మాన్ని వ్యతిరేకిద్దామంటూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగం అమలుల్లోకొచ్చి 75 ఏండ్లు నిండిన సందర్భంగా రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనుధర్మాన్ని



వ్యతిరేకిద్దాం నినాదంతో దేశవ్యాప్తంగా దళిత, గిరిజన వాడల్లో విస్తృతంగా సదస్సులు సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకొచ్చిన తర్వాత ఆహార భద్రత చట్టాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసే చర్యలను వేగవంతం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు లింక్ పేరుతో ఉపాధి జాబ్ కార్డులను ఏడు లక్షలు, తెల్ల రేషన్ కార్డులు ఐదు లక్షల 80 వేలు తొలగించారని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు, సామాజిక న్యాయం అమలకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రయివేట్ రంగంలోని ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్, షీస్ వర్కర్స్ వంటి రిక్రూట్ మెంట్‌లో రిజర్వేషన్లు అమలకు సిద్ధపడటం లేదని చెప్పారు. ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేస్తున్న వామపక్ష కేరళ ప్రభుత్వానికి ఆర్థిక సహకారాన్ని నిరాకరించడం ద్వారా దెబ్బతీయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఇది రాష్ట్రాల ఫెడరల్ హక్కులను హరించడమేనన్నారు. కేరళ వామపక్ష ప్రభుత్వ రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం అండగా నిలబడడానికి దేశవ్యాప్తంగా సంఘీభావ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బొప్పని పద్మ, పొన్నం వెంకటేశ్వరరావు, అల్వాల వీరన్న, ములకలపల్లి రాములు, జగన్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పెద్ది వెంకట్రాములు, రాళ్ల బండి శశిధర్, ఎం. ఆంజనేయులు, గోపాల్ సమ్మయ్య, సాంబశివ, లంక రాఘవులు, రమేష్ పాల్గొన్నారు.

టెట్ షెడ్యూల్ విడుదల చేయాలి

డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల ఒకటి నుంచి 20 వరకు టెట్ పరీక్షలను నిర్వస్తామని నోటిఫికేషన్‌లో విద్యాశాఖ ప్రకటించిందని తెలిపారు. అందుకు తగ్గట్టుగా పేపర్-1, పేపర్-2 రాతపరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయి షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరారు. అభ్యర్థులకు పూర్తిగా సన్నద్ధం కావడానికి వీలవుతుందని పేర్కొన్నారు. టెట్ పరీక్షల నిర్వహణ సమయంలో ఇతర పరీక్షలు ఉంటే ఆ తేదీలను మినహాయించి షెడ్యూల్‌ను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

29న కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణం

- జనవరి 19 నుంచి మార్చి 23 వరకు మల్లన్న జాతర
- ఆలయ అభివృద్ధి పనులు, ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణాన్ని ఈ నెల 29 వైభవంగా నిర్వహించాలని అధికారులకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జనవరి 19 నుంచి మార్చి 23 వరకు(పదివారాలు) జాతర నిర్వహించనున్నట్టు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి కల్యాణానికి ఆహ్వానిస్తామని తెలిపారు. గురువారం సచివాలయం నుంచి దేవాదాయ, సిద్ధిపేట అధికారులతో కొమురవెల్లి మల్లన్న దేవాలయ అభివృద్ధి పనులు, కల్యాణం, జాతరలకు జరుగుతున్న ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రూ. 46 కోట్ల ఎస్డీఎఫ్, దేవాదాయ శాఖ నిధులతో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులపై ఆరా తీశారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, ఆర్డీఓ, కొమురవెల్లి ఆలయ ఏఈఓ శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని పోలీస్, విద్యుత్, వైద్యారోగ్యం, ఆర్టీసీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. దేవాలయ అభివృద్ధి పనులు, అమ్మవార్లు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలకు కిరీటాల తయారీ పనులపై ఆరా తీశారు. దేవాలయంలో రోజువారీగా వాడే పూలను తదనంతరం పడేయకుండా అగర్ బత్తీలు తయారుచేసే సాంకేతికతను వాడుకుని దేవాలయ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. చలువ పందిళ్లు, నడిచే మార్గాల్లో మ్యాట్లు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు బ్యాటరీ వాహనాలు తదితర ఏర్పాట్లు



చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నిషేధించాలని ఆదేశించారు. ప్రసాదం తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. జాతర సమయంలో ఒగ్గుకథ, ఇతర జానపద కళారూపాలను ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖకు ఆదేశాలివ్వాలని కలెక్టర్‌కు సూచించారు

కనీస వేతనాల సలహా మండలిలో
కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కనీస వేతనాల సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అందులో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీకే ప్రాతినిధ్యం కల్పించడాన్ని తప్పుబట్టింది. గురువారం ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మిక సంఘాల తరఫున ఐదుగురు, యాజమాన్యాల తరుపున ఐదుగురు, ఇద్దరు స్వతంత్రులతో కార్మిక శాఖ కమిటీ వేసిందనీ, ఆ బోర్డులో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించడం సరిగాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్స్‌లో కనీస వేతనాల సవరణ కోసం సీఐటీయూ పోరాటం చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు దఫాలుగా వేసిన సలహామండలిలో సీఐటీయూ ప్రాతి నిధ్యం ఉండేదని తెలిపారు. కనీస వేతనాల సమస్య పట్ల గత ప్రభుత్వమైనా, ప్రస్తుత ప్రభుత్వమైనా యాజ మాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శిం చారు. అందులో భాగంగానే కనీస వేతనాల సలహా మండ లిలో సీఐటీయూకి ప్రాతినిధ్యం లేకుండా చేసిందని పేర్కొ న్నారు. కార్మికుల సమస్యలపై నికరంగా పోరాడుతున్న వారిని ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం శోచనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పున:పరిశీలించి అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు.

అవినీతి చెద

దిగజారుతున్న భారత్ పరిస్థితి | పొరుగు దేశాల కంటే దారుణం

గత సంవత్సరపు అవినీతి సూచికలో మన దేశం ఏకంగా 17 స్థానాలు కోల్పోయింది. దేశాన్ని, రాష్ట్రాలను పాలించిన ప్రతి పార్టీ తాను అవినీతిని చాలా వరకూ నిర్మూలించానని గొప్పలు చెప్పుకుంటుంది. అయితే అవినీతి సూచికలో భారత్ ర్యాంక్ భారీగా పతనమవడాన్ని గమనిస్తే అనేక ప్రశ్నలు ఉదయిస్తాయి. అవినీతికి వ్యతిరేకంగా దేశంలో 2012లో ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు అదే ప్రధానాంశంగా నిలిచింది. పరిపాలనలో పెచ్చరిల్లిన అవినీతి జాడ్యంపై చర్చోపచర్చలు సాగాయి. మరి గడచిన పుష్కర కాలంలో దేశంలో అవినీతి తగ్గిపోయిందా అంటే లేదనే చెప్పాల్సి ఉంటుంది. పొరుగు దేశాలైన చైనా, భూటాన్, సింగపూర్, మలేసియా ఈ సమస్యను ఎదుర్కోవడంలో మంచి విజయాలు సాధిస్తే మనం ఎందుకు విఫలమవుతున్నాము?

అరికట్టడంలో వైఫల్యం



భారత్‌లో అవినీతిపై గత సంవత్సరం టీఐ సంస్థ ఓ అధ్యయనం నిర్వహించింది. ఇందుగలడందు లేడన్నట్లు దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలు...పోలీస్, రెవెన్యూ,దిగువ స్థాయిలోని న్యాయ వ్యవస్థ, విద్య, ఇంజినీరింగ్... ఇలా అన్ని శాఖలూ అవినీతి నిలయాలుగా మారాయని టీఐ స్పష్టం చేసింది. దేశంలో ఆర్థిక వ్యవస్థ విస్తరించ బడుతుంటే జాతీయ రహదారులు, విద్యుత్ ప్లాంట్లు, విమానాశ్రయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవులు, భారీ గృహనిర్మాణ పథకాలు, పట్టణీకరణ ప్రాజెక్టులు...ఇలా అనేక మౌలిక సదుపాయాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఈ ప్రాజెక్టులలో భారీగా అవినీతి చోటుచేసుకుంటోంది.

ఏ దేశ చరిత్ర చూసినా...

న్యూఢిల్లీ : సంపన్న దేశాలతో పాటు వర్ధమాన దేశాలు కూడా అవినీతి సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. అమెరికాలోని పలు రైల్‌రోడ్డు ప్రాజెక్టుల్లో అవినీతి చోటుచేసుకుంది. నిషిద్ధ కాలంలో అమెరికా పోలీసు వ్యవస్థకు అవినీతి చెద పట్టింది. 1970వ దశకంలో హాంగ్‌కాంగ్‌లో 'టీ మనీ' ముడుపుల వ్యవస్థ ఉండేది. సొమ్ము ముట్టజెబితేనే ప్రాథమిక సేవలు అందుబాటులోకి వచ్చేవి. టెలిఫోన్లను ఒక చోటు నుండి మరో చోటికి మార్చడంతో మొదలుకొని అగ్నిప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది రావడం వరకూ... ప్రతి సేవకూ అధికారులకు ఆమ్యామ్యాలు సమర్పించాల్సిందే. ఇక జపాన్‌లో లాక్‌హెడ్ విమాన కాంట్రాక్టులు పొందేందుకు భారీగా డబ్బు ముట్టజెప్పారు. ఈ కుంభకోణం అప్పటి ప్రధాని కాకీ తనాకా అరెస్టుకు దారితీసింది. ఆయన నాలుగు సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. జర్మనీ రక్షణ మంత్రి పైన, నెదర్లాండ్స్ రాకుమారుడి పైన వచ్చిన అవినీతి ఆరోపణలు వారి రాజకీయ జీవితాన్ని బాగా దెబ్బతీశాయి. అప్పటి నుండి చాలా దేశాలు రక్షణ చర్యలు చేపట్టి తమ సమాజాలకు అవినీతి చీడ అంటకుండా జాగ్రత్త పడ్డాయి.

దిగజారుడే

వివిధ దేశాల్లో అవినీతి ఏ మేరకు ఉన్నదనే విషయాన్ని గుర్తించేందుకు ప్రామాణికమైన పద్ధతి అంటూ ఏదీ లేదు. అయితే ప్రపంచంలో ప్రధానంగా రెండు సంస్థలు అవినీతిపై సమాచారాన్ని ప్రచురిస్తున్నాయి. అవే ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టీఐ), ప్రపంచబ్యాంక్. ప్రపంచబ్యాంక్ తన పరిపాలనా సూచికలో భాగంగా అవినీతి సమాచారాన్ని అందిస్తోంది. 2023లో అవినీతి సూచికలో భారత్ స్థానం 93 (మొత్తం దేశాలు 180). 2018లో ఈ ర్యాంక్ 85గా ఉండేది. 2016లో మన దేశం 79వ ర్యాంకులో ఉంది. అంటే ప్రతి సంవత్సరం అవినీతిలో భారత్ ర్యాంక్ దిగజారుతోందే తప్ప మెరుగుపడుతోంది లేదు. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమిటంటే గత కొన్ని సంవత్సరాల కాలంలో దేశంలో అవినీతి పెరగడమో లేదా ఇతర దేశాలు తమ పరిస్థితిని మెరుగుపరచుకోవడమో జరిగింది.

వైఫల్యానికి కారణమేమిటి?

అవినీతిని అరికట్టడంలో భారత్ ఎందుకు విఫలమవుతోంది? ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ పార్టీలు కోట్లాది రూపాయలు ఖర్చు పెడతాయి. రాజకీయ పార్టీలకు ప్రైవేటు రంగం విరాళాలు అందిస్తుంది. ఇక్కడే క్విడ్ ప్రోకో మొదలవుతుంది. తమకు భారీగా విరాళాలు ముట్టజెప్పే కంపెనీలు, సంస్థలకు పాలకులు వివిధ కాంట్రాక్టులు కట్టబెడుతుంటారు. సెంటర్ ఆఫ్ మీడియా స్టడీస్ అంచనా ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికల్లో వివిధ పార్టీలు కలిసి రూ.50,000 కోట్లు ఖర్చు చేశాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ఈ వ్యయం లక్ష కోట్లకు చేరిందని అంచనా. ఇదంతా రాజకీయ నాయకులు సంపాదించిన అవినీతి సొమ్మే. సామాన్యులు తమ అవసరాల కోసం అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి లంచాలు, చిన్న చిన్న బహుమతులు సమర్పించుకోవడం సర్వసాధారణమై పోయింది. ఈ జాబితాలో ఏసీలు, మొబైల్స్ వంటి ఎలక్ట్రానిక్ వినియోగ వస్తువులు ఉంటున్నాయి. బడా బాబులు కాంట్రాక్టులు పొందేందుకు అధికార గణానికి భారీగానే సొమ్ము ముట్టజెబుతుంటారు. అందుకే అధికారుల దృష్టంతా కాంట్రాక్టులు, ప్రాజెక్టుల పైనే ఉంటుంది. పెద్ద ఎత్తున లంచాలు అందుకునే అవకాశం వాటిలోనే ఉంటుంది మరి. పైగా పట్టుబడే అవకాశాలు పెద్దగా ఉండవు. అభివృద్ధికి ప్రైవేటు పెట్టుబడులు అవసరమే. అయితే ఈ తరహా పెట్టుబడులు అవినీతిని ప్రోత్సహిస్తాయి. ఈ పరిణామాలన్నీ అవినీతిని పెంచి పోషిస్తున్నాయి.

ఫలితమివ్వని ఉద్యమం

అవినీతిని అదుపు చేయడంలో వైఫల్యం చెందడం మరో కోణం నుండి కూడా ఆందోళన కలిగిస్తోంది. 2012-13లో అవినీతిపై పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ప్రజా బాహుళ్యం కలిగిన శక్తివంతులైన నేతలు అందులో భాగస్వాములయ్యారు. రాజకీయాలలో సమూల మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రజలకు నొక్కి చెప్పారు. అవినీతి కేసుల విచారణ కోసం లోకాయుక్తతో పాటు లోక్‌పాల్ తరహా వ్యవస్థ ఉండాలన్న చర్చ జరిగింది. అయితే అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కర్నాటకలో మినహా మరెక్కడా లోకాయుక్త లేదు.

కాటేస్తున్న వాయు కాలుష్యం

ఏటా 15 లక్షల మంది బలి

న్యూఢిల్లీ : వాయు కాలుష్యం... ప్రజానీకాన్ని ఊపిరాడకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను హరిస్తోంది. మరెంత మందినో ఆస్పత్రుల పాలు చేస్తోంది. 2009-2019 మధ్యకాలంలో ఏటా పదిహేను లక్షల మందిని వాయు కాలుష్యం కాటేసిందని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ జరిపిన అధ్యయనం తెలిపింది. హర్యానాలోని అశోకా యూనివర్సిటీ, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. దేశంలోని మొత్తం 140 కోట్ల జనాభా అత్యంత ప్రమాదకరమైన పీఎం2.5 కాలుష్య స్థాయి కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ స్థాయిలో ఉన్న గాలిని పీలిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండె జబ్బులు, ఆస్తమా, తక్కువ బరువుతో జన్మించడం వంటి ఇబ్బందులు కలుగుతాయి. కంటిచూపు కూడా దెబ్బతినవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన కాలుష్య స్థాయి కంటే ఇది అధికం. దేశ జనాభాలో సుమారు 82 శాతం మంది వార్షిక సగటు పీఎం2.5 స్థాయిలు కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని, ఇది ఇండియన్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (క్యూబిక్ మీటరుకు 40 మైక్రాన్లు) చేసిన సిఫార్సు కంటే ఎక్కువని పరిశోధక బృందం తెలిపింది. క్యూబిక్ మీటరుకు పది మైక్రాన్ల పీఎం2.5 కాలుష్యంలో వార్షిక పెరుగుదల ఉన్నట్లయితే ఏటా మృత్యు వాత పడే వారి సంఖ్య 8.6 శాతం పెరుగుతుందని కూడా పరిశోధకులు చెప్పారు. వాయు కాలుష్యం కారణంగా దీర్ఘకాల ఇబ్బందులు తప్పవని, దేశంలో సంభవిస్తున్న మరణాలు భయాందోళనలు కలిగిస్తున్నాయని పరిశోధక బృందం తెలిపింది. దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు పీఎం2.5 కాలుష్యానికి గురవుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యల్ప వార్షిక స్థాయి (2019 లో క్యూబిక్ మీటరుకు 11.2 మైక్రాన్లు), అత్యధిక వార్షిక స్థాయి (2016లో ఉత్తర ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోనూ, రాజధాని న్యూఢిల్లీలోనూ క్యూబిక్ మీటరుకు 119 మైక్రాన్లు) నమోదైందని పరిశోధకులు వివరించారు.

సిరియాలో అనిశ్చితి!



సంపాదకీయం

డిసెంబరు ఎనిమిదో తేదీన అధ్యక్షుడు అసాద్ పదవి నుంచి తప్పుకొని రష్యాలో ఆశ్రయం పొందటం, టర్కీ మద్దతు ఉన్న హయత్ తహ్రిర్ అల్ షామ్(హెచ్‌టిఎస్) సాయుధ బృందం అధికారాన్ని చేపట్టడంతో దశాబ్దాలుగా అంతర్యుద్ధంలో ఉన్న సిరియాలో మరో అధ్యాయం మొదలైంది.ఇప్పటికే చింపిన విస్తరిలా తలా ఒక ప్రాంతాన్ని అదుపులో ఉంచుకున్న శక్తుల పాత్ర ఏమిటో స్పష్టంగాక ముందే ఇజ్రాయిల్ మరోసారి దాడులకు తెగబడింది. అక్కడ అసలేం జరుగు తోందో వివరాలు బయటి ప్రపంచానికి తెలియటం లేదు. రకరకాల వ్యాఖ్యానాలు, వార్తలు వెలువడుతూ గందరగోళంలోకి నెడుతు న్నాయి. పొంతన లేని ఈ సమాచారంలో ఏది నిజమో, ఏది కాదో వెంటనే నిర్ధారించటం కష్టం. కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వాన్ని నాలుగు రోజులు గడిచిన తరువాత కూడా ఏ దేశమూ గుర్తించ లేదు. పశ్చిమాసియా, మధ్య ప్రాచ్యంలో భాగమైన సిరియాతో సరిహద్దులు కలిగి ఉన్న టర్కీ, ఆర్మీనియా, ఇరాన్, ఇరాక్, సిరియాలలో కర్దులు అనే తెగ నివసించే ప్రాంతాలతో కలిపి మధ్యలో కర్దిస్తాన్ ఏర్పాటు చేయాలన్నది అమెరికా దీర్ఘకాలిక ఎత్తుగడ. దాన్ని కేంద్రంగా చేసుకొని ఆ ప్రాంతం మీద పూర్తి అదుపు కలిగి ఉండాలని చూస్తున్నది. కర్దుల ప్రాంతాలలో కొన్ని న్యాయమైన సమస్యలున్న మాట నిజం. వాటికి స్వయంపాలిత ప్రాంతాల ఏర్పాటుతో సహా ఆయా దేశాల పరిధిలో పరిష్కారం చూడాలన్నది ఒక అభిప్రాయం. ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యేక దేశ ఏర్పాటు కాకూడదని ఆయా దేశాలు, ఏది ఏమైనా తమకు ఒక మాతృభూమి ఉండాలని కర్దులు దశాబ్దాల తరబడి సాయుధ పోరాటం చేస్తున్నారు, అణచివేతకు గురవుతున్నారు.

> సిరియాలో తన పథకాన్ని అమలుచేసేందుకు కర్దులతో పాటు ఐఎస్, అల్‌ఖైదా వంటి తీవ్రవాద సంస్థలను అమెరికా ప్రోత్సహిస్తున్నది, వందల కోట్ల డాలర్లు, ఆయుధాలను కుమ్మరిస్తున్నది. ఆక్రమంలోనే సిరియాలో చమురు, గ్యాస్ నిల్వలు, పంటలు పండే ప్రాంతాలను ఫ్రీ సిరియన్ ఆర్మీ సాయుధుల పేరుతో అమెరికా ఆక్రమించటమే గాక అక్కడ మిలిటరీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది. తాజాగా అధికారంలోకి వచ్చిన హెటిఎస్ సాయుధులు టర్కీ మద్దతుతో ఎప్పటి నుంచో కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్నారు.

సిరియాలో తన పథకాన్ని అమలుచేసేందుకు కర్దులతో పాటు ఐఎస్, అల్‌ఖైదా వంటి తీవ్రవాద సంస్థలను అమెరికా ప్రోత్సహిస్తున్నది, వందల కోట్ల డాలర్లు, ఆయుధాలను కుమ్మరిస్తున్నది. ఆక్రమంలోనే సిరియాలో చమురు, గ్యాస్ నిల్వలు, పంటలు పండే ప్రాంతాలను ఫ్రీ సిరియన్ ఆర్మీ సాయుధుల పేరుతో అమెరికా ఆక్రమించటమే గాక అక్కడ మిలిటరీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది. తాజాగా అధికారంలోకి వచ్చిన హెటిఎస్ సాయుధులు టర్కీ మద్దతుతో ఎప్పటి నుంచో కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్నారు. మరోవైపు గోలన్ గుట్టల ప్రాంతాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించుకుంది. ఇటీవలి వరకు అధికారంలో ఉన్న అసద్ ప్రభుత్వ మిలిటరీ, మద్దతు ఇచ్చే సాయుధ బృందాల ఆధీనంలో రాజధాని డెమాస్కస్, తదితర ప్రాంతాలు ఉన్నాయి. అసద్‌కు రష్యా, ఇరాన్ దేశాలతో పాటు హిజబుల్లా సాయుధ సంస్థ మద్దతు ఉన్న సంగతి తెలిసిందే. హెచ్‌టిఎస్‌ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది, దాని నేత జొలానీని గతంలో అరెస్టు చేసి జైల్లో పెట్టింది. అతను గతంలో ఆల్‌ఖైదాలో ఉన్నమాట ఎంత నిజమో తరువాత దానితో విబేధించింది కూడా అంతే నిజం. అనేక ఛాందసవాద బృందాలను అంతమొందించినట్లు కూడా చెబుతారు. అమెరికా మద్దతు ఉన్న కర్దు తిరుగుబాటుదార్లు, ఐఎస్ తీవ్రవాదులను టర్కీ వ్యతిరేకిస్తున్నది. సిరియాలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రకటన తప్ప ఇంకా అది కుదురుకోలేదు. ఇప్పటి వరకు అసద్ ప్రభుత్వాన్ని కూలదోయాలనే ఏకైక అజెండాతో పని చేసిన సంస్థలు ఇప్పుడు అధికారం కోసం కుమ్ములాడు కుంటాయా? పాలన సజావుగా సాగేందుకు అవకాశమిస్తాయా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. లిబియాలో తమను వ్యతిరేకించిన గడాఫీ సర్కార్‌ను కూలదోసేందుకు నాటో కూటమి అనేక సంస్థలను ప్రోత్సహించింది. ఇప్పుడవి తమలో తాము కుమ్ములాడు కుంటున్నాయి. సిరియాలో కూడా అదే జరుగుతుందా ?

అసద్ రాజీనామా చేసి ప్రవాసం వెళ్లటం వెనుక ఒక అవగాహన ఉందంటూ కొందరు చెబుతున్నారు. ఆ కారణంగానే మిలిటరీ ఎలాంటి ప్రతిఘటన లేకుండా రాజధాని డమాస్కస్‌ను స్వాధీనం చేసుకొనేందుకు వీలు కల్పించిందని అంటున్నారు. తాము మద్దతిస్తున్న సాయుధ సంస్థలకు సిరియాను స్వాధీనం చేసుకొనే సత్తాలేనందున అమెరికా కూడా చూసీచూడనట్లు ఉందనేది మరొక అభిప్రాయం. అయితే అదే వాస్తవమైతే తాజాగా సిరియా మీద వందలాది వైమానిక దాడులు జరుపుతున్న ఇజ్రాయిల్ చర్య వెనుక అమెరికా హస్తం లేకుండా ఉంటుందా? సిరియాలో విజయం సాధించింది టర్కీ అని, రానున్న రోజుల్లో దాని పలుకుబడి అక్కడ కొనసాగుతుందంటు న్నారు. ఈ పరిణామాన్ని అమెరికా అంగీకరిస్తుందా ? టర్కీతో రష్యాకు కొన్ని సమస్యలున్నప్పటికీ అమెరికా ఆంక్షలను ధిక్కరించి ఎస్ 400 క్షిపణి రక్షణ వ్యవస్థలను టర్కీ కొనుగోలు చేసింది.ఇప్పటి వరకు సిరియా ద్వారా హిజబుల్లా మిలిటెంట్లకు ఇరాన్ అందిస్తున్న ఆయుధసాయం కొనసాగుతుందా? వీటన్నింటినీ చూసినపుడు రానున్న రోజుల్లో సిరియాలో ఏం జరగనుందన్నది పెద్ద ప్రశ్న.


సీఎం గారూ.. ఆ ఉద్యోగుల్ని ఆదుకోండి...

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలోని వివిధ విభాగాల్లో గత పదిహేనేండ్లుగా సుమారు ఇరవైవేల మంది వివిధ హోదాల్లో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాన్ని కూడా పోషించుకోలేక పస్తులుంటున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనమివ్వాలని ఎన్ని వినతిపత్రాలిచ్చినా గత సర్కార్ పట్టించుకోలేదు. అప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పీసీసీ అధ్యక్షుడు, రేవంత్‌రెడ్డి 'మేం అధికారంలో వచ్చాక మీ సమస్యలు పరిష్కరిస్తాం' అని హామీనిచ్చారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయింది. కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నది. కానీ ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల బతుకుల్లో మాత్రం వెలుగులు నింపడం లేదు. అందుకే వారు ఆవేదనతో మళ్లీ పోరుబాట పట్టారు. క్లస్టర్ రిసోర్స్, యం.ఐ.యస్ కో ఆర్డినేటర్‌లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐ.ఈ.ఆర్.పిలు, జిల్లా స్థాయిలో ఏ.పి.ఓలు సిస్టమ్ అనలిస్టులు, టెక్నికల్ పర్సన్లు, డి.ల్.ఎం.టి మెసెంజర్లు, పాఠశాల స్థాయిలో ఆర్ట్, క్రాఫ్ట్, వర్క్ ఎడ్యూకేషన్ పార్టు టైం ఇన్‌స్ట్రక్టర్, కేజీబీవీ యు.ఆర్.ఎస్‌లలో స్పెషల్ ఆఫీసర్, సి.ఆర్.టి లు, స్కావెంజర్స్ మెసెంజర్‌లు ఎంతోకాలంగా ప్రభుత్వానికి వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు చేసుకుంటూ వస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు సీఆర్పీలను స్కూల్ అసిస్టెంట్లకు సమానమైన విద్యార్హతతో నియమించారు. డిగ్రీ , బిఈడి, బిటెక్, పూర్తిచేసిన వారు సీఆర్పీలుగా విధుల్లో వున్నారు. వీరికి నెలకు వేతనం రూ.19,350 మాత్రమే. అదే విధంగా కేజీబీవీ, యంఆర్సీలో టీచింగ్, నాన్ టీచింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంఐఎస్ సమన్వయకర్తలు ఐఆర్పీలు, ఎంఆర్సీ మెసెంజర్లకు తదితరులు కూడా పనిచేస్తున్నారు. వీరిలో యం.ఐ.యస్ కో ఆర్డినేటర్‌ది సూపరింటెండెంట్ హోదాతో సమానం. వీరంతా తక్కువ వేతనాలతో ప్రభుత్వానికి ఎక్కువ సేవలంది స్తున్నారు. వీరు కూడా తమను క్రమబద్ధీకరిం చాలని ఎంతోకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యా శాఖ నిర్వహించే పనులతో పాటు ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలకు కూడా వీరు సేవలందిస్తున్నారు. కొంత మందిని స్పెషలాఫీసర్లుగా నియమించారు. వీరు టీచర్లకు మండల విద్యా వనరుల కేంద్రానికి, జిల్లా విద్యాధికారి కార్యాలయానికి సమాచారం చేరవేస్తారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ఆధీనంలో వీరు పని చేస్తున్నారు.

అన్ని జిల్లాల్లో వీరు క్లస్టర్ పరిధిలోని విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని నమోదు చేసి అధికారులకు నివేదికలు అందజేయడం, ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉపాధ్యాయుల విద్యార్థులు హాజరుతో పాటు మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలించడం ప్రదానంగా చేస్తారు.అలాగే బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడం, పాఠశాల నుంచి విద్యార్థుల వివరాలను సేకరించి యుడైస్ ప్లస్‌లో నమోదు చేయడం సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు పాఠశాలల్లో అమలయ్యేలా చేయడం, ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్తే ఆ క్లస్టర్ పరిధిలోని సీఆర్పీ ఆ పాఠశాలను నడిపించడం, ప్రతినెలా పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం ఏర్పాటు చేసేలా చూడటం, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో వీరిది కీలకపాత్ర. కానీ వీరికి ఉద్యోగ భద్రత లేదు, సమాన పనికి సమాన వేతనమూ లేదు. ఉపాధ్యాయులకు కావలసిన అన్ని అర్హతలున్నా పట్టించుకోవడం లేదు. సీఎం గారూ..ఇప్పటికైనా వీరు ప్రభుత్వానికి అందిస్తున్న సేవలు, వీరి కుటుంబాల పరిస్థితిని చూసి ఇప్పటికైనా వీరికి ఉద్యోగ భద్రత కల్పించి, సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరుతున్నారు.

- కామిడి సతీష్‌రెడ్డి, 9848445134

బ్రాహ్మణిజాన్ని తగ్గించిన బ్రిటీషు చట్టాలు



డాక్టర్ దేవరాజు మహారాజు

భారతదేశంలో ఒకనాటి సమాజ జీవనం ఎంత దుర్భరంగా ఉండేదో తెలుసుకుంటే వళ్లు గగుర్పొడుస్తుంది. నాటి సమాజంలో మార్పులు తీసుకురావడానికి అనాటి బ్రిటీషు ప్రభుత్వం చేసిన చట్టాలు ఎంతవరకు ఉపయోగ పడ్డాయి? భయంకరంగా వేళ్లూనుకుని ఉన్న మనువాద భావజాలాన్ని అవి ఎలా తగ్గించగలిగాయి? ఒకసారి అవలోకనం చేసుకోవడానికి నేనిక్కడ కొన్ని ముఖ్యమైన విషయాలు పొందుపరు స్తున్నాను - 'సతీ సహగమనం' అనే దురాచారాన్ని పాటించడం నాటి సమాజంలో తప్పనిసరిగా ఉండేది. భర్త చనిపోతే, భర్త చితిపై భార్యను తోసి సజీవంగా కాల్చేసేవారు. భార్య వయసులో ఎంత చిన్నదయినా పట్టించుకునేవారు కాదు. వయసు మళ్లిన పురుషులకు (ముసలి వాళ్లకు) చిన్నవయసు ఆడపిల్లల్ని ఇచ్చి పెండ్లి చేయడం వాడుకలో ఉండేది. ఆ వృద్ధుడు గనక చనిపోతే, భార్య అయినందువల్ల ఎంత చిన్న పిల్లయినా, యువతి అయినా సతీసహగమనం చేయాల్సిందే : మంటల్లో కాలుతున్న ఆడపిల్ల (భార్య) పెడబొబ్బలు పెడుతూ బయటికి రావడానికి ప్రయత్నిస్తే, పెద్ద పెద్ద కర్రలతో ఆమెను నిర్దాక్షిణ్యంగా మంటల్లోకి - కాలి బూడిదయ్యే దాకా మళ్లీ మళ్లీ తోసేసేవారు. దీన్ని సనాతన ధర్మంగా గొప్పగా చెప్పుకునేవారు మనుషులుగా సిగ్గుపడాలి కదా?

నాటి ఈ దురాచారాన్ని అడ్డుకోవడానికి నాటి బ్రిటీష్ ప్రభుత్వం సతీసహగమన నిషేధ చట్టం (1829) అమలు చేసింది. అలాగే హిందూ వివాహ వయసు చట్టం (1891) తెచ్చింది. వీటి వల్ల సతీ సహగమనం ఆగినా, బాల్యంలోనే బాలబాలికలకు వివాహాలు చేయడమనే దురాచారం కొనసాగుతూ వచ్చింది. కాబట్టి, ఒక వంద సంవత్సరాల తర్వాత, వారు మళ్లీ బాల్యవివాహాల చట్టం (1929) కూడా తేవాల్సి వచ్చింది. వాటి ఫలితంగా సమాజంలో చాలా వరకు మార్పు వచ్చింది. యుక్తవయసు వచ్చిన తర్వాతే వివాహాలు జరగడం ప్రారంభమైంది.

తొలి సంతానాన్ని గంగకు అర్పించే ఆచారం నాటి సమాజంలో ఉండేది. పసికూనల్ని గంగ (నీళ్లలో వేసి చంపడం అధర్మమవుతుందే తప్ప, ఎలా ధర్మమవుతుందీ? నీటి (గంగ)లో కొట్టుకుపోతున్న పసిపాపల్ని తెచ్చి పెంచుకోవడం హిందూపురాణాల్లో చూస్తుంటాం. భారతంలో కుంతీపుత్రుడు గంగపాలయిన వాడేకదా? ఈ దురా చారాన్ని రూపుమాపడానికి బ్రిటీషు ప్రభుత్వం-శిశు హత్యానిషేధ చట్టం(1804) తీసుకొచ్చింది. దీన్నే ఆడపిల్లను గంగలో పడేసే ఆచార నిషేధ చట్టం అని కూడా అన్నారు. సత్యస్థాపన కోసం క్రైస్తవ మత న్యాయస్థానాలు విధించిన శిక్షలు అనుభవించి ప్రాణత్యాగాలు చేసిన వైజ్ఞానికులు యూరోప్ దేశాలలో కొంతమంది ఉన్నారు. వాళ్లు వేళ్ల మీద లెక్కించగలిగిన కొద్దిమందే- అయినా, వారి త్యాగానికి అర్థం ఉంది. మరి ఇక్కడ? ఈ బ్రాహ్మణిజ ఆధిపత్యపు వికృతానందం కోసం ఏండ్లకేండ్లు లక్షల మంది మహిళలు సజీవంగా అగ్నికి ఆహుతై దగ్ధమయ్యారు. ఏ సత్యమూ ఇక్కడ ఆవిష్కరింపబడలేదు. పైగా ఆ మహిళల త్యాగానికి విలువ కూడా లేకుండాపోయింది.



పెండ్లయిన ప్రతి శూద్రవధువు బ్రాహ్మణుడితో మొదటిమూడు రాత్రులు గడపాలనడం ఆనాడు బ్రాహ్మ బీజం అమలుపరిచిన దుర్మార్గమైన ఆచారం. బ్రాహ్మణుల అహంకారం, ఆధిపత్యం ఇలా ప్రతివిషయంలోనూ కని పించేది. దీన్ని అడ్డుకోవడానికి నాటి బ్రిటీషు ప్రభుత్వం ఒక చట్టం తెచ్చింది. శూద్ర వధువు బ్రాహ్మణుడితో మొదటి మూడురాత్రులు గడిపే ఆచార నిషేధ చట్టం (1819)తో పరిస్థితులు మారుతూ వచ్చాయి. శూద్ర మహిళలు తమ ఆత్మగౌరవం నిలుపుకోగలిగారు. లైంగిక సంబంధాల్లో నీతి బలపడింది.

పెద్ద పెద్ద కట్టడాల పునాదుల్లో 'చరక పూజ' పేరుతో అక్కడ... ఒక శూద్రుడిని సజీవంగా కాల్చేయడం ఉండేది. అలా ఒక్కొక్కటిగా 1837- 1852 సంవత్సరాల మధ్య కాలంలో- అనేక సందర్భాల్లో జరిపే నర బలుల్ని బ్రిటీషు ప్రభుత్వం చట్టాలు చేసి అడ్డుకుంది. నరబలులు తగ్గాయి కానీ, జంతుబలులు కొనసాగుతూ వచ్చాయి. ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లో, కొన్ని సందర్భాలో ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. యజ్ఞం, యాగాల పేరుతో పశువుల్ని బలివ్వడమనేది పూర్వం సనాతన హిందూ ధర్మకర్తలు ప్రారంభించారు. దానికి 'బలి' అని ఒక గొప్పపేరు పెట్టుకున్నారు గానీ, జంతువుల్ని చంపుకు తినడమే అక్కడ జరిగింది. ఇంద్రుడు, వరుణుడు అంటూ లేని దేవుళ్ల పేరు చెప్పి, తిని మదిర తాగి తందనాలాడడమే యజ్ఞాలు చేయడమంటే-పైగా ఆ యజ్ఞయాగాలతో రాజ్యంలో శాంతి స్థాపించబడుతుందనీ, వాతావరణం శుభ్రపడుతుందనీ, కోరుకున్న కోర్కెలు తీరతాయనీ, సమాజం ఉద్ధరించబడు తుందని సనాతనవాదులు అబద్ధాలు ప్రచారం చేశారు.

> శూద్రులకు, విద్యాహక్కు, సంపద హక్కు వంటివి ఏవీ బ్రాహ్మణవాద ఆధిపత్య సమాజంలో ఉండేవి కావు. పొరపాటున ఏ శూద్రుడైనా వేద పఠనం చదువుకోవటానికి ప్రయత్నిస్తే నాలుక కోసేవారు. చాటుగా ఏ శూద్రుడైనా వింటే అతని చెవిలో సీసం పోసేవారు. కష్టపడి శూద్రులు ధనార్జన చేసినా, వాటి మీద హక్కు బ్రాహ్మణుడికే ఉండేది. ఈ పద్ధతిని మార్చడానికి నాటి బ్రిటీష్ ప్రభుత్వం బానిస నిషేధ చట్టం తెచ్చింది (1813) శూద్రులకు వారి సంపద మీద వారికి హక్కునిస్తూ అస్తిహక్కు చట్టం (1875) తెచ్చింది. మనుధర్మ శాస్త్ర ప్రకారం - ఎస్సీ,ఎస్టీ, బీసీ రెడ్డి, వెలమ, కమ్మ, కాపు, మిగతా అన్ని కులాల వారు బ్రాహ్మణుడికి బానిసలే!

శూద్రులకు, విద్యాహక్కు, సంపద హక్కు వంటివి ఏవీ బ్రాహ్మణవాద ఆధిపత్య సమాజంలో ఉండేవి కావు. పొరపాటున ఏ శూద్రుడైనా వేద పఠనం చదువుకోవటానికి ప్రయత్నిస్తే నాలుక కోసేవారు. చాటుగా ఏ శూద్రుడైనా వింటే అతని చెవిలో సీసం పోసేవారు. కష్టపడి శూద్రులు ధనార్జన చేసినా, వాటి మీద హక్కు బ్రాహ్మణుడికే ఉండేది. ఈ పద్ధతిని మార్చడానికి నాటి బ్రిటీష్ ప్రభుత్వం బానిస నిషేధ చట్టం తెచ్చింది (1813) శూద్రులకు వారి సంపద మీద వారికి హక్కునిస్తూ అస్తిహక్కు చట్టం (1875) తెచ్చింది. మనుధర్మ శాస్త్ర ప్రకారం - ఎస్సీ,ఎస్టీ, బీసీ రెడ్డి, వెలమ, కమ్మ, కాపు, మిగతా అన్ని కులాల వారు బ్రాహ్మణుడికి బానిసలే!

ఇకపోతే స్త్రీలందరూ శూద్రుల కిందే లెక్క! బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య స్త్రీలకు మినహాయింపు ఏమీ లేదు. వారు కూడా శూద్రులే. శూద్రులకు విద్యాహక్కు, ఆస్తిహక్కు లేనట్లుగానే, స్త్రీలకు కూడా విద్యాహక్కు ఆస్తిహక్కూ లేదు. బ్రిటీషు వారి చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాతనే, అన్ని వర్గాల్లోని మహిళలకు, శూద్రులకు, దళితులకు, ఆదివాసీలకు ఈ విషయాల్లో కొంత స్వేచ్ఛ లభించింది. సమాజంలో అతి కొద్ది శాతంగా ఉన్న పురుష బ్రాహ్మణులకు మాత్రమే విద్యకు అర్హత ఉండేది. క్షత్రియ, వైశ్య వర్గాలు బ్రాహ్మణుల వద్దనే విద్యను అభ్యసించాల్సి వచ్చేది. ఆ విధంగా తమ ఆధిపత్యం కొనసాగించుకున్నారు. బ్రిటీషు ప్రభుత్వం హిందూ స్త్రీ ఆస్తి హక్కు చట్టం (1837) తెచ్చింది. దానితో స్త్రీలు-పురుషుడి ఆస్తిలో భాగం కాదు, ఆత్మగౌరవం గల వ్యక్తులుగా సమాజంలో భాగమని చెప్పినట్లయ్యింది. ఆంగ్ల విద్యా పద్ధతి చట్టం (1835) అందరికీ ప్రభుత్వ ఉద్యోగ చట్టం (1833) వంటివి రావడం (సమాజ స్వరూపం త్వరితగతిన మారుతూ వచ్చింది.

ఇక నేరాల విషయానికి వస్తే, చేసిన నేరాలు ఒకటే అయినా, మనుషుల కులాల్ని వర్గాల్ని బట్టి శిక్ష లుండేవి. మనుస్మృతి రాసుకుంది బ్రాహ్మణార్యులే కాబట్టి, వారికి వారు తీవ్రమైనా శిక్షలు రాసుకోలేరుకదా? అందువల్ల బ్రాహ్మణులకు శిక్షలుండేవి కావు. ఉన్నా అతి తేలికపాటి శిక్షలు మాత్రమే ఉండేవి. శూద్రులకు, దళితులకు, ఆదివాసీలకు కఠినమైన శిక్షలుండేవి. ఈ పరిస్థితి మార్చడానికి బ్రిటీషు ప్రభుత్వం సమాన శిక్ష చట్టం (1817) అమలు చేసింది. అప్పటి నుండి నేరస్థుల పట్ల వివక్ష లేకుండా ఒకే రకం నేరానికి - ఒకే రకం శిక్ష విధించడం జరుగుతూ వచ్చింది. అంతకు ముందు బ్రాహ్మణుడు ఏ తప్పు చేసినా ఏ శిక్షా ఉండేది కాదు. సమాన శిక్ష చట్టం - మనుషులంతా సమానులే అని చెప్పినట్లయ్యింది. నిమ్న కులాలతో సహా అందరికీ విద్యాహక్కు చట్టం (1813) రావడంతో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

బ్రాహ్మణార్యులు ప్రచారం చేసి, పాటించిన మరొక దురాచారం అస్పృశ్యత! దీనితో వారు మనుషుల్ని బాగా విభజించగలిగారు. మనుషుల ఆకారాలు ఒకటే. శరీర ధర్మరీత్యా మనుషుల లక్షణాలన్నీ ఒకటే. పుట్టుక చావూ ఒకటే బ్రాహ్మణులకు, బహుజనులకూ మధ్య తేడాలున్నట్లు- ఏ వైజ్ఞానిక శాస్త్రం చెప్పలేదు. అందరిదీ ఒకే జాతి- హోమోసేపియన్స్‌'నే చెప్పింది... ఈ కృత్రిమ విభజనను చెరిపేయడానికి బ్రిటీష్ ప్రభుత్వం - బానిస నిషేధ చట్టం (1813) తీసుకొచ్చింది. సమానశిక్ష చట్టం (1817) తీసుకొచ్చింది. ఆధిపత్యం కోసం బ్రాహ్మణవాదం చేసిన గిమిక్కును తిప్పికొట్టింది. ఎవరి ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా బ్రాహ్మణ పురోహితుడిని ఆహ్వానించి, అతనికి శక్తికి మించి దక్షిణలివ్వడం ఇష్టమున్నా లేకపోయినా పూజలో భాగంగా అతడి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకోవడం- వగైరా ఇప్పటికీ జరుగుతోంది. అన్ని మూఢనమ్మకాల వలె ఇది ఒక మూఢనమ్మకమే-ఇలా చేయాలని ఎవరు ప్రచారం చేశారు? తమ స్వలాభం కోసం, తమ అధిపత్యం కోసం బ్రాహ్మణులే విధివిధానాలు రూపొందించి, బల వంతంగా బహుజనులతో చేయిస్తున్నారు. దేవుడే ఒక అబద్ధమయితే.... ఆ అబద్ధాన్ని ఒక బూచిగా చూపిస్తూ పూట గడుపుకుంటున్నదెవరో ఆలోచిస్తే నిజం తెలుస్తుంది. బ్రాహ్మణిజపు ఉక్కు పిడికిలిలోంచి బయటపడినవారికే జీవితంలో ప్రశాంతత లభిస్తుంది. నేటి యువతరం ఆ పనిలోనే ఉన్నారు.

> మనమిక్కడ బ్రాహ్మణవాదానికి సంబంధించి చర్చిస్తున్నాం కాబట్టి - చెరువు నీళ్లు తాగినందుకు.. గర్భిణులు, బాలింతలు, వద్దులు, పిల్లలు అని చూడకుండా నిర్దాక్షిణంగా కొట్టి చంపడం బ్రాహ్మణవాద దుశ్చర్యల్లో ఒకటిగా మనం గుర్తుపెట్టుకోవాలి. అస్పృశ్యులను ఊరి బయటకు తరిమి మూతికి ముంత, నడుముకు చీపురు కట్టించి, చెప్పులు చేత పట్టించి ఉట్టి కాళ్లతో నడిపించిన ఘనత బ్రాహ్మణవాదానిదే-ఈ బ్రాహ్మణవాద విధానాలు ఎవరో కూర్చుని రాసినవి కావు. తమ అధిపత్యం కొనసాగించుకోవడానికి వేలఏండ్లలో కొందరు కాలక్రమంలో చేర్చుతూ వచ్చారు. అన్నింటినీ కలిపి 'మనువు' అనేవాడు రాశాడనీ - దాన్నే 'మనుధర్మ శాస్త్ర'మని, 'మనుస్మృతి' అనీ ప్రచారం చేశారు.

అన్యమతస్థులకు ఆస్తిహక్కు చట్టం (1856) చేసిన నాటి బ్రిటీషు ప్రభుత్వం 1830-37 సంవత్సరాల మధ్యకాలంలో థగ్గులను అణచివేసే చట్టాలు కూడా చేసింది. మనమిక్కడ బ్రాహ్మణవాదానికి సంబంధించి చర్చిస్తున్నాం కాబట్టి - చెరువు నీళ్లు తాగినందుకు.. గర్భిణులు, బాలింతలు, వద్దులు, పిల్లలు అని చూడకుండా నిర్దాక్షిణంగా కొట్టి చంపడం బ్రాహ్మణవాద దుశ్చర్యల్లో ఒకటిగా మనం గుర్తుపెట్టుకోవాలి. అస్పృశ్యులను ఊరి బయటకు తరిమి మూతికి ముంత, నడుముకు చీపురు కట్టించి, చెప్పులు చేత పట్టించి ఉట్టి కాళ్లతో నడిపించిన ఘనత బ్రాహ్మణవాదానిదే-ఈ బ్రాహ్మణవాద విధానాలు ఎవరో కూర్చుని రాసినవి కావు. తమ అధిపత్యం కొనసాగించుకోవడానికి వేలఏండ్లలో కొందరు కాలక్రమంలో చేర్చుతూ వచ్చారు. అన్నింటినీ కలిపి 'మనువు' అనేవాడు రాశాడనీ - దాన్నే 'మనుధర్మ శాస్త్ర'మని, 'మనుస్మృతి' అనీ ప్రచారం చేశారు.

ఇప్పుడు మనకున్న రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, దాని స్థానంలో ఈ మనుస్మృతిని నిలబెట్టాలని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆరెస్సెస్- బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ పదేండ్లలో దేశాన్ని వేలఏండ్ల క్రితానికి తోసేసి, సమాజాన్ని వెనక్కి నడిపించే ఈ ప్రభుత్వ కుట్రని ఈ దేశప్రజలు ఛేదించాలి! ఎక్కడికక్కడ తిరస్కరిస్తూ ఉండాలి! హిందూమతమనే కాదు, అసలు ఏ మతంలోనూ ఎవరికి ఒరిగింది ఏమీలేదు. అందువల్ల మతాలను పక్కనపెట్టి, మానవీయ విలువలకు ప్రాధానమిచ్చే ప్రభుత్వాల్ని మనం ఏర్పాటు చేసుకోవాలి. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో నీచమైన రాజకీయాలు చేసే మూర్ఖుల భరతం పడితే గాని, సమాజ ఆరోగ్యం బాగుపడదు!

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

అసమాన ధైర్యశాలి, అడవితల్లి ముద్దుబిడ్డ... కామ్రేడ్ చంద్రరావు



బి.హైమావతి
9490098023

ఇటీవలే కామ్రేడ్ భీష్మారావు 39వ వర్ధంతి జరిగింది. డిసెంబర్ 13 కామ్రేడ్ చంద్రరావు వర్ధంతి.1985వ సంవత్సరంలో జరిగిన ఈ ఘటనలు ఎందుకో ఇప్పటికీ తడారని జ్ఞాపకాలుగానే ఉన్నాయి.

అప్పుడు నా వయసు 30 సంవత్సరాలు. ఆ ఘటనలో వీరమరణం పొందిన నా జీవిత భాగస్వామి కామ్రేడ్ భీష్మారావు వయసు 36. నెల రోజుల తర్వాత జీడిగుప్ప అడవిలో ఆ ప్రాంతానికి వెళ్లి, దారపల్లి వాగు పక్కన, అమరుల రక్తంతో తడిచిన మట్టిని పట్టుకొని, భావోద్వేగంతో ప్రతిజ్ఞ చేసిన రోజు నాకు మరువలేని జ్ఞాపకం. ఈరోజు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా బాధ్యతల్లో ఉన్న నా ఉద్యమ ప్రస్థానం ఆనాడు చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో మొదలైందే.

భద్రాచలం డివిజన్‌లోని ఆదివాసీల పక్షాన నిలబడి ఎర్రజెండా నీడలో వెట్టిచాకిరి, మేకల పుల్లరి, కాంట్రాక్టర్ల దోపిడీ, అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారుల దారుణమైన దోపిడీ, నిర్బంధాలు, దాష్టీకాలకు వ్యతిరేకంగా ఆనాడు జరిగిన పోరాటాలను చూస్తుంటే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గుర్తుకొస్తాడు.

కామ్రేడ్ బిసిఆర్ 18 సంవత్సరాల వయస్సులో దేశంలో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటం చూసి ఉత్తేజితులై ప్రజా పోరాటాల్లో పాల్గొంటూ వచ్చారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలపై జరుగుతున్న దోపిడీ, అణచివేతలను చూసి చలించిపోయి ఈ ప్రజల కోసం పూర్తికాలం పనిచేయాలని అనుకున్నారు. ఆ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలో పని చేయటం అంటే కత్తి మీద సాములాంటిది. శత్రువుల దాడుల మధ్య పనిచేయవలసి వచ్చేది. వాగులు, వంకలు, సెలయేర్లతో నిండి ఉన్న భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదు.ఎటు వెళ్లాలన్నా కార్యకర్తలు కాలినడకన వెళ్లేవారు. ఒక జత బట్టలతో నాలుగు ఐదు రోజులు గ్రామాల్లోనే గడిపిన సందర్భాలున్నాయి. గ్రామాల్లో బియ్యం కూడా దొరికేవి కావు. కేవలం దుంపలు, అంబలి తాగి ఉండేవారు.

1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినపుడు కా॥ టివిఆర్ చంద్రం, కా॥ చంద్రరావు పదహారు నెలలపాటు అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు. ఎమర్జెన్సీ అనంతరం కా॥టివిఆర్ రాష్ట్ర కేంద్రం విజయవాడకు వెళ్లారు. ఎమర్జెన్సీ కాలం నుండే పార్టీ కార్యదర్శిగా బిసిఆర్ పనిచేశారు. ఇటువంటి కఠినతరమైన పరిస్థితుల్లో భద్రాచలం నియోజకవర్గంలో 1978 నాటికి బిఎస్ రామయ్య, యలమంచి సీతారామయ్య, మార్త శ్రీరామ్మూర్తి లాంటి అనేకమంది తన సహచరులతో కలిసి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం గెలుచుకునేంత బలమైన పార్టీని నిర్మించారు.

ఈ పరిస్థితుల్లో భద్రాచలం డివిజన్ టింబర్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించి అధ్యక్ష కార్యదర్శులుగా బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు అనేక మిలిటెంట్ ఉద్యమాలను నడిపారు. ఫారెస్టు, పోలీసువారు భద్రాచలం పేపర్‌బోర్డు యాజ మాన్యం, కాంగ్రెస్‌వారు కలిసి అనేక కేసులలో ఇరికించేవారు. ఆయన నాయకత్వంలో అనేకమంది కార్యకర్తలు ఆకర్షితులయ్యారు. పార్టీలతో నిమిత్తం లేకుండా పేద ప్రజలు ఈ పోరాటాలలో పాల్గొన్నారు. గ్రామాలకు గ్రామాలు వేలాదిగా ప్రజలు పార్టీవైపు ఆకర్షితులయ్యారు. సీపీఐ(ఎం) పెద్ద పార్టీగా అవతరించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టి అనేకసార్లు హత్య ప్రయత్నాలకు పాల్పడింది, దాడులు చేసింది. అప్పటికే మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల అటవీ ప్రాంతంతో కలగలిసి ఉన్న ఈ ప్రాంతంలో పట్టు సాధించాలని చూస్తున్న పీపుల్స్‌వార్ గ్రూపు కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై మార్క్సిస్టు పార్టీని ఉమ్మడి శత్రువుగా చేసుకున్నాయి. దాడులలో ఒకరికొకరు సహకరించుకున్నాయి. 'మార్క్సిస్టు పార్టీని వదిలేసి ఇంకా ఏ పార్టీలోనైనా చేరండి.. లేకపోతే చంపుతాం' అని పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్స్ 1980 నుండి బెదిరింపులు మొదలుపెట్టారు. అన్ని మండలాల్లో దాడులు చేశారు. బిసిఆర్‌ను చంపుతామని కబురు పెట్టడం,



బెదిరింపు లేఖలు రాయడం చేశారు. "మీరు మా ప్రాణాలు తీస్తే మా ప్రజలు మిమ్మల్ని తరిమికొడతారు" అని ప్రజా చైతన్యం పట్ల విశ్వాసంతో వారిని హెచ్చరికలను లెక్కజేయలేదు కామ్రేడ్ చందర్రావు. 1982లో చందర్రావు గారి సోదరుల కుటుంబాలపై గోళ్లగట్ట గ్రామంలో దాడి చేసి "మీ తమ్ముడిని అదుపులో పెట్టండి లేదా చంపుతామని" వారిని చేతులు విరగ్గొట్టి బెదిరించి వెళ్లారు. ఇలాగే కుంజా బొజ్జి, శ్యామల వెంకటరెడ్డి, యలమంచి సీతారా మయ్య, పులి రామయ్య చింతూరు వెంకట్రావు, స్వరాజ్యేశ్వ రమ్మ, పాయం సీతమ్మ వంటి అనేకమంది నాయకులకు హెచ్చరికలు చేశారు.

చివరికి 1985 నవంబర్ 5న జీడిగుప్ప గ్రామంలో దారికాసి అప్పటికే నాలుగు రోజులుగా పర్యటనలో ఉన్న పార్టీ నాయకులను దట్టమైన అటవీ ప్రాంతం జీడిగుప్పలో జీపును అడ్డగించి కత్తులు, గొడ్డళ్లతో హతమార్చారు. బత్తుల భీష్మారావు అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. బండారు చంద్రరావు చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి డిసెంబర్ 13న హైదరాబాదులోని హాస్పిటల్‌లో మరణించారు.ఎమ్మెల్యే కుంజా బొజ్జి కోలుకున్నారు. వారి మరణాలను చూసిన భద్రాచలం నియోజకవర్గం ప్రజలు పెద్ద ఎత్తున సమీకృతులై హత్యా రాజకీయాలను తిప్పికొట్టారు. విల్లంబులు ధరించి గ్రామాలను కాపాడుకున్నారు. కొన్నేండ్ల పాటు గ్రామాల్లోకి, ప్రజల మధ్యకి రాలేక నక్సల్స్ దాక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది.1988లో గిరిజన నాయకుడు పులి రామయ్యను దారుణంగా నరికి చంపారు. 1996లో శ్యామల వెంకటరెడ్డిగారిని హత్య చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను హత్యలు చేసినా పార్టీని లేకుండా చేయటం వాళ్ల తరం కాలేదు. కార్యకర్తలు, నాయకులతో పాటు చనిపోయిన కుటుంబాలకు చెందిన భార్య బిడ్డలు కూడా కదిలి ఈ ఉద్యమాన్ని కాపాడటానికి నడుం కట్టారు. అందుకే ప్రజలు వెనకడుగు వేయకుండా పార్టీ వెనక నిలబడ్డారు.

అనేక డజన్ల కొద్దీ స్థానిక సంఘాలను నిర్మించడం కామ్రేడ్ బీసీ ప్రత్యేకత. ప్రజా సంఘాలను స్వతంత్రంగా ప్రజాతంత్ర పద్ధతిలో నడిపించేవారు. అంగన్వాడీ సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలుత పురుడు పోసుకున్నది భద్రాచలంలోనే. పార్టీ శాఖలను సక్రమంగా నడపడంలోను, మారుమూల గ్రామాలకు కూడా ప్రజాశక్తి పత్రికను అందుబాటులో ఉంచేందుకు కృషి చేసింది. కార్యకర్తల కుటుంబాల సభ్యులతో అత్యంత ప్రేమపూర్వక సాన్నిహిత్య సంబంధాలు నాయకులకు ఉండేవి.

ఇలాంటి దాడులు, ఆందోళనకర పరిస్థితుల్లో కూడా ఎన్నికల రంగంలో పార్టీ విజయ పరంపర కొనసాగించింది. 1978-83లో ముర్ల ఎర్రయ్యరెడ్డి, 1985-89, 1994లలో మూడుసార్లు కా॥కుంజా బొజ్జి, ఆ తర్వాత సున్నం రాజయ్య మూడు సార్లు మొత్తం ఎనిమిది దఫాలుగా ఎన్నికయ్యారు. పోలవరం ముంపు పేరుతో భద్రాచలం నియోజకవర్గం రెండు ముక్కలయ్యేవరకూ పార్టీని ప్రజలు గెలిపించుకున్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా సాధించుకుంటున్న అభివృద్ధి వనరుల్ని ఎమ్మెల్యేల సహాయంతో మరింత ముందుకు తీసుకెళ్లారు. నియోజకవర్గంలో విద్యా, వైద్యం, తాగు నీరు, సాగునీరు, రహదారుల వంటి అనేక ప్రాథమిక సౌకర్యాల కోసం అహర్నిశలూ కృషిచేస్తూ గ్రామాలను ప్రగతిపథంలో నడిపించారు. అమరవీరుల మార్గదర్శకత్వంలో ఆదర్శ ప్రజాప్రతినిధులుగా సేవలందించారు. డా॥మిడియం బాబూరావు భద్రాచలం పార్లమెంటు సభ్యులుగా అటవీ హక్కుల చట్టం రూపకల్పనలో 14వ లోక్‌సభలో కీలకమైన పాత్ర పోషించారు.

నేడు కమ్యూనిస్టులుగా మనం గర్వించదగ్గ విజయాలు ఉన్నాయి. పార్టీ కృషితో ప్రజలకు అనేక ఉపశమనాలు సాధించాము. 2004లో 64 మంది లెఫ్ట్ పార్టీల ఎంపిల మద్దతుతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లెఫ్ట్ ఒత్తిడితో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, దేశవ్యాప్తంగా రైతుల రుణాల మాఫీ, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం, మధ్యాహ్న భోజన పథకం లాంటి సౌకర్యాలకు నేడు బీజేపీ సర్కార్ నుండి ప్రమాదం ఏర్పడింది. ఈ హక్కులు కాపాడుకుంటూ బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు అంకితమై పనిచేయడమే మన నాయకులకు మనమర్పించే నివాళి.

ఆనాడు వాళ్ల హత్యకు గురైనపుడు.. నాతో సహా నాలాంటి యువతీ యువకులందరూ చేసిన ప్రతిజ్ఞ గుర్తు చేసి ముగిస్తాను.

"జీవన స్రవంతి, విప్లవం, ప్రగతి, ఏ దేశంలో కానీ.... ఏ కాలంలో కానీ... నాయకుల మరణాలతో ఆగిపోయేవి కావు. కార్యక్రమంలో వారి వారసులే సమాజాన్ని విప్లవపదంలో మునుముందుకు గొనిపోతారు. రగులుకున్న ఆ అగ్ని కణాల జీవన పోరాటమే సాక్షిగా మునుముందుకే సాగుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం"..

(నేడు కామ్రేడ్ బండారు చంద్రరావు 39వ వర్ధంతి)

18 ఏండ్ల కుర్రాడు గుకేశ్ దొమ్మరాజు చదరంగంలో చరిత్ర సృష్టించాడు. 11 ఏండ్ల క్రితం భారత్ చేజారిన ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ కిరీటాన్ని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చాడు. చెస్ మాంత్రికుడు, చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్‌పై గుకేశ్ దొమ్మరాజు చారిత్రక విజయం సాధించాడు. 14 గేముల క్లాసికల్ చెస్ పోటీ అనంతరం 7.5-6.5తో డింగ్ లిరెన్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. ప్రపంచ చెస్ చరిత్రలో అత్యంత పిన్న వయసులో వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన రికార్డును నెలకొల్పాడు.

చదరంగ రారాజు గుకేశ్ దొమ్మరాజు

- 18 ఏండ్లకే వరల్డ్ చెస్ కిరీటం సొంతం
- డింగ్ లిరెన్‌పై గుకేశ్ చారిత్రక విజయం

ప్రపంచ చెస్ చాంపియన్ షిప్ 2025



సింగపూర్ : దొమ్మరాజు గుకేశ్ చదరంగం చరిత్రలో నిలిచియే విజయాన్ని సాధించాడు. గురువారం సింగపూర్‌లో జరిగిన ఫిడె ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ 14వ గేమ్‌లో డింగ్ లిరెన్‌పై గుకేశ్ దొమ్మరాజు అద్భుత విజయం సాధించాడు. ఆఖరు క్లాసికల్ గేమ్‌లో నల్ల పావులతో ఎత్తులు వేసిన గుకేశ్.. అద్భుత రీతిలో విజయాన్ని అందుకున్నాడు. 58 ఎత్తుల్లో ముగిసిన 14వ గేమ్.. 54వ ఎత్తు వరకు డ్రా దిశగా సాగింది. కానీ 55వ ఎత్తులో డింగ్ లిరెన్ వేసిన ఆర్ఎఫ్2 ఎత్తు గుకేశ్‌ను విజయానికి చేరువ చేసింది. ఆ తర్వాత డింగ్ లిరెన్‌ను కట్టి పడేసిన గుకేశ్.. మరో రెండు ఎత్తుల్లోనే ఆటను ముగించాడు. 14 గేముల్లో గుకేశ్ మూడింట విజయాలు సాధించగా, డింగ్ లిరెన్ రెండింట గెలుపొందాడు. మిగతా 9 గేములు డ్రాగా ముగిశాయి. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత భారత్ నుంచి ప్రపంచ చెస్ చాంపియన్‌గా అవతరించిన రెండో గ్రాండ్‌మాస్టర్‌గా గుకేశ్ దొమ్మరాజు నిలిచాడు.

గుకేశ్ అద్భుతం

18 ఏండ్ల గుకేశ్ దొమ్మరాజు ఫిడె క్యాండిడేట్స్ 2024 టోర్నమెంట్‌లో సైతం ఫేవరేట్ కాదు. అయినా, ప్రపంచ మేటి గ్రాండ్‌మాస్టర్స్‌ను ఓడించి క్యాండిడేట్స్ విజేతగా నిలిచాడు. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లోనూ గుకేశ్ ఫేవరేట్ కాదు. డింగ్ లిరెన్ చదరంగంలో తిరుగులేని చక్రవర్తి. మాగ్నస్ కార్ల్‌సన్ తర్వాత డింగ్ లిరెన్ చెస్‌పై తన ఆధిపత్యాన్ని చెలాయించాడు. దీంతో సహజంగానే సింగపూర్‌లో డింగ్ లిరెన్ టైటిల్ నిలుపుకోవటం లాంఛనమే అనుకున్నారు. అందుకు తగినట్టుగానే తొలి గేమ్‌లోనే లిరెన్ విజయం సాధించాడు. గుకేశ్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. కానీ గుకేశ్ వెనక్కి తగ్గలేదు. మానసిక ఒత్తిడి నిపుణుడు ప్యాడీ ఆప్టన్ సహకారంతో గొప్పగా పుంజుకున్నాడు. 11వ గేమ్‌లో తెల్ల పావులతో గుకేశ్ నెగ్గగా.. 12వ గేమ్‌లో లిరెన్ ఎదురులేని విజయంతో పుంజుకున్నాడు. తెల్ల పావులతో 13వ గేమ్‌ను డ్రా చేసుకున్న గుకేశ్‌కు చివరి గేమ్‌లో అవకాశాలు లేవనే అనుకున్నారు. క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ దిట్ట. 14వ గేమ్ సైతం డ్రాగా ముగిస్తే రేసు టై బ్రేకర్‌కు వెళ్తుంది. 14వ గేమ్ ఆరంభం నుంచి డ్రా దిశగా సాగింది. కానీ 55వ ఎత్తులో డింగ్ లిరెన్ ఊహించని పొరపాటు చేశాడు. దీంతో అప్పటివరకు నల్ల పావులతో డ్రాతో సరిపెట్టుకునేందుకు సిద్ధమవుతున్న గుకేశ్ అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. మరో రెండు ఎత్తుల్లోనే ఆటను ముగించాడు. చివరి గేమ్‌లో అనుకోని విజయంతో 7.5-6.5తో డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. ఫిడె ప్రపంచ చెస్ చాంపియన్‌గా అవతరించాడు.

ఆ రోజే అనుకున్నాను!

'2013లో చెన్నైలో విశ్వనాథన్ ఆనంద్, మాగ్నస్ కార్ల్‌సన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీని ప్రత్యక్షంగా తిలకించాను. భారత్ నుంచి ప్రపంచ చెస్ టైటిల్ చేజారటం చూశాక.. ఎప్పటికైనా ఆ కిరీటాన్ని తిరిగి భారత్‌కు సాధించాలనే స్వప్నం నాలో బలంగా నాటుకుంది. సింగపూర్‌లో తొలి గేమ్‌లో నా పక్కన భారత జాతీయ జెండా ఉండటం గొప్ప గర్వంగా అనిపించింది. నా తల్లిదండ్రులు, నా టీమ్ ఈ విజయానికి బాటలు వేశారు. డింగ్ లిరెన్ గొప్ప చదరంగ మాంత్రికుడు. అతడు ఆ పొరపాటు చేస్తాడని ఊహించలేదు. ఒక్కసారి అతడు చేసిన పొరపాటు అర్థం చేసుకున్నాక నా భావోద్వేగాలు అదుపులో లేవు. ఎంతో సంతోష పడ్డాను. ప్రపంచ చెస్ చాంపియన్‌గా నిలువటం మాటల్లో చెప్పలేని అనుభూతి' అని గుకేశ్ దొమ్మరాజు అన్నాడు.

హైదరాబాద్‌లో సంతోష్ ట్రోఫీ

- 14 నుంచి ఫుట్‌బాల్ పోటీలు షురూ
- పోస్టర్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ : భారత్‌లో ఫుట్‌బాల్ కేంద్రంగా మారుతున్న హైదరాబాద్ మరో ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఇంటర్‌కాంటినెంటల్ కప్, ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ అనంతరం దేశవాళీ సంతోష్ ట్రోఫీ ఇక్కడ జరుగనుంది. 37 జట్లు పోటీపడుతున్న సంతోష్ ట్రోఫీలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి సీనియర్ మెన్స్ జట్లు పాల్గొంటున్నాయి. హైదరాబాద్‌లోని డెక్కన్ ఎరీనాలో లీగ్ దశ మ్యాచులు జరుగనుండగా.. సెమీఫైనల్, ఫైనల్స్ గచ్చిబౌలిలో నిర్వహించనున్నారు. 57 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్‌లో సంతోష్ ట్రోఫీ జరుగనుండటం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం న్యూఢిల్లీలోని తన నివాసంలో జరిగిన ఓ కార్యక్రమంలో క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మన్ కే. శివసేనా రెడ్డితో కలిసి సంతోష్ ట్రోఫీ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, జీ వంశీ రామ సహాయం రఘురామి రెడ్డి సహా క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

2032 ఒలింపిక్స్‌లో క్రికెట్?

నిర్వహణ కమిటీతో ఐసీసీ చైర్మన్ జై షా భేటీ



బ్రిస్బేన్ : అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) చైర్మన్ జై షా 2032 ఒలింపిక్స్‌పై గురి పెట్టాడు. 128 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత విశ్వ క్రీడల్లో క్రికెట్ సందడి చేయనుంది. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ క్రీడను చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్‌లో మాత్రం క్రికెట్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. నిర్వహణ కమిటీకి కొన్ని క్రీడలను చేర్చేందుకు వెసులుబాటు ఉంటుంది. దీంతో 2032 ఒలింపిక్స్ నిర్వహణ కమిటీతో గురువారం జై షా బ్రిస్బేన్‌లో సమావేశం అయ్యారు. క్రికెట్‌ను 2032లో చేర్చే అంశంపై సమావేశంలో చర్చించారు. 2032 ఒలింపిక్స్ నిర్వహణ కమిటీ చీఫ్ హుక్, క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో నిక్ హాక్లీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. శనివారం నుంచి బ్రిస్బేన్‌లో ఆరంభం కానున్న భారత్, ఆస్ట్రేలియా మూడో టెస్టుకు జై షా హాజరయ్యే అవకాశం ఉంది.

మెరిసిన గాయత్రి, ట్రెసా


- గ్రూప్ దశలో ఓ మెరుపు విజయం
- బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ టూర్ ఫైనల్స్



హాంగ్జౌ (చైనా) : ప్రతిష్టాత్మక బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత డబుల్స్ స్టార్ పుల్లెల గాయత్రి గోపీచంద్, ట్రెసా జాలి జోడీ మెరుపు విజయం సాధించింది. ఏడాది ఆఖర్లో జరిగే ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ టాప్-8 ప్లేయర్లు మాత్రమే టైటిల్ వేటలో పోటీపడతారు. మహిళల డబుల్స్ గ్రూప్-ఏలో పారిస్ ఒలింపిక్స్ సెమీఫైనలిస్టులు, మలేషియా జంట పీయర్లీ టాన్, మురళీధరన్ తినాహ్‌లపై గాయత్రి, ట్రెసా జోడీ వరుస గేముల్లో గెలుపొందింది. 21-19, 21-19తో 46 నిమిషాల్లోనే మెరుపు విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు. తొలి గేమ్ ఆరంభంలో 6-2తో దూకుడు చూపించిన గాయత్రి, ట్రెసా జంట 11-10తో విరామ సమయానికి ఆధిక్యం నిలుపుకుంది. మలేషియా జోడీ పుంజుకుని 15-15 వద్ద స్కోరు సమం చేసి ఉత్కంఠ రేపింది. కానీ వరుసగా పాయింట్లు సాధించిన మనోళ్లు 21-19తో తొలి గేమ్‌ను ఖాతాలో వేసుకున్నారు. కీలక రెండో గేమ్ నువ్వా నేనా అన్నట్టు సాగింది. 5-8తో వెనుకంజ వేసిన గాయత్రి, ట్రెసాలు విరామ సమయానికి 10-11తో నిలిచింది. ద్వితీయార్థంలోనూ మలేషియా అమ్మాయిలు మెరుపు వేగంతో పాయింట్లు సాధించారు. 14-14 వద్ద స్కోరు సమం చేసిన మన అమ్మాయిలు 19-19 వరకు వెంబడించారు. అక్కడ వరుసగా రెండు పాయింట్లు సాధించి 21-19తో రెండో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు. గ్రూప్-ఏలో తొలి మ్యాచ్‌లో భారత జంట చైనా అమ్మాయిల చేతిలో 22-20, 20-22, 14-21తో మూడు గేముల్లో పోరాడి ఓడింది. నేడు గ్రూప్ దశలో చివరి మ్యాచ్‌లో జపాన్ షట్లర్లు నమి, చిహారులతో గాయత్రి, ట్రెసాలు పోటీపడనున్నారు. గ్రూప్-ఏలో టాప్-2లో నిలిచిన షట్లర్లు నాకౌట్ దశకు అర్హత సాధిస్తారు.

మన త్రిషకు చోటు

ఏసీసీ మహిళల ఆసియా కప్



న్యూఢిల్లీ: మలేషియా రాజధాని కౌలాలంపూర్ వేదికగా ఈనెల 15 నుంచి 22వ తేదీ వరకు జరిగే తొలి అండర్-19 మహిళల జూనియర్ ఆసియా కప్ టోర్నీలో పోటీపడే యువ భారత జట్టును గురువారం ఎంపిక చేశారు. యువ క్రికెటర్ నికీ ప్రసాద్ కెప్టెన్‌గా ఎంపిక కాగా.. సానిక చాల్కె వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. తెలంగాణ యువ క్రికెటర్ గొంగడి త్రిషతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పేసర్ ఎండీ శబ్నమ్‌లకు అండర్-19 జాతీయ జట్టులో చోటు దక్కింది.. గ్రూపు-ఏలో భారత్‌తో పాటు పాకిస్థాన్, నేపాల్ ఉండగా, గ్రూపు-బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆతిథ్య మలేషియా పోటీపడనున్నాయి. భారత్ తొలి మ్యాచ్‌లో ఈనెల 15న పాక్‌తో, 17న నేపాల్‌తో ఆడుతుంది. గ్రూపులో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-4కు అర్హత సాధిస్తాయి.

అభిషేక్‌కు 20.50 లక్షలు

జనవరిలో ఐఎస్‌పీఎల్ సీజన్ 2



ముంబయి : ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్(ఐఎస్‌పీఎల్) రెండో సీజన్ 2025 జనవరి 26 నుంచి ఫిబ్రవరి 15వ తేదీ వరకు జరుగనుంది. ఇందుకోసం లీగ్ ఆటగాళ్ల వేలం గురువారం ముంబయిలో నిర్వహించగా లుధియానాకు చెందిన అభిషేక్ కుమార్ దాల్హోర్ రికార్డు స్థాయిలో రూ.20.50లక్షలు దక్కించుకున్నాడు. ముంబయి జట్టు అభిషేక్‌ను సొంతం చేసుకుంది. దేశంలోని 55 నగరాల నుంచి దాదాపు 30లక్షలకు పైగా ప్లేయర్లు దరఖాస్తు చేసుకోగా 350 మందికి వేలంలో అవవకాశం లభించింది. 96 మంది ప్లేయర్లను వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి. ఐఎస్‌పీఎల్‌లో హైదరాబాద్ ఫాల్కన్ రైజర్స్‌తో పాటు కోల్‌కత, ముంబయి, శ్రీనగర్, బెంగళూర్, చెన్నై జట్లు పోటీపడుతున్నాయి.

తెలుగు టైటాన్స్‌కు నిరాశ

27-33తో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓటమి
ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



పుణె : ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ తొమ్మిదో పరాజయం చవిచూసింది. ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న తరుణంలో తెలుగు టైటాన్స్ వరుస పరాజయాలతో నిరాశపరిచింది. గురువారం పుణెలోని బాలెవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పీకెఎల్ లీగ్ దశ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్‌పై 33-27తో దబంగ్ ఢిల్లీ మెరుపు విజయం సాధించింది. ప్రథమార్థంలో 17-13తో నాలుగు పాయింట్ల ముందంజలో నిలిచిన తెలుగు టైటాన్స్ ద్వితీయార్థంలో తేలిపోయింది. స్టార్ రెయిడర్ పవన్ సెహ్రావత్ గాయం నుంచి కోలుకుని రీ ఎంట్రీ ఇచ్చినా తెలుగు టైటాన్స్‌కు ఓటమి తప్పలేదు. విజయ్ మాలిక్ (10) మరో సూపర్ టెన్ ప్రదర్శనతో మెరువగా.. ఆశీష్ నర్వాల్ (8) రాణించాడు. కానీ పవన్ సెహ్రావత్ 3 పాయింట్లు మాత్రమే సాధించాడు. దబంగ్ ఢిల్లీ తరఫున నవీన్ కుమార్ (11 పాయింట్లు), ఆషు మాలిక్ (9 పాయింట్లు) రాణించారు. పీకెఎల్ 11వ సీజన్‌లో తెలుగు టైటాన్స్ 19 మ్యాచుల్లో 10 విజయాలతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి పడిపోయింది.

ఉన్నత విద్యారంగం బలోపేతమే లక్ష్యం

- డిగ్రీ సిలబస్ మార్పుపై కసరత్తు
- నేడు వీసీలతో ఉన్నత విద్యామండలి సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉన్నత విద్యారంగం బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తున్నది. ప్రపంచంలో వస్తున్న మార్పులు, విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా డిగ్రీ సిలబస్‌ను మార్చాలని భావిస్తున్నది. ఇందుకు సంబంధించి ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి నేతృత్వంలో బీకాం, లా సబ్జెక్టులు, వైస్ చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం నేతృత్వంలో బీఏ సబ్జెక్టులు, వైస్ చైర్మెన్ ఎస్కే మహమూద్ నేతృత్వంలో సైన్స్ సబ్జెక్టుల మార్పుపై కమిటీలను నియమించారు. డిగ్రీ సిలబస్ మార్పుపై ఇప్పటికే పలు సమావేశాలు జరిగాయి. త్వరలో సబ్జెక్టుల వారీగా విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, కళాశాల విద్యాశాఖ అధికారులు, డిగ్రీ కాలేజీ అధ్యాపకులతో కమిటీలను నియమించే అవకాశమున్నది. అందరికీ ఉన్నత విద్యావకాశాలను అందించడంతోపాటు సరసమైన ఫీజులు ఉండాలన్న ఉద్దేశంతో ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి భావిస్తున్నారు. అందులో భాగంగా 12 విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీ)తో శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ శ్రీధర్ కూడా హాజరవుతారు. ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీ కేటగిరీ సీట్ల భర్తీకి సంబంధించిన అంశంపైనా కీలక నిర్ణయం తీసుకునే అవకాశమున్నది. బీ కేటగిరీ సీట్లను ఆన్‌లైన్‌లో భర్తీ చేయాలని ఉన్నత విద్యామండలి భావిస్తున్నది. అందుకు సంబంధించిన విధివిధానాలను చర్చించి ఖరారు చేసే అవకాశమున్నది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు 61 ఏండ్లకు రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. అయితే విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏండ్లు ఉన్నది. కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సు 65 ఏండ్లు. రాష్ట్రంలోనూ ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సును 65 ఏండ్లకు పెంచాలన్న డిమాండ్ ఉన్నది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి ఉన్నత విద్యామండలి ప్రతిపాదన పంపించింది.

బీఏ సెక్యూరిటీ, డిఫెన్స్ లా కోర్సు

వచ్చే విద్యాసంవత్సరంలో బీఏ సెక్యూరిటీ, డిఫెన్స్ లా కోర్సును ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టాలని ఉన్నత విద్యామండలి సమాలోచన చేస్తున్నది. ఇందుకు సంబంధించి కరికులమ్‌పై అధికారులు కసరత్తు చేస్తున్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారికి ఈ కోర్సును అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు. అయితే కోర్సును ఆన్‌లైన్‌లో ప్రవేశపెట్టినా వారం రోజులు విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులు హాజరయ్యే విధంగా విధివిధానాలను తయారు చేస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా కోర్సు ఫీజును నిర్ణయిస్తామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి తనను కలిసిన విలేకర్లతో చెప్పారు.

పైపైకి గుడ్డు ధర

మధ్యాహ్న భోజనంలో గుడ్డు బంద్ !

- ప్రభుత్వమిచ్చేది రూ.5.. మార్కెట్లో ధర రూ.7
- ఏడు నెలలుగా బిల్లులు రాని పరిస్థితి
- నిరసనగా నార్కట్‌పల్లి మండలంలో గుడ్డు బంద్ చేసిన నిర్వాహకులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేస్తూ, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంతోపాటు బడి బయట పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చేయడం మధ్యాహ్న భోజన పథకం లక్ష్యం. విద్యార్థులకు విద్యతోపాటు మధ్యాహ్నం నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించాలని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించింది. అయితే, నానాటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆ భోజన ఖర్చుకు సంబంధించి మెనూ మాత్రం పెంచడం లేదు. మధ్యాహ్న భోజనంలో వారానికి మూడ్రోజులు విద్యార్థులకు గుడ్లు పెట్టాల్సి ఉంది. ప్రస్తుతం కూరగాయలు, గుడ్ల ధరలు పెద్దఎత్తున పెరిగాయి. గుడ్డు రూ.7కు చేరింది. ప్రభుత్వం గుడ్డుకు కట్టిచ్చేది మాత్రం రూ.5. అంటే, అదనంగా నిర్వాహకులపై రూ.2 భారం పడుతోంది. ఆ బిల్లు కూడా ఏడు నెలలుగా ఇవ్వకపోవడంతో భోజనంలో గుడ్డు బంద్ అయ్యింది.







ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 3143 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో లక్ష 76,659 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 1483 పాఠశాలల్లో.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 229, ప్రాథమికోన్నత పాఠశాలలు 126, ప్రాథమిక పాఠశాలలు 1128 ఉన్నాయి. 70 వేల 18 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 700, ప్రాథమికోన్నత పాఠశాలలు 81, ఉన్నత పాఠశాలలు 217 ఉన్నాయి. విద్యార్థులు 66,999 మంది ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం పాఠశాలలు 662 ఉండగా అందులో 39642 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులందరికీ వారానికి మూడ్రోజులు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం కోసం గుడ్డును అందిస్తున్నారు.

పెరుగుతున్న గుడ్డు ధర

గుడ్డు ధర రోజు రోజుకూ పెరిగిపోతోంది. పౌల్ట్రీ ఫారమ్స్‌లో గుడ్డు రూ.6.50 పైసలు ఉండగా, బహిరంగ మార్కెట్లో రూ.7కు అమ్ముతున్నారు. ప్రతిరోజూ పౌల్ట్రీ ఫామ్స్‌లోనే రూ.10 నుంచి 20 పైసలు పెరుగుతోంది. మార్కెట్లో రిటైల్‌గా కిరణా షాపుల్లో రూ.8కి కూడా అమ్ముతున్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు వారానికి మూడుసార్లు గుడ్డు పెట్టేందుకు ప్రభుత్వం ఒక్కో గుడ్డుకు రూ.5 ఇస్తోంది. కానీ మార్కెట్లో గుడ్డు ధర రూ.7 నుంచి 8 రూపాయలుంది. దీంతో నిర్వాహకులు అదనంగా రెండ్రూపాయలు కలిపి గుడ్డు పెట్టాల్సి వస్తోంది.

ఏడు నెలలుగా ఆగిన బిల్లులు

కూరగాయల బిల్లుతోపాటు కోడిగుడ్ల బిల్లును ప్రభుత్వం ప్రత్యేకంగా అందిస్తోంది. అయితే, ఏడు మాసాలుగా మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కోడిగుడ్ల బిల్లు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. మధ్యాహ్న కార్మికుల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే కావడంతో.. అప్పులు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం పెడుతున్నారు. కిరాణా షాపుల్లో ఉద్దెర ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే బిల్లు ఇవ్వకపోగా.. ప్రస్తుతం ధర కూడా భారీగా పెరగడంతో దాదాపు పది రోజులుగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో గుడ్లు బంద్ చేశారు.

బిల్లులు చెల్లించకపోతే.. ఎలా పెట్టాలి

బత్తిని సరిత, మధ్యాహ్న భోజన కార్మికురాలు

ప్రతి విద్యార్థికీ మధ్యాహ్న భోజనంలో వారానికి మూడుసార్లు గుడ్లను వడ్డించాల్సి ఉంది. ప్రభుత్వం మార్కెట్ ధర ప్రకారం గుడ్డు ధరను ఏజెన్సీలకు చెల్లించడం లేదు. ప్రభుత్వం ఇచ్చేదానికి అదనంగా ప్రతి విద్యార్థికీ రెండు రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులు భరించాల్సి వస్తోంది. నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 266 మంది విద్యార్థులు ఉన్నారు. వీరి కోసం ప్రభుత్వం చెల్లించే బిల్లుకు అదనంగా ప్రతి రోజూ 660 రూపాయలు మేము భరిస్తున్నాం. ఒకవైపు ప్రభుత్వం సకాలంలో బిల్లు చెల్లించకపోవడం, మరోవైపు రోజురోజుకూ పెరుగుతున్న గుడ్ల ధరతో అప్పుల పాలయ్యాం. దీంతో ప్రభుత్వానికి నిరసన తెలియజేసేందుకు పది రోజుల నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనంలో గుడ్డు పెట్టడం బంద్ చేశాం. ఇకనైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో, మార్కెట్ ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలి.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం ప్రజావాణి ప్రత్యేక చొరవతో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం త్రీ సభ్య కమిటీ ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్నచిన్న తప్పుల(స్టాప్‌లో బస్సు ఆపలేదు..సెల్‌ఫోన్ మాట్లాడటం)ను చూసి ఆర్టీసీ యాజమాన్యం వారిని సర్వీస్ నుంచి తొలగించడంపై కార్మికులు సీఎం ప్రజావాణి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వివరించగా..రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించిందని తెలిపారు. ఆ కమిటీకి చైర్మెన్‌గా కార్మిక, ఉపాధి, శిక్షణ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, మెంబర్ కన్వీనర్‌గా ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, సభ్యులుగా సెర్ప్ సీఈఓ దివ్య ఉంటారని తెలుపుతూ రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. కమిటీ వేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీబీ కస్టడీలో ఏఈఈ నిఖేశ్ కుమార్

- కోట్లాది రూపాయల అక్రమార్జనపై ఆరా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కోట్లాది రూపాయల ఆదాయానికి మించి ఆర్జించిన నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేశ్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు గురువారం కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇటీవలనే ఆదాయా నికి మించి ఆస్తుల కేసులో నిఖేశ్‌కుమార్ ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆ సమయంలో నిఖేశ్‌కుమార్ ఆస్తుల సోదాల్లో బయటపడ్డ స్థిర, చరాస్తుల విలువను 17 కోట్ల 76 లక్షల రూపాయలుగా చూపారు. అయితే, దీని ప్రస్తుత మార్కెట్ విలువ వందల కోట్ల రూపాయల్లో ఉంటుందని అధి కారులు అంచనా వేస్తున్నారు. అయితే, కోట్లాది రూపాయల అక్ర మాస్తులను నిఖేశ్ గడించిన తీరును బయటపెట్టడానికి గానూ అతన్ని తమ కస్టడీకి ఇవ్వాలంటూ ఏసీబీ కోర్టును దర్యాప్తు అధికారులు అర్థించారు. దీనిపై స్పందించిన కోర్టు నాలుగు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు చంచల్‌గూడ జైలు నుంచి నిఖేశ్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని బంజా రాహిల్స్‌లోని తమ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తు న్నారు. ముఖ్యంగా ఏఈఈ హోదాలో వందల కోట్ల రూపా యలను ఏవిధంగా గడించారనే విషయంపై అధికారులు దృష్టిని సారించి ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా నిఖేశ్ అక్రమార్జన వెనుక నీటి ఓపారుదల శాఖకు చెందిన కొందరు ఉన్నతా ధికారుల హస్తం కూడా ఉన్నట్టు, వారికి కూడా ఈ అక్రమార్జనలో భాగం ఉన్నట్టు ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఆ కోణంలో కూడా నిఖేశ్ కుమార్‌పై ప్రశ్నలు సంధిస్తున్నట్టు తెలుస్తున్నది.

ధరణి సేవలు తాత్కాలికంగా నిలిపివేత

- 16 నుంచి తిరిగి ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డేటాబేస్ వెర్షన్ అప్‌డేట్ కారణంగా ధరణి పోర్టల్ సేవలు తాత్కాలికంగా ఆగిపోయాయి. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి ఈ పోర్టల్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసింది. నాలుగు రోజుల అనంతరం ఈ నెల 16 నుంచి తిరిగి ధరణి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రానున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు


- రాష్ట్రంపై బీజేపీకి చిత్త శుద్ధి ఉంటే పరిశ్రమను నెలకొల్పాలి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీకి తెలంగాణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యం కాదని లోక్‌సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే దీనిపై ఒక్కరు కూడా స్పందించలేదని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారనీ, ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని గుర్తు చేశారు. ఈ అంశంపై శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

కళ్లుండీ చూడలేని కబోది కేటీఆర్

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఏడాది పాలనలో విజయవంతంగా ముందుకెళుతుంటే, ఓర్వలేకనే రాహుల్‌గాంధీకి మాజీమంత్రి కేటీఆర్ రాశారని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ విమర్శించారు. కళ్లుండీ చూడలేని కబోది కేటీఆర్ అని ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి రూ.2500 పథకం తప్ప మిగతా ఐదు గ్యారెంటీలు అమలు కావడం లేదని కేటీఆర్ లేఖ రాయడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కేటీఆర్ నిరూపించగలరా? ఉచిత బస్సు ప్రయాణంలో 80 కోట్ల మంది మహిళలు లబ్ది పొందలేదని నిరూపించగలవా? , ఉచిత విద్యుత్తు కింద 50 లక్షల మంది గృహిణులు లబ్ది పొందలేని నిరూపించగలవా? అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. 26 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని చెప్పే దమ్ముందా? రైతు భరోసా కింద రూ.7600 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయలేదని చెప్పగలవా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం రూ.14000 కోట్లు ఖర్చు చేస్తే, సీఎం రేవంత్‌రెడ్డి రూ.26,800 కోట్లు ఖర్చు చేశారన్నారు. అయినా, అబద్ధాలతో అందరినీ తప్పుదోవ పట్టించడం కేటీఆర్ దొరహంకారానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్ర సంక్షేమం మరిచి, రాద్ధాంతం చేస్తున్న కేసీఆర్ ఖబడ్దార్ అని హెచ్చరించారు.

ఇజ్రాయిల్ క్రూర దాడుల్లో 38 మంది గాజా పౌరుల మృతి

గాజా సిటీ: పశ్చిమ దేశాల దన్ను చూసుకుని ఇజ్రాయిల్ పాశవిక దాడులు యథేచ్ఛగా సాగిస్తోంది. గాజా అంతటా ఇజ్రాయిల్ సైన్యం బుధవారం జరిపిన దాడుల్లో 38 మంది పాలస్తీనీయులు మరణించారు. బీట్ లాహియా టౌన్‌లో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడులు ఎక్కువగా పౌర ఆవాసాలను లక్ష్యంగా చేసుకుని సాగించినవేనని గాజా అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో మానవతా సాయం అందించే కార్యకర్తలు పన్నెండు మంది చనిపోయారు.

ఇజ్రాయిల్ దళాలు చివరికి మానవతా సాయం అందించే కార్యకర్తలను కూడా లక్ష్యం చేసుకున్నదనడానికి గురువారం నాటి దాడి ఒక నిదర్శనం. గగన తల, భూతల దాడులతో గాజాలో పెద్దయెత్తున విధ్వంసం సృష్టించింది. యుద్ధ పీడిత గాజా ప్రాంత పౌరులకు ఆహారం ఇతర నిత్యావసరాలు అందకుండా ఇజ్రాయిల్ అడ్డుకుంటోంది.

తక్షణ కాల్పుల విరమణ
ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టగా మొత్తం 193 సభ్యులకు గాను 158 మంది దీనికి మద్దతు తెలిపారు. తొమ్మిది మంది వ్యతిరేకించగా, 13 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

అదానీ వ్యవహారంపై మోడీ సమాధానం చెప్పాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

అదానీ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారపాయన సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానంద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై అమెరికా చేసిన ఆరోపణలకు ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని, ఈ విషయమై కనీసం పార్లమెంటులో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబట్టినా బీజేపీ ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలంబిస్తోందని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఈనెల 26 నుంచి రాష్ట్రంలో నిర్వహించనున్న సీపీఐ 100 సంవత్సరాల ఉత్సవాలను జిల్లా కేంద్రంతోపాటు మండలాలు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోశిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, నాయకులు కె.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, ఓదెమ్మ, చంద్రగిరి ఉదయకుమార్, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మనస్ కుమార్, సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రీతం పాల్గొన్నారు.

ఒకరికి బదులు మరొకరు రాసిన పరీక్ష

- ఇద్దరికీ కలిసి రూ.10,000 జరిమానా

నవతెలంగాణ-ఆర్మూర్

ఓపెన్ 10వ తరగతి పరీక్షల్లో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాయడంతో రూ.10వేలు జరిమానా విధించినట్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ గురువారం తీర్పునిచ్చారు. 2017 ఏప్రిల్ 17వ తేదీ టీఎస్ మోడల్ స్కూల్‌లో ఎండీ ఫయాజుద్దీన్‌కు బదులు ఎండీ ముమీత్ పరీక్ష రాస్తున్నట్టు డ్యూటీ సూపరింటెండెంట్‌కు తెలియగా.. ఎస్‌హెచ్‌వోకు ఫిర్యాదు చేశారు. ఆ పరీక్ష ప్రతులను ఓపెన్ స్కూల్ హైదరాబాద్ డైరెక్టర్‌కు సైతం పంపారు. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కేసు నమోదు కాగా విచారణలో భాగంగా ఇద్దరికీ జరిమానా విధించినట్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీర్పు వెల్లడించారు.

గంజాయి చాక్లెట్స్ విక్రయదారుని అరెస్ట్

- 4.957 చాక్లెట్ల పట్టివేత



నవతెలంగాణ-బోడుప్పల్

బీహార్ నుంచి గంజాయి చాక్లెట్లు తీసుకొచ్చి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లో విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్టీఎఫ్ సీఐ సుభాష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన పండరీ అక్కడి నుంచి గంజాయి చాక్లెట్‌లు తీసుకొచ్చాడు. వాటిని బోడుప్పల్ గౌతంనగర్‌లోని పలు కంపెనీల్లో పనిచేసే వారికి విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అతన్ని పట్టుకుని విచారించగా సుమారు 4,957 గంజాయి చాక్లెట్‌లు లభించాయి. బీహార్ నుంచి ఎవరికీ అనుమానం రాకుండా చాక్లెట్ల రూపంలో తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్టు ఒప్పుకున్నాడు. అనంతరం అతన్ని ఘటకేసర్ అబ్కారీ పోలీసులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అఖిల్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సుధాకర్, రవి, కిషన్‌రావు, సుధీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి డాన్ అంగూర్ బాయి అరెస్టు

- పది కేసుల్లో నిందితురాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధూల్‌పేట్‌లో గంజాయి డాన్‌గా పిలువబడుతున్న అంగూర్ బాయిని కార్వాన్ ప్రాంతంలో ఎస్టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. గంజాయి అమ్మకాల్లో రూ. కోట్లకు పడుగెత్తిన అంగూర్ బాయ్‌పై ధూల్‌పేట్‌లో 3, మంగల్‌హాట్‌లో 4, ఆసిఫ్‌నగర్, గౌరారం ఎక్సైజ్, పోలీస్ స్టేషన్లలో పది కేసుల్లో ముద్దయిగా ఉంది. ఎక్సైజ్, పోలీసులు ఎన్నిమార్లు నిఘా పెట్టిన అంగూర్ బాయ్ తప్పించుకొని తిరుగుతొంది. ఇప్పటికే 13 కేసుల్లో నిందితురాలుగా జైలుకు వెళ్లి వచ్చింది. ఆమె కుటుంబానికి చెందిన 15 మందిపై పదుల సంఖ్యలో కేసులున్నాయి. ధూల్‌పేట్‌లో గంజాయి హెూల్‌సేల్, రిటేల్ అమ్మకాల్లో ఆమె ఆరితేరారు. అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా అంగూర్ బాయిని అరెస్ట్ చేసిన ఎస్టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులను అబ్కారి శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

రుణమాఫీ పూర్తి చేసే వరకూ పోరాడాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-తల్లాడ

రుణమాఫీ పూర్తి చేసే వరకు పోరాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ముందుగా సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్నా అనంతరం కార్యాలయంలోని యూడీసీ స్టాలిన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల రుణమాఫీలో 50 శాతం కూడా జిల్లాలో రైతుల రుణాలు మాఫీ చేయలేదన్నారు. జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ పూర్తనట్టుగా ప్రకటన చేయడం హాస్యాస్పదమన్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానంతో జరిగిన తప్పులు, ఇంటి పేర్లు, రైతుల పేర్లు, ఆధార్ కార్డులో ఉన్న పేరు సరిపోల్చలేదని టెక్నికల్ సమస్యల పేరుతో వేలాది మంది రైతుల రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. బ్యాంకులో రుణం పొందినప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి, ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకూ రుణమాఫీ చేయలేదని తెలిపారు.

రైతు మరణించి ఉంటే అలాంటి వారికి కూడా రుణమాఫీ వర్తించలేదన్నారు. రుణమాఫీలో సమస్యలకు బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారుల తప్పిదంగా ప్రభుత్వం వారిపై మోపి సమస్య నుంచి తప్పుకోవాలని చూస్తుందని ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి ఇంటి బాట పట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో వెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, నాయకులు శీలం పకీరమ్మ, పులి వెంకట నరసయ్య, కళ్యాణం కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు, మొన్నేపల్లి అర్జున్‌రావు, పులి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- జూబ్లీహిల్స్‌లో ఘనంగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ప్రపంచవ్యాప్తంగా చాలా పెద్దఎత్తున జరుపుకునే పండుగ క్రిస్మస్ అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్ డివిజన్‌లోని ఎస్పీఆర్ హిల్స్ జీహెచ్ఎంసీ గ్రౌండ్స్‌లో బుధవారం రాత్రి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. వేడుకలు నిర్వహిస్తున్న సీఎన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. ఈ ప్రభుత్వం మరిన్ని మంచి పనులు చేసే విధంగా మీ దీవెనలు ఉండాలని పాస్టర్లను కోరారు. ప్రతి చర్చిలో ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు అసాద్, సాయినాథ్ యాదవ్, పాస్టర్ ప్రవీణ్ కుమార్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర క్యాబినెట్‌లో మాదిగలకు చోటు కల్పించాలి

కళాకారులను గుర్తించడంలో తమకేమీ అభ్యంతరం లేదు

- కానీ, అందులో మహిళలకేదీ స్థానం ?
- తెలంగాణ అమరుల శిల్పాన్ని చెక్కిన యాదగిరికి ఎమ్మెల్సీ ఇవ్వాలి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ - బంజారా హిల్స్

రాష్ట్రంలో మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ సాక్షిగా ఈనెల 27న హైదరాబాద్ సచివాలయం దగ్గర ఉన్న అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద వర్గీకరణను వ్యతిరేకిస్తున్న వారి సావు డప్పును మోగిస్తామన్నారు. వేయి గొంతుకలు, లక్ష డప్పులతో ధూం ధాం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా వివక్షను ఎదుర్కొంటున్న మాదిగ జాతికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మాట్లాడే పెద్ద దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు పదవులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కుటుంబ పాలన ఉంటుందని, ఆ పార్టీ ఎప్పుడూ మాదిగ జాతికి ఆపన్న హస్తం ఇవ్వలేదు.. ఇవ్వదని ఆరోపించారు. అగ్రవర్ణ కులాల్లో ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చి.. రాష్ట్రంలో జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మాదిగలకు ఎందుకు చోటివ్వలేదని ప్రశ్నించారు.

కళాకారులను గుర్తించి వారి సేవలను కొనియాడి కోటి రూపాయలు, 300 గజాలు ఇవ్వడంలో తమకేమీ అభ్యంతరం లేదన్నారు. అయితే, తెలంగాణ ఉద్యమంలో పాత్ర పోషించిన మాదిగలు ఎందరో ఉన్నారని.. తెలంగాణ అమరుల శిల్పాన్ని చెక్కిన యాదగిరి ఇంకా బయటే ఉన్నారని చెప్పారు. ఆ శిల్పాన్ని మొక్కిన వారందరూ పదవులు చేపట్టి చట్టసభల్లో ఉంటే అయనకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే అయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు. గద్దర్‌తోపాటు ప్రతి ఒక్కరినీ గుర్తించినందుకు స్వాగతిస్తూనే "ధూం ధాం" అంటే తెలంగాణ అనే రసమయి బాలకిషన్ ఎందుకు గుర్తు రాలేదు? రసమయి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనుకుంటే గోరటి వెంకన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కాదా? రసమయి మాదిగ సామాజిక తరగతి అవ్వడం వల్లే పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. తొమ్మిది మందిలో ఒక్క మహిళ కూడా లేకపోవడం శోచనీయమన్నారు. వీరనారి ఐలమ్మ, టీఎస్.సదా లక్ష్మి, విమలక్క, ప్రతాప్ కిషోర్, కేశవ్ రావు జాదవ్, ముత్యాల సత్యనారాయణ, గిద్దె రాములు, ఎందరో దళితులు, బీసీలు, బహుజనులు ఉన్నారని వారి పేర్లను త్వరలోనే ప్రకటించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పోరాటయోధుల రూపంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలి

తెలంగాణ తల్లి విగ్రహం పోరాటయోధుల రూపంలో ఉండాలని మందకృష్ణ అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం తనలాగే ఉంటుందని గతంలో కల్వకుంట్ల కవిత చెప్పుకున్నారని, అది ఇష్టం లేని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహం వారి అమ్మలా ఉందని చెప్పుకోవడం దురదృష్టకరం అని అన్నారు. ఇలా ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు మార్చుకుంటూ పోవడం అధికార దుర్వినియోగమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకులు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్‌వై.అశోక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, కళాకారులు గిద్దె రాంనరసయ్య, నలిగంటి శరత్ చమర్, రామంచ భరత్, మల్లేపక అనిల్, గజ్జల అశోక్, డప్పు రమేష్, డప్పు రామస్వామి, మహాజన సురేష్, డప్పు స్వామి, కేశపాక రామచందర్ మాదిగ, బచ్చలకూర స్వామి మాదిగ, రామ్ చందర్ మాదిగ, పరమేష్ మాదిగ పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట

- యాసంగిలో ప్రతి ఎకరాకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదే : ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- లింగాలఘనపురంలో 108 అంబులెన్స్ ప్రారంభం



నవతెలంగాణ-లింగాలఘనపురం

పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెలే కడియం శ్రీహరి అన్నారు. యాసంగిలో ప్రతి ఎకరాకి గోదావరి జలాలను అందించే బాధ్యత తనదేనని, దానికి సంబంధించిన పూడికతీత పనులు జరుగుతున్నాయని తెలిపారు. గురువారం జనగామ జిల్లా లింగాల ఘనపురంలోని పీహెచ్‌సీకి మంజూరైన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు అంబులెన్స్ సేవలు వినియోగమవుతాయని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీహెచ్‌సీలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆస్పత్రిని నిర్మించబోతున్నట్టు చెప్పారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని సీఎంను కోరగా మంజూరు చేసినట్టు తెలిపారు. వంద పడకల ఆస్పత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గంలోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో మూడు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, మార్కెట్ వైస్ చైర్మెన్ గుడి వంశీధర్ రెడ్డి, జీడికల్ దేవస్థానం చైర్మెన్ మూర్తి, డైరెక్టర్ శ్రీలత రాజారవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జిల్లా వైద్య అధికారులు, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, ఎంపీఓ రాఘురామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌సాగర్ చెరువు కబ్జాలపై హైడ్రా ఫోకస్

- చెరువులోని ఫంక్షన్ హాల్‌ను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లాలోని జంట జలాశయమైన హిమాయత్‌సాగర్ చెరువుపై హైడ్రా ఫోకస్ పెట్టింది. గురువారం హిమాయత్‌సాగర్ చెరువు ప్రాంతాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. హిమాయత్ సాగర్ చెరువు స్థలంలో ఓ వ్యక్తి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశారు. శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ గ్రామ పరిధిలోని హిమాయత్‌సాగర్ చెరువు స్థలంలో అక్రమంగా మట్టి పోసి పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ విషయాలపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దాంతో హైడ్రా కమిషనర్ కబ్జాకు గురైన స్థలంతోపాటు ఫంక్షన్‌హాల్ నిర్మించిన స్థలాన్ని పరిశీలించారు. వీటిపై పూర్తి నివేదిక అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో గండిపేట్, శంషాబాద్ మండలాల రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

22న 'కాకతీ కదన భేరి'

- పోస్టర్ ఆవిష్కరించిన సీపీఎస్ యూనియన్ : రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు స్థితప్రజ్ఞ, కల్వల్ శ్రీకాంత్



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 22న వరంగల్‌లో జరగనున్న 'కాకతీ కదన భేరి' కార్యక్రమం పోస్టర్‌ను యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు స్థితప్రజ్ఞ, కల్వల్ శ్రీకాంత్.. రంగంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ.. 1 ఏప్రిల్ 2025 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ, ఉపాధ్యాయులతో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఈ ఏకీకృత పెన్షన్ విధానం.. కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చిందే తప్ప, ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జీవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున్, అఫ్జల్, కొండ శ్రీనివాస్, లక్ష్మమ్మార్తి, రవీందర్ రెడ్డి, దిల్షాన్, శివ కోటి, రాజేందర్, నర్సమ్మ, సరళ రాణి, అశ్విని, రాజు తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులకు బేడీలు దుర్మార్గం

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తుందనడానికి ఉదహరణ ఇవాళ రైతుకు బేడీలు వేయడమేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లగచర్ల రైతులను జైళ్లో పెట్టడమే కాకుండా గుండెనొప్పితో బాధపడుతున్న రైతును ఆస్పత్రికి బేడీలు వేసుకుని తీసుకెళ్లడం అన్యాయమని తెలిపారు. రైతులు ఏమైనా ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రైతు రాజ్యం తెస్తామన్న రేవంత్ రెడ్డి.. ఇవాళ్టి ఘటనతో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు సీఎం రేవంత్ రెడ్డి నాటకం ఆడుతున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఖమ్మం జిల్లా రైతులకు బేడీలు వేసి జైలులో పెట్టిందనీ, ఆ ప్రభుత్వానికీ, కాంగ్రెస్ సర్కారుకు తేడా లేదని పేర్కొన్నారు. దీనిపై మానవ హక్కుల సంఘాలు స్పందించాలని కోరారు.

వికారాబాద్‌లో మాజీ మహిళా మంత్రుల అరెస్టు

ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థినుల పరామర్శకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు

- చంగముల్ పీఎస్‌కు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్
- పోలీస్ స్టేషన్‌లోకి మీడియాను అనుమతించని పోలీసులు
- నవాబుపేట పీఎస్‌కు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
- అవసరమైతే మీడియాను కూడా అరెస్ట్ చేస్తారేమో..? : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- అరెస్టులకు భయపడేది లేదని స్పష్టీకరణ



నవతెలంగాణ-పూడూర్, వికారాబాద్ కలెక్టరేట్, తాండూర్

వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన గురుకుల బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మహిళా మంత్రులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం గిరిజన హాస్టల్‌లో 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వీరిని పరామర్శించడానికి గురువారం బీఆర్ఎస్ నేతలు వెళ్లగా.. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లిలో (హైదరాబాద్-తాండూర్ రహదారిపై) మర్రి చెన్నారెడ్డి విగ్రహం దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. హాస్టల్ దగ్గరకు వెళ్ళడానికి అనుమతి లేదని నిరాకరించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తమను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైటాయించారు. దాంతో పోలీసులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను అరెస్టు చేసి చంగముల్ పీఎస్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్‌తోపాటు మరికొందరిని నవాబుపేట పీఎస్‌కు తరలించారు.

చంగముల్ పీఎస్ వద్ద హైడ్రామా..

అరెస్ట్ చేసిన సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్‌ను పూడూరు మండలం చంగముల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరిని తీసుకొస్తున్నారన్న విషయం స్థానిక పోలీసులకు తెలియడంతో పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారందరినీ బయటకు పంపించి, పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి గేట్లు మూసివేశారు. మాజీ మహిళా మంత్రులు పీఎస్‌కు రాగానే అక్కడున్న పత్రికా విలేకరులు ఫొటోలు తీస్తుండగా పోలీసులు మీడియాకు అనుమతి లేదంటూ అడ్డుకున్నారు. దాంతో విలేకరులు పోలీసులను నిలదీశారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టును కవర్ చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పడంతో అక్కడే ఉన్న సబితా ఇంద్రారెడ్డి స్పందిస్తూ.. 'అవసరమైతే మీడియాను కూడా అరెస్టు చేస్తారేమో.. జాగ్రత్తగా ఉండండి' అని చెప్తూ పీఎస్ లోపలికి వెళ్లిపోయారు. కొద్దిసేపు పోలీస్ స్టేషన్‌లో వారిని కూర్చోబెట్టి వదిలేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ.. తాము హాస్టల్ దగ్గరకు వెళ్తే మీ బండారం బయటపడుతుందని భయపడుతున్నారా.. అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఈమధ్య గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం వెనక ప్రభుత్వ వైఫల్యం ఉందన్నారు. విద్యార్థినులకు హాస్టల్‌లోనే వైద్యం చేయడం ఏంటనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ప్రశ్నించారు. కలెక్టర్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. పిల్లల విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. ఫుడ్ పాయిజన్‌కు బీఆర్ఎస్ పార్టీ, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కారణం అంటూ నింద మోపడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తున్న మమ్మల్ని పోలీసులు అనవసరంగా అడ్డుకొని ప్రజాసామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

తాండూర్ కోర్టులో బీఆర్ఎస్ లీగల్ సెల్ పిటిషన్

ఫుడ్ పాయిజన్ ఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు తాండూరు న్యాయస్థానాన్ని కోరారు. ఈ ఘటనపై లీగల్ సెల్ నాయకులు కె.గోపాల్, నరుకుల నరేందర్‌గౌడ్ తాండూర్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాధలను న్యాయమూర్తికి వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని పిటిషన్‌లో కోరినట్టు న్యాయవాదులు తెలిపారు.

తప్పులను కప్పిపుచ్చుకోవడానికే రాష్ట్రం అప్పుల పాలైందని కాంగ్రెస్ ప్రచారం

ఆర్‌బిఐ రిపోర్టు సీఎం రేవంత్‌కు చెంపపెట్టు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

తాము ఇచ్చిన హామీలను అమలు చేయలేక, రాష్ట్రం అప్పుల పాలైందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని, తెలంగాణ దివాళా తీసిన రాష్ట్రం కాదని, దివ్యంగా వెలుగుతున్న రాష్ట్రమని ఆర్‌బిఐ రిపోర్టు తేల్చి చెప్పిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అబద్దాల పునాదులపై ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అవే అబద్ధాలను ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నదన్నారు. నిజాన్ని అబద్దంగా మార్చేందుకు కాంగ్రెస్ గ్లోబల్స్ ప్రచారం చేసిందన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదికతో పదేండ్ల తెలంగాణ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై కాంగ్రెస్ మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నది దుష్ప్రచారమేనని తేలిపోయిందన్నారు. కేసీఆర్ సంపదను సృష్టించి పేదలకు పంచారన్నారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రతి రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని ఆర్బీఐ విడుదల చేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్-2024 నివేదికలోని గణాంకాలు కండ్లకు కట్టినట్టు చెప్తున్నాయని తెలిపారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో జీఎస్డీపీ, తలసరి ఆదాయం, విద్యుత్తు, సాగు విస్తీర్ణం, వ్యవసాయం, అటవీ విస్తీర్ణం, మూలధన వ్యయం, ఉపాధి అవకాశాలు ఇలా అన్నింటా తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ అప్పుల కుప్ప అని రాష్ట్ర పరపతిని, పరువును దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ మొత్తం అప్పులు రూ. 7 లక్షల కోట్లకు చేరాయన్న రేవంత్ ప్రభుత్వ ప్రకటన వాస్తవదూరమని రుజువైందన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ. 72,658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,22,499.20 కోట్లకు చేరినట్టు ఆర్బీఐ వెల్లడించిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిమే ఈ అప్పు చేసినట్టు తెలిపారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రం పరిస్థితి ఎట్లా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఆర్బీఐ కళ్ళు తెరిపించేలా చెప్పిందన్నారు.

దేవాలయాలను కట్టడానికి రూ. 2,800 కోట్లు, రైతు బంధుకు రూ. 72,972 కోట్లు, రైతు బీమా రూ. 6,800 కోట్లు, రైతు రుణమాఫీ రూ. 29 వేల కోట్లు, ఉచిత కరెంట్‌కు రూ. 61వేల కోట్లు, గొర్రెల పంపిణీకి రూ. 5 వేల కోట్లు, ఆసరా పింఛన్లకు రూ. 61 వేల కోట్లు కేటాయించినట్టు చెప్పారు. అలాగే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం, పటిష్టమైన భద్రత కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, వెయ్యికి పైగా గురుకులాలు బీఆర్ఎస్ పాలనలోనే ఏర్పడ్డాయన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రంపై దుష్ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు రాజనర్సు, సంపత్ రెడ్డి, మోయిజ్, గుండు భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. గురువారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకూ పేస్కేల్ వర్తింపజేయాలనీ, ఆరోగ్యబీమా రూ.10 లక్షల సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. రిటైరైన ఉద్యోగులకు రూ.25 లక్షలు బెనిఫిట్స్ కింద ఇవ్వాలనీ, ప్రభుత్వ, విద్యా శాఖ నియామకాల్లో వారికి వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీటీఐలకు 12 నెలల వేతనం ఇవ్వాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగులతో గత ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఇప్పటి వరకూ వారి సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమని పేర్కొన్నారు. సమస్య జఠిలం కాక ముందే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మెకు రాష్ట్రంలోని యావత్ కార్మికవర్గం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

కొట్టినందుకు చింతిస్తున్నా..

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు ఆలోచించాలి. నా ఇంట్లోకి దూసుకొచ్చే వారు మీడియా వారా? ఇంకా వేరే ఎవరైనానా అనే విషయం నాకు తెలియదు. మీడియాను అడ్డు పెట్టుకుని నాపై దాడి చేయాలని ఎవరైనా అనుకోవచ్చు. చీకట్లో జరిగిన ఘర్షణ కావడంతో నేను కొట్టిన దెబ్బ అతడికి తగిలింది. ఆ మీడియా ప్రతినిధి తనకు తమ్ముడిలాంటి వాడు. అతని కుటుంబ సభ్యుల గురించి నేను చాలా ఆలోచించాను. కానీ నా బాధ గురించి ఎవరూ ఆలోచించలేదు. నేను సినిమాల్లో నటిస్తాను తప్ప నిజ జీవతంలో నటించను. ఎప్పుడూ నీతిగా, ధర్మంగా, నిజాయితీగా బతకాలి అన్నదే నా ఆలోచన. గేటు బయట నేను మీడియా వారిపై అసభ్యంగా ప్రవర్తించి ఉంటే, కొట్టి ఉంటే కచ్చితంగా నాపై 50 లేదా 100 కేసులు పెట్టుకోవచ్చు. లేకపోతే నేనే వెళ్లి పోలీసులకు లొంగిపోయేవాడిని. కానీ జర్నలిస్టులు నా కాంపౌండ్‌లోకి వచ్చి నా ప్రశాంతతను చెడగొట్టారు. మేము ప్రస్తుతం ఉన్న విషయాల గురించి కుర్చుని మాట్లాడుకుంటాం. ఏదో ఒక రోజు మా మధ్య ఉన్న విభేదాలు అన్నీ తొలగిపోతాయని నమ్మకంగా ఉన్నాను. జర్నలిస్ట్‌ను కొట్టడం తప్పే అయినా నేను ఆ పని ఏ పరిస్థితుల్లో చేశానో కాస్త అర్థం చేసుకోండి. మీడియా ప్రతినిధిని కొట్టినందుకు చింతిస్తున్నాను. నేను కొట్టింది వాస్తవమే, అప్పుడున్న పరిస్థితుల గురించి అంతా ఆలోచించాలి.మీ ఇంట్లో ఎవరైనా దూరితే... మీ ఏకాగ్రతను భగ్నం చేస్తే అంగీకరిస్తారా? న్యాయాధిపతులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, వ్యాపారస్తులు, మీడియా ప్రతినిధులు దీనిపై ఆలోచించాలి. మీకు టీవీలు ఉన్నాయి.. మాకు టీవీలు (చానళ్లు) లేవు.. రేపు నేను కూడా టీవీ పెట్టొచ్చు.. అది కాదు గొప్ప.. కానీ మీడియా ప్రతినిధి మనసును గాయపర్చినందుకు చింతిస్తున్నాను. పోలీసులు అంటే నాకు ఇష్టం. మా విశ్వవిద్యాలయం నుంచి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారు. వారికి మా విద్యాసంస్థల నుంచి న్యాయం, ధర్మం నేర్పించాను. మా విద్యాసంస్థల నుంచి వెళ్లి ఉద్యోగం చేస్తున్న వారు న్యాయంగా ఉన్నారు కానీ ఇక్కడ మాత్రం పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. నేను చేసింది న్యాయమా? అన్యాయమా? ప్రజలే ఆలోచించాలి. నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. కానీ అన్నీ మరిచిపోయి నేను కొట్టిన విషయమే మాట్లాడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి మోహన్‌బాబుపై పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయనపై తొలుత బీఎన్ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు నమోదైంది. తాజాగా లీగల్ ఒపీనియన్ తీసుకున్న పోలీసులు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు బాధాకరం

శిల్పి, చిత్రకారుడు ఎంవీ రమణా రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

నూతన తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణానికి ఈ నాటికీ ఒక్క రూపాయి కూడా అడ్వాన్స్ తీసుకోలేదని, ప్రభుత్వ కాంట్రాక్టు పనులకు అడ్వాన్స్‌లు కూడా ఉండవనే విషయం సిధారెడ్డికి తెలియదా అని, డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు బాధాకరమని శిల్పి, చిత్రకారుడు ఎంవీ రమణా రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ రకమైన ప్రెస్‌మీట్ పెట్టాల్సిరావడం చాలా బాధాకరమని, ఆత్మగౌరవంతో బతికే కళాకారునిగా, కళనే నమ్ముకొని, కళకోసం పరితపించి, ఈ ప్రాంత గౌరవాన్ని, ఖ్యాతిని ప్రపంచానికి చాటి, రాజకీయాలకు అతీతంగా తనవంతు పాత్ర పోషిస్తూ ముందుకు వెళ్తున్నానన్నారు. తెలంగాణ ఉద్యమంలో తనవంతు క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ఎన్నో ఆర్ట్ క్యాంపులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినట్టు తెలిపారు. ఎన్నో పోస్టర్లు, డిజైన్లు, లోగోలు వేసానని, తొలి ఆర్ట్ క్యాంపు సిద్దిపేటలోనే మొదలైందని అన్నారు. చిన్ననాటి నుంచి తనను దగ్గరగా చూసి కూడా నందిని సిధారెడ్డి నూతన తెలంగాణ తల్లి రూపశిల్పులపై అభాండాలు మోపడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తాను ప్రభుత్వ సంస్థలకు చేసిన నాలుగైదు పనుల్లో నేటికీ బిల్లులు విడుదల కాలేదన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్న వారు ఈ ప్రాంతానికి చెందిన నాయకులు ఏ ఒక్కరూ సహాయం చేయలేదని, పైగా కోట్లు తిన్నారనడం సిగ్గుచేటన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు తెలంగాణ తొలి శకటాన్ని (బోనాలు) డిజైన్ చేసిన దానికిగాను నేటికీ ఒక్క రూపాయి కూడా రాలేదని, గ్రామజ్యోతి లోగో డిజైన్‌కు నేటికీ ఒక్క రూపాయి కూడా రాలేదని, సిధారెడ్డి చైర్మన్‌గా వ్యవహరించిన తెలంగాణ సాహిత్య అకాడమీ లోగోకు కూడా ఒక పెద్దమనిషికి రూ.50వేలు ఇస్తేగాని బిల్లు రాలేదని తెలిపారు. తప్పుడు ప్రచారాలను మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో న్యాయవాదులు జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మను కాంగ్రెస్ అవహేళన చేస్తోంది

- తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిన బతుకమ్మ పండుగను కాంగ్రెస్ అవహేళన చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ నేతలు సంజీవ్ నాయక్, పల్లయ్య కురువతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మపై కనీస అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు నోరుజారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ చీరలు అడిగినందుకు పండుగేలేదనే విధంగా ఆ పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కించపరిచే మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు బతుకమ్మ ఆడుతూ ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారనీ, నేడు అదే పండుగ పట్ల అనుచితంగా మాట్లాడడం వారికే చెల్లిందని విమర్శించారు. గద్దెనెక్కేందుకు అడ్డగోలు హమీలిచ్చిన కాంగ్రెస్, నేడు వాటిని అమలు చేయలేక, సమస్యలు సృష్టిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తుస్తోందని విమర్శించారు. స్వరాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో ఆవిష్కరించుకున్న తెలంగాణ తల్లిని మార్చి ద్రోహం చేశారని వ్యాఖ్యానించారు. హస్తం గుర్తు చూపెడుతున్న విగ్రహం తెలంగాణ తల్లి ఎలా అవుతుందని ప్రశ్నించారు. బతుకమ్మను కించపర్చిన కాంగ్రెస్ తెలంగాణ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

వాతావరణం మార్పులకనుగుణంగా పంటలకు సోకే చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్‌ప్లాంట్ పాథాలజీ అండ్ ఇన్నోవేటివ్ అప్రో చెస్ ఇన్ ప్లాంట్ డిసీజ్ మేనేజ్‌మెంట్' అంశంపై రెండు రోజులపాటు జరగనున్న జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఫైటో పాథలాజికల్ సొసైటీ, దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ ఫాథాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన కృత్రిమ మేథ, మిషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలను సస్యరక్షణలో వినియోగించుకోవాలని సూచించారు. ఆహార, పోషణ, భద్రత కల్పించడంలోనూ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్లాంట్ పాథాలజిస్టులే మొక్కల డాక్టర్లని కొనియాడారు.

కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. పంటకోత అనంతర నష్టాలను తగ్గించడంపై ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్తలు దృష్టి నిలపాలని సూచించారు. మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ ప్రస్తుత అవసరమని చెప్పారు. పర్యావరణ సమతుల్యతలు పాటించాలన్నారు. అలాగే తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ గోపాల్, గుంటూరులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి ప్రసంగించారు. ఈ రెండు రోజుల సదస్సు ముఖ్య ఉద్దేశాలను, చేపట్టనున్న ప్రధాన చర్చల గురించిన నివేదికను ఇండియన్ ఫైటో ప్లాంట్ ఫాథాలాజికల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు. డాక్టర్ జి.రాజేష్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 150 మంది ప్లాంట్ పాథాలజీ విభాగం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చకుంట్ల పదాన్ని తొలగించాలి

- బీసీ కమిషన్‌కు వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ సామాజిక తరగతిలో ఉన్న కొన్ని పదాలను తొలగించాలని దొమ్మర, వంశరాజ్, తమ్మలి కుల సంఘాల ప్రతినిధులు రాష్ట్ర బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోఆ చైర్మెన్‌ను ఆయా సంఘాల నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దొమ్మర సామాజిక తరగతికి చెందిన వారు తమ కులం పేరును గడ వంశీగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. వంశరాజ్ కులం వారు తమ కులం పేరులో నుంచి పిచ్చగుంట్ల అనే పదాన్ని తొలగించాలని కోరారు.తమ్మలి కులం నుంచి నాన్ బ్రాహ్మిణ్, శూద్రా కుల పదాలను తొలగించాలని కోరారు. ఈ పదాలతో తాము సమాజంలో అనేక అవమానాలను ఎదుర్కొంటున్నామనిఆరే రాములు , మురళి కృష్ణ , వట పత్ర సాయి ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం స్వీకరించిన వారిలో కమిషన్ చైర్మెన్ నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ కుమార్, రిసెర్చ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి తొలగింపు ఆలోచన విరమించాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లను విధుల నుంచి తొలగించాలన్న ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకవేళ ప్రభుత్వం గనుక ఆశా వర్కర్లను విధుల నుంచి తొలగిస్తే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆశావర్కర్లు కోరుతున్నారని తెలిపారు. అయితే ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లను విధుల నుంచి తొలగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తమ వద్ద నిర్దిష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు.

టూరిజానికి తోడ్పాటునందించండి

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు మంత్రి జూపల్లి పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ టూరిజానికి తోడ్పాటునందించాలని శాసన సభ, శాసన మండలి సభ్యులకు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా గురువారం సాయంత్రం ఇబ్రహీంబాగ్‌లోని తారామతి బారదారిలో మంత్రి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నెలలో రెండు సార్లు ఆయా ప్రాంతాల్లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావాలని కోరారు. ధ్వంసమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు తిరిగి ప్రాణం పోసి వాటిని భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు.

ఆపన్న హస్తంగా సీఎం సహాయనిధి

ప్రభుత్వ సలహాదారు హర్కరవేణుగోపాలరావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తంగా మారిందని ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణు గోపాలరావు అన్నారు. గురువారం సచివాలయంలో సరూర్‌నగర్‌కు చెందిన శ్రీకృష్ణ, అమీర్‌పేటకు చెందిన భానుప్రసాద్‌లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం నిరంతరం ప్రజాసంక్షేమం కోసం పాటు పడుతోందన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. అధికారంలోకి రాగానే సీఎం రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడమే అందుకు నిదర్శనమన్నారు. ఒక్క ఆరోగ్యశ్రీ ద్వారానే కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూడా ఆపదలో ఉండి వైద్య ఖర్చులు భరించలేని వారికి తోడ్పాటునందిస్తున్నామని తెలిపారు. చాలా మంది పేద వారు ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా క్లిష్టమైన ఆరోగ్యసమస్యలకు కూడా చికిత్సలు పొందుతున్నారని తెలిపారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు.

మత్స్య సంపదను పెంచాలి

- పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు పలు చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లని రాష్ట్ర సచివాలయంలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ డాక్టర్ బిజయ్‌కుమార్ బెహెరా, రాష్ట్ర మత్స్య శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఎస్ఎన్ఏ, స్పార్క్ ఖాతాలో ఉన్న పీఎంఎంఎస్‌వై 2024-25 కింద కేటాయించిన నిధులు ఆ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వినియోగించుకోవాలని సూచించారు. మంచిర్యాల జిల్లా ఎల్లంపల్లి రిజర్వాయర్ వద్ద వంద శాతం గ్రాంట్‌పై పీఎంఎంఎస్‌వై సెంట్రల్ సెక్టార్ స్కీమ్ 2024-25 కింద రూ.25 కోట్ల ఖర్చుతో ప్రత్యేకంగా కొర్రమీను చేపల పెంచాలన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ సరస్సు వద్ద రూ.2 కోట్లతో రిక్రియేషనల్ ఫిషరీస్, రాష్ట్ర మత్స్య శాఖ సంబంధించి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద పెండింగ్‌లో ఉన్న అన్ని బీమా కేసులను క్లియర్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ బిజయ్ కుమార్ బెహెరా, పి.నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

హీర్యానాయక్ బేడీలు వేయడం అన్యాయం

- తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టీ సాగర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లగచర్ల దాడి ఘటనలో సంగారెడ్డి జైలులో ఉన్న రైతు హీర్యానాయక్‌కు చాతి నొప్పి రావడంతో హాస్పిటల్‌కు తీసుకెళ్లే క్రమంలో ఆయనకు బేడీలు వేయడం అన్యాయమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రకమైన చర్యను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. అనారోగ్యంతో ఉన్న రైతును అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తీసుకెళ్లకుండా బేడీలు వేసి తీసుకెళ్లడం రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఘటనకు కారణమైన అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదాతల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని కోరారు. లేనియెడల రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు

సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చాయ్ తాగినంత సేపట్లో సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని మాజీ మంత్రి జోగు రామన్న ప్రశ్నించారు.గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కితే మహిళలని చూడకుండా పోలీసులతో కొట్టించారని ఆరోపించారు. సర్వ శిక్షా అభియాన్, ఆశా వర్కర్ల సమస్యలను బీఆర్ఎస్ పక్షాన అసెంబ్లీలో లేవనెత్తుతామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మూసేసిన సిమెంట్ ఫ్యాక్టరీ తెరిపిస్తామనీ, ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్‌కు రైల్వే లైన్ వేయిస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఎన్నికల ముందిచ్చిన హామీలను అసెంబ్లీలో నిలదీస్తామని కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ ఖానాపూర్ ఇంచార్జీ భూక్యా జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం

న్యూఢిల్లీ : కృత్రిమ మేధా (ఏఐ) బేస్డ్ చాట్‌బోట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా గురువారం తెల్లవారుజామున లక్షలాది మంది ఖాతాదారులు చాట్‌జిపిటి సేవలు లభించక పోవడంతో ఇబ్బందుల పాలవుతున్నారు. చాట్‌జీపీటీతోపాటు సంస్థకు చెందిన ఎపిఐ, సోరా సేవల్లో ఈ సమస్య తలెత్తిందని ఓపెన్ ఎఐ తెలిపింది.

నవంబర్‌లో 5.48 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది నవంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.48 శాతంగా నమోదయ్యింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా చోటు చేసుకుంది. అహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఒ) పేర్కొంది. అక్టోబర్ నెలలో 10.87 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతంగా నమోదయ్యింది.

అత్యాధునిక ఎవి ఉత్పత్తుల ఆవిష్కరణ

- సెన్‌హైజర్, క్రెస్ట్రోన్ వెల్లడి

నవతెలంగాణ- హైదరాబాద్

సమావేశాల నిర్వహణలో అత్యాధునిక ఆడియో, వీడియో టెక్నాలజీ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రముఖ ఆడియో టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన సెన్‌హైజర్, వీడియో కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్స్ సంస్థ క్రెస్టాన్ సంస్థలు సంయుక్తంగా ప్రకటించాయి. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెన్‌హైజర్ ఇండియా సేల్స్ డైరెక్టర్ నవీన్ శ్రీధరా, క్రెస్ట్రోన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గగన్ వర్మ మాట్లాడుతూ.. భారత్‌లో ఆడియో, వీడియో పరిశ్రమ 30-40 శాతం వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. సెన్‌హైజర్ టీమ్‌కనెక్ట్ ఫ్యామిలీలో భాగంగా ట్రూ వాయిస్‌లిఫ్ట్ సొల్యూషన్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రొఫెషనల్ సెట్టింగ్‌లలో మెరుగైన కమ్యూనికేషన్ కోసం ఇవి దోహదం చేయనున్నాయన్నారు. అదనపు మైక్రోఫోన్‌ల అవసరం లేకుండా గది అంతటా స్పష్టమైన ఆడియోను అందిస్తాయన్నారు.

తొలిసారి ఆదిలాబాద్‌లో...డిసెంబర్ 14,15,16 తేదీల్లో

రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబురాలు

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జేవీవీకులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబురాలను తొలిసారి ఆదిలాబాద్‌లో ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్నది. ఈ సంబురాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు ఆవిష్కరించారు. 2024 సంవత్సరానికి సంబంధించి చెకుముకి సైన్సు సంబురాలు పాఠశాల స్థాయి పోటీలు నవంబర్ 7న నిర్వహించగా 7,500కుపైగా పాఠశాలల నుంచి ఆరు లక్షల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న సంగతి తెలిసిందే. అదే నెల 21న మండలస్థాయి పోటీల్లో 550కి పైగా మండలాల్లో 36 వేల మంది విద్యార్థులు పోటీ పడ్డారు. 28న జిల్లా స్థాయిలో పోటీల్లో 12 వేల మంది పోటీ పడగా ప్రతి జిల్లా నుంచి నాలుగు టీమ్‌ల చొప్పున 33 జిల్లాల నుంచి 123 టీములు అనగా 396 మంది విద్యార్థులు, 132 మంది గైడ్ టీచర్లు రాష్ట్రస్థాయి సంబురాల్లో పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సంబురాల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, అధికారులు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాత పరీక్ష, యాక్టివిటీ రౌండ్, క్విజ్, విజువల్ రౌండ్, క్రియేటివ్ రౌండ్, సైన్స్ ప్రయోగాలపై పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అదే విధంగా సైన్స్ సెమినార్లు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆకాశ దర్శనం, సైన్స్ ఎగ్జిబిషన్, మిరాకిల్ ఎక్స్‌పోజర్, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ మ్యాజిక్, సైన్స్ గేములు, చరిత్ర గతిని మార్చిన శాస్త్రవేత్తల ఎగ్జిబిషన్, ఫీల్డ్ ట్రిప్, పుస్తక ప్రదర్శన, సైన్స్ కార్నివాల్ (స్ట్రీట్ సైన్స్ షో), ఇస్రో ఎగ్జిబిషన్లు అదనపు ఆకర్షణగా ఉంటాయని చెప్పారు. ఈ సంబురాలను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని వివిధ సంస్థలు, సైన్స్ అభిమానులు, మేధావులు, నాయకులు, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చదువు పట్ల, ముఖ్యంగా సైన్సు పట్ల పిల్లల్లో ఆసక్తి పెంచేందుకు ప్రతి ఏటా పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వారికిచ్చే ప్రశ్నాపత్రాలు కూడా ఆసక్తిని పెంచేలా ఉంటున్నాయని చెప్పారు. దాదాపు రెండు నెలలుగా వివిధ స్థాయిల్లో నిర్వహించే పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 20 వేల నుంచి 25 వేల మంది వాలంటీర్లు కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయులు భాగస్వామ్యం తీసుకున్నారని అభినందించారు. సమాజంలో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా మానికంగా ఎదిగేందుకు శాస్త్రీయ దృక్పథం అవసరమని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఎలా మార్పులు జరుగుతున్నాయి?, ఏ విధంగా ఉన్నత స్థితికి వెళుతున్నారు? లాంటి విషయాలను పిల్లలకు చెప్పేందుకు ఈ ప్రయత్నమని వివరించారు.

జేవీవీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ బీ.ఎన్.రెడ్డి మాట్లాడుతూ మొదటిసారిగా ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్‌లో నిర్వహించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి చెకుముకి టెస్ట్, సంబురాలను క్రమం తప్పకుండా ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అధికారుల సహకారం బాగుందన్నారు. మీడియా కూడా తగినంత సహకారం అందించాలని కోరారు.

జేవీవీ కార్యదర్శి ఎస్.వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే సంబురాలు మరింత ప్రతిష్టాత్మకమైనవని తెలిపారు. గతంలో కన్నా స్కూళ్ళు, హాస్టళ్లను ఎక్కువగా భాగస్వామ్యం చేసినట్టు చెప్పారు. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించే వారంతా ఫెస్ట్‌కు సహకరించాలని కోరారు.

జేవీవీ ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు ఫెస్ట్, సంబురాలు దోహదపడుతున్నాయని తెలిపారు. మొదటిసారి ఇందులో గురుకులాల హాస్టల్ విద్యార్థులు భాగస్వాములయ్యారని చెప్పారు.

సైన్సు అంటే జాయ్ ఆఫ్ లెర్నింగ్ : రాజా

జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ దాదాపు 32 ఏండ్ల నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి సైన్సు సంబురాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో ఉన్న వారికి ఇవి సుపరిచితమే అని గుర్తుచేశారు. సైన్సు పట్ల ఆసక్తి పెంచడం, ప్రతి ఘటన సైన్సుతో ముడిపడ్డదే అని వివరించడం, సమాజంలో ఉన్న రకరకాల మూఢనమ్మకాలను పటాపంచలు చేసే లక్ష్యంతో సంబురాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేవలం మార్కులు, ర్యాంకులు అనే కాకుండా సైన్సును 'జాయ్ ఆఫ్ లెర్నింగ్' పద్ధతిలో నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. నవంబర్ 7న సీ.వీ.రామన్, మేడం మేరీక్యూరీ జన్మదినాల సందర్భంగా పాఠశాల స్థాయిలో పోటీలు మొదలయ్యాయని తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు గురుకులాల సొసైటీలతో పాటు ప్రయివేటు యాజమాన్యాలు సహకరించాయని ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రస్థానం ఒక ఉత్సాహవంతమైన అనుభవమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జేవీవీ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి శ్రవణ్ కుమార్, హైదరాబాద్ నగర నాయకులు డి.అల్తాఫ్, చాగంటి సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు పర్యవేక్షణ

సెంట్రలైజ్‌డ్ ఇంటిగ్రేటెడ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు : మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెంట్రలైజ్‌డ్ ఇంటిగ్రేటెడ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ప్రభుత్వ దవాఖాన్లలో డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫైర్ సేఫ్టీ, మెడిసిన్ తదితర అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయిలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు మానిటరింగ్ ఉండేలా నూతన వ్యవస్థ ఉండాలని అధికారులకు సూచించారు. డ్రగ్స్, ఎక్విప్‌మెంట్ మానిటరింగ్ కోసం త్వరలో సెంట్రల్ పోర్టల్ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఒక్కో స్థాయిలో ఒక్కో అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. అత్యవసర మందుల జాబితా తరహాలోనే అత్యవసర పరికరాల జాబితా తయారు చేయాలని కోరారు. పరికరం స్థాయిని బట్టి రెండు రోజుల నుంచి 4 రోజుల్లో రిపేర్లు పూర్తి చేయాలన్నారు. వారంటీలో లేని యంత్రాల రిపేర్ల కోసం మెయింటనన్స్ కాంట్రాక్ట్ ఇస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి తెలిపారు. దీంతో ఆయన ప్రతి ఎక్విప్‌మెంట్ రిపేర్‌కు ఒక టైమ్ పీరియడ్ ఉండాలనీ, ఆ టైమ్‌లో రిపేర్లు చేయకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విభజన సమయంలో బయోమెడికల్ ఇంజనీర్ పోస్టులు ఏపీకి వెళ్లాయనీ, ఈ పదేండ్లలో బయోమెడికల్ ఇంజనీర్లను నియమించకపోవడంతో చిన్న చిన్న రిపేర్లకు కూడా బయటి వ్యక్తులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొందని అధికారులు మంత్రికి వివరించారు. దీంతో మంత్రి, రాష్ట్ర స్థాయిలో చీఫ్ బయోమెడికల్ ఇంజనీర్ పోస్ట్ క్రియేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు కనీసం ఒక బయోమెడికల్ ఇంజనీర్‌ను తాత్కాలిక పద్ధతిలో తక్షణమే నియమించాలని సూచించారు.

ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం ఏ స్థాయి హాస్పిటల్‌లో, ఏయే ఎక్విప్‌మెంట్ ఉండాలో మంత్రి ఆరా తీశారు. ఆ మేరకు ఉన్నాయో, లేవో హాస్పిటల్ వారీగా జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎక్విప్‌మెంట్ నిర్వాహణకు స్టాఫ్ తప్పనిసరిగా ఉండాలనీ, ఎక్కడైనా ఎక్విప్‌మెంట్ ఉండి స్టాఫ్ లేకపోతే వెంటనే సర్దుబాటు చేయాలని సూచించారు. కొంత మంది సిబ్బంది ఉద్దేశపూర్వకంగా మిషన్లను రిపేర్‌లో పెడుతున్నారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలనీ, రిపేర్లకు తొలుత వారినే బాధ్యులను చేయాలని సూచించారు. మెడిసిన్ సప్లై చేయిన్‌ను మూడు దశలుగా విభజించి, ప్రతి దశలోనూ ఒక్కో అధికారిని బాధ్యునిగా నియమించాలని మంత్రి ఆదేశించారు. నిర్లక్షం వహిస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కాలం గడిచిన తేదీ కంటే 3 నెలల ముందే మెడిసిన్‌ను వినియోగించాలనీ, లేనిపక్షంలో వెనక్కి పంపించాలన్నారు.

సెంట్రల్ మెడిసినల్ స్టోర్స్, హాస్పిటల్ ఫార్మసీ స్టోర్లలో రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఫార్మసిస్టులు పెట్టే మెడిసిన్ ఇండెంట్లను మెడికల్ ఆఫీసర్లు, హాస్పిటల్ సూపరింటెండెంట్లు పరిశీలించాలని, అలాగే హెచ్‌వోడీల స్థాయిలోనూ పరిశీలన జరగాలన్నారు. అవసరానికి మించి మెడిసిన్ కొని వృథా చేయడం, అవసరం లేకపోయినా సర్జికల్ ఐటమ్స్ కొనుగోలు చేసి వాటిని వినియోగించకపోవడం వంటి ఘటనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు ఫేషియల్ రికగ్నిషన్ హాజరు



- పైలట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలో అమలు
- విద్యాశాఖ సంచాలకులు : ఈవి నరసింహారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ, స్థానిక సంస్థలు, మోడల్ స్కూళ్లు, తెలంగాణ సాధారణ గురుకులాలు, కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ హాజరు (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి ఈనెల 10న ఉత్తర్వులు జారీచేశారు పైలట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలో అమలు చేయనున్నట్టు ప్రకటించారు. ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని ఆ జిల్లా విద్యాధికారి (డీఈవో)కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. నోడల్ అధికారి పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్' యాప్‌ను రూపకల్పన చేశామని వివరించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వినియోగించే మొబైల్ ఫోన్లలో ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా ప్రతిరోజూ విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను విద్యాశాఖకు పంపించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కూడా దీన్ని అందుబాటులోకి తేవాలని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం భావించినప్పటికీ అమల్లోకి రాలేదు. పైలట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లిలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ అమలు చేసిన తర్వాత అక్కడి అనుభవాలను బట్టి మిగిలిన అన్ని జిల్లాల్లో దీన్ని అమలు చేయడంపై పాఠశాల విద్యాశాఖ దృష్టి సారించనుంది. వచ్చే విద్యాసంవత్సరంలోగా అన్ని జిల్లాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేసే అవకాశమున్నది. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇంకోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలని విద్యాశాఖ నిర్ణయించిన విషయం తెలిసిందే. బడులకు గైర్హాజరు కావడంతోపాటు ఒకరికి బదులుగా మరొకరు విధులు నిర్వహించుండా విద్యాశాఖ చర్యలు చేపడుతున్నది. రాష్ట్రంలో 26,040 ప్రభుత్వ పాఠశాలల్లో 21,50,626 మంది విద్యార్థులు చదువుతున్నారు. 1,07,259 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు డైట్ కాలేజీల్లోనూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానం (ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25) నుంచే డైట్ కాలేజీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందితోపాటు విద్యార్థులకు కూడా ఎఫ్ఆర్ఎస్‌ను అమలు చేస్తామని పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది.

టీజీ ఫుడ్స్ పనితీరుపై మంత్రి సీతక్క అసంతృప్తి

- సొంత నిర్ణయాలు తీసుకోవడం పై ఆగ్రహం
- నాసిరకం సరుకులు సప్లయ్ చేసే కాంట్రాక్టర్లకు సహకరిస్తే కఠిన చర్యలు
- ఒక టీమ్‌గా సమిష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం
- సచివాలయంలో టీజీ ఫుడ్స్‌పై మంత్రి సీతక్క సమీక్ష



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీజీ ఫుడ్స్ పనితీరుపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు సొంత నిర్ణయాలతో ముందుకెళ్లడాన్ని తప్పుబట్టారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక టీమ్‌గా సమిష్టి నిర్ణయాలతో ముందుకెళ్లాలని ఆదేశించారు. గురువారం హైదరాబాద్ లోని సచివాలయంలో టీజీ ఫుడ్స్‌పై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అందులో టీజీ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఎంఎ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, టీజీ ఫుడ్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నా.. తీరు మార్చుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాఅధికారులంతా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. కారుణ్య నియామకాలు, పదోన్నతు ల్లో నిబంధనలను ఉల్లంఘించడం సీరియస్ అయ్యారు. నాణ్యత లేని, శుభ్రత లేని సరుకులు సప్లై చేసిన కాంట్రాక్టర్లకు నోటీసువ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు సరఫరా చేసే బాలామృతం తయారుచేస్తున్న టీజీ ఫుడ్స్‌పై ఎంతో బాధ్యత ఉందని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలనీ, తప్పులు దొర్లితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భువనగిరి లో బాలామృతం దారి మళ్లింపు ఘటనపై విచారణకు ఆదేశించారు. బాధ్యులను గుర్తించి విధుల నుంచి తొలగించాలన్నారు. లక్షల మంది చిన్నారుల భవితవ్యంతో కూడుకున్న అంశమనీ, బాధ్యతతో విధులు నిర్వహించకుంటే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని హెచ్చరించారు

బిజినెస్

ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

- కేంద్రానికి రూ.62వేల కోట్ల డివిడెండ్
- మొండి బాకీలు 3.12 శాతానికి తగ్గుదల
- పెరిగిన నికర లాభాలు
- ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మొండి బాకీల నియంత్రణలో మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్ (పీఎస్బీ)ల స్థూల నిరర్థక ఆస్తులు 3.12 శాతానికి దిగివచ్చాయని పేర్కొంది. 2018 మార్చి నాటికి జీఎన్‌పీఏ ఏకంగా 14.98 శాతంగా ఉందని వెల్లడించింది. ఎన్‌పిఎల గుర్తింపు, రీక్యాపిటలైజేషన్, రిజల్యూషన్, సంస్కరణలు తదితర కీలకమైన నాలుగు ప్రభుత్వ చర్యల వల్ల ఎన్‌పీఏలు తగ్గాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. ఎన్‌పీఏల పరిష్కారానికి 2015 నుంచి చేపట్టిన సంస్కరణలు బ్యాంక్‌ల పారుబకాయిల తగ్గుదలకు దోహదం చేశాయని పేర్కొంది. మరోవైపు బ్యాంక్‌ల మూలధన నిష్పత్తి 393 బేసిస్ పాయింట్లు పెరిగి 15.43 శాతానికి పెరిగింది. ఇది 2015 మార్చి నాటికి 11.45 శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పీఎస్‌బీలు రూ.1.41 లక్షల కోట్ల నికర లాభాలు సాధించాయి. ఇంతక్రితం 2022-23లో రూ.1. 05 లక్షల కోట్ల లాభాలను నమోదు చేశాయి. 2024-25 ప్రథమార్థంలో రూ.0.86 లక్షల కోట్ల నికర లాభాలు ప్రకటించాయి. గడిచిన మూడు సంవత్సరాల్లో పీఎస్‌బీలు రూ.61,964 కోట్ల డివిడెండ్‌ను అందించాయి.

"దేశంలోని ప్రతీ మూలకు ఆర్థిక సాధికారతను చేర్చడానికి పీఎస్‌బీలు తమ దృష్టిని కొనసాగిస్తున్నాయి. వాటి మూలధన సామర్థ్యం మెరుగుపడింది. మొండి బాకీలు తగ్గడంతో.. ఆస్తులు మెరుగుపడు తున్నాయి. ప్రభుత్వం పైనా ఆధారపడకుండా మార్కెట్ల నుంచి మూల ధనాన్ని సమకూర్చుకుంటున్నాయి." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడిం చింది. దేశంలో 54 కోట్ల జన్ ధన్ యోజన ఖాతాలు తెరువబడ్డాయని.. అదే విధంగా 52 కోట్ల సెక్యూరిటీ రహిత రుణాలను జారీ చేశామన్నారు. పీఎం ముద్ర, స్టాండ్ అప్ ఇండియా, పీఎం స్వనిధి, పీఎం విశ్వకర్మ పథకాల్లో అధిక రుణాలు జారీ చేశామన్నారు. దేశంలోని వాణిజ్య బ్యాంక్‌ల్లో 2014 నాటికి రూ.61 లక్షల కోట్లుగా ఉన్న రుణాల జారీ.. 2024 మార్చి ముగింపు నాటికి రూ.175 లక్షల కోట్లకు చేరింది. 2014 నాటికి దేశంలో 1,17,990 బ్యాంక్ శాఖలు ఉండగా.. 2024 సెప్టెంబర్ నాటికి 1,60,501 శాఖలకు పెరిగాయి. ఇందులో 1,00,686 శాఖలు గ్రామీణ, చిన్న పట్టణాల్లో ఉన్నాయి.

ఎలన్ మస్క్ సంపదకు ట్రంప్ కార్డ్

- రెండేండ్లలోనే రెట్టింపు వృద్ధి



వాషింగ్టన్ : టెస్లా అధినేత ఎలన్ మస్క్ సంపద ఆయన స్పెస్ ఎక్స్ కంపెనీ రాకెట్ల కంటే వేగంగా దూసుకుపోతోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందిన తర్వాత హద్దులు లేకుండా ఎగిసింది. గడిచిన రెండేండ్లలోనే రెట్టింపు అయ్యింది. వ్యక్తిగత సంపద పరంగా మస్క్ ఏకంగా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.33 లక్షల కోట్లు. తన స్పేస్‌ఎక్స్‌లోని అంతర్గత వాటా విక్రయంతో మస్క్ సంపద దాదాపు 50 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకు ఎవరూ కూడా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన దాఖలాలు లేవు. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. కాగా.. ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు మస్క్ మద్దతునివ్వడంతో ఆ తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 65 శాతం పెరగడం విశేషం.

పీఎంఎవై కింద తక్షణ రుణాలు

- ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ వెల్లడి

నవతెలంగాణ- హైదరాబాద్

ప్రధాన్ మంత్రి ఆవాస్‌యోజన- అర్బన్ 2.0 ద్వారా హైదరాబాద్‌లో గృహ రుణాలను మరింత సులభంగా అందించనున్నట్లు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ ఎండీ, సీఈఓ రిషి ఆనంద్ తెలిపారు. పీఎంఎవై-యూ 2.0పై అవగాహన పెంపొందించడానికి డిసెంబర్ 12 నుంచి 15 మధ్య తమ శాఖ కార్యాలయాల్లో తక్షణ మంజూరు క్యాంప్‌ను ఏర్పాటు చేస్తోన్నట్టు పేర్కొన్నారు. దీన్ని హైదరాబాద్ సహా మహబూబ్‌నగర్, వనపర్తి, షాద్‌నగర్‌ల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. సొంత ఇంటి కొనుగోలు కలను సహకారం చేయడంలో సహయపడుతామన్నారు. పీఎంఎవై కింద రూ.1.80 లక్షలు వరకు సబ్సిడీని పొందవచ్చన్నారు.



వీఎం హోమ్స్‌లో ఆటల పోటీలు

నవతెలంగాణ-ఎల్బీనగర్

సరూర్‌నగర్‌లోని వీఎం హోమ్స్ స్కూల్‌లో సీఎం కప్ సరూర్ నగర్ మండల్ సెలక్షన్ ఆటల పోటీలను గురువారం నిర్వహించారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ ఆటల పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో సరూర్‌నగర్ మండల విద్యాధికారి బుసు నాయక్, ఉపాధ్యాయులు ఉమాదేవి, భాస్కర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాంచందర్, రాఘవ రెడ్డి, విజయసాగర్ పాల్గొన్నారు.



నాగోల్‌లోని కాత్యాయిని గార్డెన్ (గౌడ్ సంఘం)లో గురుస్వామి రాజు నిర్వహణలో పల్లె మహేష్ గౌడ్ (గురు స్వామి) ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి నరేందర్ రెడ్డి, సుమారు 2000 మంది స్వాములు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-హస్తినాపురం

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని షిరిడి సాయి నగర్‌కు చెందిన ఉమా గౌరి శంకర్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 1.5 లక్షల ఎల్‌ఓసీ చెక్కు మంజూరైంది. ఈ మేరకు గురువారం ఆ చెక్కును ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లబ్దిదారుని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతుందన్నారు. అర్హులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు.



ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ క్యాన్సర్‌తో మృతి



డాక్టర్ హిప్పో్ పద్మా కమలాకర్, జి.కృష్ణవేణి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ సర్వైకల్ క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నదని నవభారత, వనితా భారత్ లయన్స్ క్లబ్స్ అధ్యక్షులు డా.హిప్పో్ పద్మా కమలాకర్, జి.కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు. "మహిళల ఆరోగ్యం సురక్షితమైతే సమాజం బలంగా ఉంటుంది" అన్న దృక్పథంతో నవభారత లయన్స్ క్లబ్, వనితా భారత్ లయన్స్ క్లబ్, క్యాపిటల్ క్లబ్ ఆధ్వర్యంలో అంబర్‌పేట్‌లో సయోధ్య షెల్టర్ హోమ్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం సయోధ్య వ్యవస్థాపకురాలు మృదుల, కోఆర్డినేటర్స్ స్వప్న, వరలక్ష్మి, భారతి, పార్వతి, సుమాలు, డి.రమాదేవి, ప్రశాంత్ పర్యవేక్షణలో జరిగింది. ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహనతో ఆత్మవిశ్వాసం పెరుగుతుం దన్నారు. మహిళల్లో క్యాన్సర్ వేగంగా విస్తరిస్తూ ఆరోగ్య సమస్యగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ వ్యాధి శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, మానసిక స్థితి మీద కూడా తీవ్రమైన ప్రభావం చూపిస్తుందన్నారు. క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన ఒత్తిడి, భయం, ఆర్థిక భారాలు మహిళల మానసిక ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తున్నాయన్నారు. భారతదేశంలో ప్రతి 4 నిమిషాలకు ఒక మహిళకు బ్రెస్ట్ క్యాన్సర్ గుర్తించబడుతోంద న్నారు. సగటున రోజుకు సుమారు 1200-1300 కొత్త కేసులు దేశ వ్యాప్తంగా నమోదవుతున్నాయన్నారు. గ్లోబల్‌గా, ప్రపంచ వ్యాప్తంగా గంటకు సుమారు 900-1000 కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆహారపు అలవాట్లు, జీవనశైలి వ్యాయామం లేకపోవడం, అధిక ఒత్తిడి, పొగ తాగడం, ఆల్కహాల్ సేవించడం వల్ల క్యాన్సర్ వస్తుందని తెలిపారు. రోగికి చికిత్స సమయంలో మానసిక అండదండలు అందించాలన్నారు. రోగి పోరాడే ఆత్మబలాన్ని పెంచాలని తెలిపారు. వనితా భారత్ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు జి.కృష్ణవేణి మాట్లాడుతూ.. మహిళలు రెగ్యులర్ స్క్రీనింగ్‌కు దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ కేసులు ఎక్కువ అవుతున్నాయన్నారు. వైద్య అవగాహన, రెగ్యులర్ స్క్రీనింగ్, జీవనశైలిలో మార్పులపై ఇంకా ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే హెల్త్ క్యాంపులు, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌లను స్లం ఏరియాలో ఎక్కువగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు 80 మంది మహిళలు వచ్చి టెస్టులు చేయించుకొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. చక్కటి సేవ అందించిన డాక్టర్స్ దేవి రాణి, ముషారఫ్, నర్సులను ఘనంగా సన్మానించారు.



ఉపాధ్యాయులు అర్జున్ రెడ్డి పదవీ విరమణ



నవతెలంగాణ-ఎల్బీనగర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంపాపేట్‌లో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు కుకుడాల అర్జున్ రెడ్డి పదవీ విరమణ సన్మాన సభను గురువారం శుభం ఫంక్షన్ హాల్ కర్మన్ఘాట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ మండల అధ్యక్షులు రామావత్ తావురియా నాయక్, ప్రధాన కార్యదర్శి రాజులు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి విద్యనందించారని కొనియాడారు. కే. అర్జున్ రెడ్డి రంగారెడ్డి జిల్లా టీఎస్‌యూటీఎఫ్ మాజీ అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, వివిధ హోదాలలో టీఎస్‌యూటీఎఫ్‌లో పనిచేస్తూ.. ఉపాధ్యాయుల సమస్యలు, విద్యార్థుల విద్యాభివృద్ధిపైన ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. తన 41 సంవత్సరాల సర్వీసులో ఎన్నో కార్యక్రమాలలో ఎందరో విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తుచేశారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలలో పాలుపంచుకున్నారని పేర్కొన్నారు. కార్యదీక్ష, పట్టుదల ఉపాధ్యాయులలో స్ఫూర్తి నింపారని, సంఘానికి ఎనలేని కృషిచేసి సంఘం యొక్క అభివృద్ధికి తోడ్పడ్డారని మండల అధ్యక్షులు తావూరియా నాయక్ తన ఉపన్యాసంలో ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయులు అర్జున్ రెడ్డి అంకిత భావన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, జిల్లా అధ్యక్షులు కే. గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా ప్రతినిధులు జగన్నాథం కిషన్ చౌహాన్, శంకర్ నాయక్, కల్లెస్ సత్యనారాయణ, సత్యం, మల్లేష్ జంగయ్య, నాగేంద్రం వెంకటయ్య, శ్యామల, కల్పన తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం అధ్యక్షుడిగా కడారి పెద్దయ్య



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామంలో కడారి పెద్దయ్య కురుమ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కిష్టగోని సదానందం కురుమ, ఇక్కే సత్యనారాయణ కురుమల గురువారం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కడారి పెద్దయ్య కురుమ, ఉపాధ్యక్షులుగా గుండ్ల కొమరయ్య కురుమ, అచ్చిన మల్లేష్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి శ్రీనివాస్ కురుమ, సహాయ కార్యదర్శిలుగా మేకల శ్రీశైలం కురుమ, మేకల శ్రీనివాస్ కురుమ, సలహాదారులుగా మేకల బాబు కురుమ, మద్నూరి రాజు కురుమ, మేకల శ్రీనివాస్ కురుమ, మద్నూరి వెంకటేష్ కురుమ, గుండ్ల శ్రీశైలం కురుమ, కార్యవర్గ సభ్యులుగా మేకల శ్రీనివాస్ కురుమ, వస్పరి శ్రీశైలం కురుమ, మదునూరి శ్రీనివాస్ కురుమ, మేకల బాబు కురుమలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కడారి పెద్దయ్య కురుమ మాట్లాడుతూ కురుమ సంఘం కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న కురుమ సంఘం కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

అదే విధంగా గుర్రంగూడ గ్రామ కురుమ సంఘం అధ్యక్షులుగా అర్ల శ్రీనివాస్ కురుమ..మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడ గ్రామంలో కురుమ సంఘం నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు కిష్టమోని సదానందం కురుమ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దాల దశరథ కురుమలు హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్ల శ్రీనివాస్ కురుమ, ఉపాధ్యక్షులుగా ఇమ్మిడి బాబు కురుమ, దడిగే నరసింహ కురుమ, ప్రధాన కార్యదర్శిగా కాటి కుమార్ కురుమ, సహాయ కార్యదర్శులుగా గొరిగ సత్యనారాయణ కురుమ, రావుల భాస్కర్ కురుమ, కోశాధికారిగా ఇమ్మిడి మల్లేష్ కురుమ, సలహాదారులుగా అర్ల నరసింహ కురుమ, రావుల పొచ్చయ్య కురుమ, అర్ల శంకర్ కురుమ, జీ.యాదప్ప కురుమ, అర్ల కొమరయ్య కురుమ, దడిగే రమేష్ కురుమ, దడిగే సత్యనారాయణ కురుమ, గొరిగే మల్లేష్ కురుమ, ప్రభాకర్ కురుమ, కార్యవర్గ సభ్యులుగా గొరిగె జంగయ్య కురుమ, దడిగే నాగేష్ కురుమ,రావుల శ్రీకాంత్ కురుమ, గొరిగే నాగేష్ కురుమ, అర్ల కృష్ణ కురుమలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అర్ల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ కురుమ సంఘం కుటుంబాల అభివృద్ధి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కల్లుగీత కార్మిక సమస్యలు పరిష్కరించాలి

డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-హయత్‌నగర్

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీత కార్మికుల బహిరంగ సభలో కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 7కోట్ల 90లక్షల రుపాయలను ఎక్స్ గ్రేసియాను విడుదల చేస్తానని చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. కల్లు గీత కార్మికులకు సేఫ్టీ కిట్టులు, రూ.10వేలు మాత్రమే పంపిణీ చేశారన్నారు. నెక్లెస్ రోడ్‌లోని నీరా కేఫ్, నందనంలోని నీరా ప్రాజెక్టును స్వాధీనం చేసుకొని వాటిని టాడి కార్పొరేషన్ ద్వారా నిధులను కేటాయించాలన్నారు. కల్లు గీతా కార్మికులకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, దానికి సభ్యులను నియమించి కార్పొరేషన్ ద్వారా గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీని తద్వారా గీతా కార్మికుల ఉపాధి మెరుగుపరుస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సొసైటీలను పునరుద్ధరించాలని, టాడి టాపర్లకు ద్విచక్రవాహనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల అంజయ్య, మల్లేబోయిన రమేష్ గౌడ్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

'5వ' జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



ఎంఎల్‌పీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సంతోష్

నవతెలంగాణ-హయత్‌నగర్

టీయూసీఐ జాతీయ 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఎంఎల్‌పీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సంతోష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మహాసభల కరపత్రాలను మన్సూరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రయోజనాలను కాలరాస్తుందని మండిపడ్డారు. ఉపసంహరణాలు, వేతనాల కోతలు, పని భారం పెంపు, పని గంటల పెంపు, లాకౌట్ లు, కాంట్రాక్ట్ కరణ, ధరల పెరుగుదల మొదలైనవి అని వివరించారు. దేశంలో 44 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడుల వంటి క్రూరమైన కార్మిక వ్యతిరేక చట్టాలు అమలు చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక ఐక్యతతో హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని.. అందులో భాగంగానే ఈ నెల 13, 14 ,15వ తేదీలలో జరగబోవు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు ఆర్ శ్రీనివాస్, నాగరాజ్, రవీందర్, శేఖర్, వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను నగదు రూపంలో చెల్లించాలి

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయాదవ్, ఖాదర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

1. పెండింగ్‌లో ఉన్న నాలుగు (4)డీఏ లను వెంటనే విడుదల చేస్తూ సదరు బకాయిలను నగదు రూపంలో చెల్లించాలి.

2 . ప్రభుత్వం, ఉద్యోగుల పెన్షనర్ల సమన్వయ సహకారంతో అనగా కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తిలో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇ.హెచ్.ఎస్)ను వెంటనే అమలు పరచాలి. అదేవిధంగా ట్రస్ట్ లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం కల్పించాలి.

3. రాష్ట్రంలో సీపీఎస్, యూపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఓపీఎస్‌ను పునరుద్ధరణ చేయాలి.

4 . తెలంగాణ రెండవ పీఆర్సీ రిపోర్ట్‌ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

5 . పెండింగ్ బిల్లులు అనగా జీపీఎఫ్, మెడికల్ బిల్లులు, అన్నీ రకాల ఏరియర్స్ వెంటనే చెల్లించాలి.

6. జిల్లా స్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఆఫీసర్స్ కమిటీ పునరుద్ధరించాలి

7. కొత్త జిల్లాలు మాత్రమే ఏర్పాటు చేసి అందుకు సరిపడ ఉద్యోగులను నియమించకుండా హైదరాబాద్‌లో ఉన్న ఉద్యోగులను వేరే జిల్లాలకు బైఫర్గేషన్లో పంపడం వలన హైదరాబాద్‌లో జిల్లా కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగులకు పని భారం పెరిగినందున వెంటనే నూతన నియామకాలు చేపట్టాలి.

8. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫోర్త్ ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా హైదరాబాద్ జిల్లాలో పని చేస్తున్న అధికారులకు మరింత మెరుగైన నైపుణ్యం పెంపొందించుటకు ఇతర దేశాలకు పంపించే ఏర్పాటు చేయాలి.

9. టీజీఓ హైదరాబాద్ జిల్లా శాఖ సంఘ భవనం నిర్మించుకొనడానికి1000 గజాలకు తక్కువ కాకుండా హైదరాబాద్ జిల్లా పరిధిలో స్థలం కేటాయించాలి.



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ శాఖ కార్యవర్గ సమావేశం గురువారం సాయత్రం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బిల్డింగ్ మీటింగ్ హాల్ రెండో అంతస్తులో అధక్షులు ఎం బి కృష్ణ యాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రారంభించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీజీఓ రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, ఏ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై పలు ముఖ్యమైన అంశాల పై విస్తృతమైన చర్చ జరిగింది. తదనంతర సమావేశంలో ఉద్యోగుల సంబంధించిన పలు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు

ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా శాఖ డైరీ, క్యాలెండర్‌లను డిసెంబర్ 31 లోపే సీఎం రేవంత్‌రెడ్డిచే ఆవిష్కరించజేయాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ కోరారు. పై తీర్మానాలను కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యవర్గ సమావేశంలో కేంద్ర సంఘ కోశాధికారి శ్రీ ఎం ఉపేందర్ రెడ్డి, మహిళా ప్రతినిధి దీపా రెడ్డి, టీజీఓ హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షులు జి. ఆశన్న, ట్రెజరర్ మడుగూరి వెంకట రమణ, వైస్ ప్రెసిడెంట్స్ డా ఎన్ సురేందర్, అలువాల రాజేందర్, ఎంజుల రెడ్డి, జాయింట్ సెక్రెటరీస్ మహమ్మద్ గౌస్, వి. శ్రీరామ, డా సునీత జోషి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జె పూనమ్, పబ్లిసిటీ సెక్రెటరీ మంచాల రవీందర్, ఆఫీసు సెక్రెటరీ డి గోపాల కృష్ణ, కల్చరల్ సెక్రెటరీ డా కె రమేశ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీ డా ఎం సందీప్ కుమార్, ఎక్సిక్యూటివ్ కమిటీ మెంబర్స్ జూపల్లి నరసింహ రావ్, జి శ్రావణ్ కుమార్ రెడ్డి, జి పావని, బి శ్రావణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

14,15న జిల్లా మహాసభలు : నాయక్



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, రంగారెడ్డి జిల్లా, జిల్లా 6వ మహాసభలు డిసెంబర్ 14 , 15 న షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు సరూర్ నగర్ మండల యూటీఎఫ్ అధ్యక్షులు రామావత్ తావురియా నాయక్ తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా మహాసభల వాల్ పోస్టర్లను సరూర్ నగర్ శుభం కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ప్రొఫెసర్ నాగేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావా రవి, జిల్లా అధ్యక్షులు కె.గోపాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా ప్రతినిధులు హాజరవుతున్నట్టు తెలిపారు. జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్ట పరచడానికి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. పేద పిల్లల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, పేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్య వ్యవస్థను పటిష్టం చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన విద్య ను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలకు సరూర్ నగర్ మండలం నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు తావూరియా నాయక్ , ప్రధాన కార్యదర్శి రాజు కోరారు.

షైన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు పట్టాల పంపిణీ

నవాతెలంగాణ-తుర్కయంజాల్

షైన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి మహిళలకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ ధాతృత్వంతో భారత్ కేర్స్ భాగస్వామ్యంతో 80మంది మహిళలకు ఉచిత శిక్షణను అందించింది. చిన్నతరహా పరిశ్రమలు నిర్వహిస్తున్న మహిళలకు ఎంట్రపెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, ఫైనాన్షియల్ లిటరసీ, డిజిటల్ లిటరసీ అంశాలలో 9రోజుల పాటు శిక్షణను అందించారు. అలాగే మరో 63మంది మహిళలకు ఆరు రోజుల పాటు బిజినెస్ ప్లాన్ తయారీపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు గురువారం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ కార్పొరేటర్ షైపుద్దీన్, డా.తరుణ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా భారత్ కేర్స్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సందీప్ మాట్లాడుతూ ఎంపికైన 42మంది మహిళలకు త్వరలో మెటీరియల్ సపోర్ట్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షైన్ ఎన్జీవో సంస్థ ప్రతినిధి అమ్మ నజీమా ఫాతిమా, సీఈవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్



నవతెలంగాణ-నేరేడుమెట్

మల్కాజిగిరి మండలంలోని ప్రజా సమస్యలను వెలికి తీసి, సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్ అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రగతి నగర్‌లోని సుందరయ్య హాల్‌లో పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడో మహాసభలను నిర్వహించారు. సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న గుంటి లక్ష్మణ్‌ను మూడో మహాసభలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా ప్రజా పాలనలో సాధించిన విజయాలపై, విజయోత్సవ సభలను నిర్వహిస్తున్నదని తెలిపారు. కానీ నేటికీ ఇంకా అనేక సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయలేదన్నారు. హామీలను అమలు చేయకుంటే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విస్తృత పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి టి.రఘునాథ్ స్వామి

నవతెలంగాన-సీటీబ్యూరో

కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో హెూనోరారియం, కాంట్రాక్ట్ పద్ధతిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ -03, అసిస్టెంట్ ప్రొఫెసర్-18, ట్యూటర్-04, సీనియర్ రెసిడెంట్ 14 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ శాఖాధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు, వాకిన్ ఇంటర్వ్యూకి హాజరై, తమ విద్యా సంబంధమైన కమ్యూనిటీ పత్రాలు-డాక్యుమెంట్లు, రెండు సెట్లు జిరాక్స్ కాపీలను తీసుకుని రాబోవటు ఇంటర్వ్యూలో పాల్గొనాలని తెలిపారు. మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది అని, మరిన్ని వివరాలకు జిల్లా అధికారిక వెబ్ సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in సందర్శించవచ్చు అని తెలిపారు. ఈ నెల 13 న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ లోని డీఎం హెచ్ ఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

ప్రతిభను వెలికితీయడమే సీఎం కప్ ఉద్దేశం



- మేడ్చల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శంకర్ కుమార్

నవతెలంగాణ-శామిర్‌పేట

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్ ఉద్దేశం అని మేడ్చల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శంకర్ కుమార్ అన్నారు. గురువారం శామిర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామ పరిధిలోని జైన్ హెరిటేజ్ కేంబ్రిడ్జ్ స్కూల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శంకర్ కుమార్ ముఖ్యతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో గెలిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి మమతా బాయి, తహసీల్దార్ యాదగిరి రెడ్డి, ఎంఈఓ వసంత కుమారి, శామిర్‌పేట సీఐ శ్రీనాథ్, ఎంపీఓ వినూత్న, జైన్ హెరిటేజ్ కేంబ్రిడ్జి స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి భట్టాచార్య, ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్లు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

నవతెలంగాణ - జవహర్‌నగర్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని, పల్లె స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడా స్ఫూర్తి ఉప్పొంగాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు అందరూ ఎదగాలని పిలుపునిచ్చారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి ప్రారంభించిన చీఫ్ మినిస్టర్ కప్ కార్యక్రమాన్ని బాలాజీ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సరదాగా పిల్లలతో ఆటలు ఆడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడా నైపుణ్యం ఉంటే విద్యార్థులు ఉన్నత స్థానాల్లోకి వెళ్తారని, క్రీడలే దేశానికి పట్టుకొమ్మలని, క్రీడాభివృద్దే దేశ అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎమ్మార్వో సుచరిత, సబ్ ఇన్‌స్పెక్టర్ రామ్ నాయక్, హెచ్‌ఎం నర్సింహాగౌడ్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బడి సముదాయంలో షెట్టర్ నిర్మాణాలు ఆపండి

- బోడుప్పల్ మేయర్‌కు ఏఐఎస్‌ఎఫ్ నాయకుల వినతి

నవతెలంగాణ-బోడుప్పల్



బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యా జ్యోతి పాఠశాల సముదాయంలో చేపడుతున్న దుకాణం సముదాయాల నిర్మాణాలను నిలిపేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్ మాట్లాడుతూ విద్యాజ్యోతి పాఠశాలలో నూతనంగా దుకాణం సముదాయాలు నిర్మాణం చేపడుతుండడంతో అందులో చదివే విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతాయన్నారు. పాఠశాలలో గ్రౌండ్ సౌకర్యం కోల్పోతారని తెలి పారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ..విద్యార్థులకు అసౌకర్యంగా నిర్మా ణం అవుతున్న దుకాణం సముదాయాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు కొత్త కిషోర్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ పాల్గొన్నారు.

కాప్రా ప్రెస్ క్లబ్‌కు వాటర్ ఫిల్టర్ అందజేత



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్ రావు నగర్, లయన్ దివంగత పజ్జూరి మణిపాల్ రెడ్డి 58వ జయంతి సందర్భంగా వారి సతీమణి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే ఉచ్చిడి మోహన్ రెడ్డిలు గురువారం కాప్రా ప్రెస్‌క్లబ్ కు రూ.12 వేలు విలువ చేసే వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపాల్‌రెడ్డి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు చిరస్మరణీయమన్నారు. గతంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మణిపాల్‌రెడ్డి స్మారకార్థం అదనపు గది నిర్మాణం చేపట్టమని తెలిపారు. ఆశయ సాధన కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్‌రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు మోహన్, కే. సహదేవ చారి, ఏ.భాస్కర్ రెడ్డి, గడ్డమీది బాలరాజు గౌడ్, లక్కిడి బాల్ రెడ్డి, చుక్క రమేష్, లయన్ వంజరి ప్రవీణ్ కరిపే, మల్కా రమాదేవి, రూపాసుధాకర్ రెడ్డి, సురేందర్, నరసింహ, నాగేశ్వర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సింగం రాజు తదితులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-కాప్రా



కాప్రా పరిధిలోని శ్రీ శివ సాయి నగర్ కాలనీ, జమ్మిగడ్డ కాలనీలలో సమస్యలు పరిష్కరించాలని ఏఎస్‌రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డిని ఆయా కాలనీ అధ్యక్షులు జానకీరాములు, కమిటీ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చారు. తక్షణమే కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో..
హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

- ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఫుట్ పాత్‌ల కూల్చివేత
- నిబంధనలు పాటించట్లేదని విమర్శలు
- మున్సిపల్ అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని ప్రధాన మార్కెట్ దారిలో అక్రమ నిర్మాణాలంటూ మున్సిపల్ అధికారులు ఫుట్ పాత్‌లను కూల్చివేస్తున్న తరుణంలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా కూల్చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాధితులు మీడియాతో మాట్లాడుతూ..ఫుట్‌పాతులు కూల్చొదని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కూల్చివేతలు చేయడం ఏమేరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. విధి విధానాలు పాటించకుండా అక్రమ నిర్మాణాలంటూ ఫుట్ పాత్‌ను కూల్చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్ గ్రామ పంచాయతీగా ఉన్నపుడు సంబంధిత భూ యజమానులు సొంత స్థలంలోనే నిర్మాణం చేసుకున్నారని తెలిపారు. అంతేకాకుండా రోడ్డుకు సుమారు ఐదు ఫీట్ల స్థలాన్ని వదిలి నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. మున్సిపల్ అధికారులు వితండవాదంతో పోలీసులను రంగంలోకి దింపి అక్రమ నిర్మాణలంటూ ఫుట్ పాత్‌లను తొలగించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సైతం రోడ్డు వెడల్పు పేరుతో ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను కూల్చేందుకు ముందుకు రాగా అప్పటి సర్పంచ్‌కి వ్యతిరేకంగా హైకోర్టులో 19906/2003 బాధితులు రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కాగా హైకోర్టు బాధితులకు న్యాయం జరిగేలా నష్ట పరిహారాన్ని చెల్లించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ రోడ్డు వెడల్పులో బాధితులకు ఎవరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందలేదని బాధితుల్లో ఒకరైన వై.విశ్వనాథ్ హైకోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్‌ను పొందారు. అప్పటి హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ప్రస్తుతం మున్సిపల్ అధికారులకు హైకోర్టు ఆదేశాలను వివరించినప్పటికీ ఇవేమీ పట్టనట్టుగా మున్సిపల్ అధికారులు పోలీసుల బందోబస్తుతో ఫుట్ పాత్‌లను తొలగించేశారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో జీప్లస్ టూ అనుమతులు పొంది అదనపు అంతస్తులు నిర్మిస్తున్న వారి జోలికి వెళ్ళని మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారులపై వారి ప్రతాపం చూపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బడా బాబుల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి చిరు వ్యాపారులపై ప్రతాపం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర అత్యున్నతమైన న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన ఆదేశాలే అమలు కాకపోతే మున్సిపల్ యంత్రాంగం..ప్రజలకు ప్రభుత్వానికి శాసన వ్యవస్థకు ఏం చెప్పాలనుకుంటున్నారని బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ జోక్యం చేసుకొని సమగ్రమైన విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బోడుప్పల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



- కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం కార్పొరేషన్ పరిధిలోని ఆరో డివిజన్‌లో రూ.37 లక్షల నిధులతో, మూడో డివిజన్‌లో రూ.89.50 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. గతంలో ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూపాయి కూడా తీసుకురాలేదని, కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల కింద రూ.10 కోట్లు కేటాయించారని అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుల సుందరీకరణ కోసం ఇప్పటికే హెచ్‌ఎండీఏ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించారని, త్వరలోనే అన్ని పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కోఆప్షన్ మెంబర్ బ్రహ్మయ్య గౌడ్ ,కంటెస్టెడ్ కార్పొరేటర్ కుర్రి శంకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ జమల్పూర్ నవీన్ కుమార్ గురుస్వామిని మహా పడి పూజ సందర్భంగా సన్మానిస్తున్న కార్పొరేటర్ శారదా మనోధర్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు దొంతగాని కోటేష్ గౌడ్.
-నవతెలంగాణ,జవహర్ నగర్

బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్‌లో భారతీయ సంస్కృతి వైభవం





నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే వైవిధ్యమైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా భారతదేశ చరిత్రలోని అద్భుతమైన మహనీయులను స్మరించుకుంటూ, మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను తదుపరి తరాలకు అందించాలనే ఉద్దేశంతో "భారతీయం" పేరుతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్కాజిగిరి మండల విద్యా అధికారి జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో డీఎమ్ఈఓ రవీందర్‌రాజు, హెచ్‌ఎం సంధ్యారాణి, బాలుర స్కూల్ హెచ్‌ఎం సరస్వతీ ఉన్నారు.

సీనియర్ ఆర్మీ అధికారులకు ప్రత్యేక మేనేజ్‌మెంట్ సెషన్



నవతెలంగాన-సీటీబ్యూరో

మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్, లీడర్‌షిప్ అంశాల్లో ప్రఖ్యాతి గాంచిన 'ద హైదరాబాద్ మేనేజ్ మెంట్ అసోసియేషన్' (హెచ్‌ఎంఏ).. సీనియర్ ఆర్మీ అధికారుల కోసం ప్రత్యేకంగా ఒక సెషన్ నిర్వహించింది. బేగంపేటలోని హెూటల్ ప్లాజాలో ప్రఖ్యాత కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ (సీడీఎం)కు చెందిన సీనియర్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. హెచ్‌ఎంఏ, సీడీఎంల మధ్య రెండు దశాబ్దాలకు పైగా ఉన్న అనుబంధంతో విజ్ఞానాన్ని పంచుకోవడం, నాయకత్వ స్థానాల్లో మరింత ఉన్నతి సాధించడం కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎంఏ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ "మీరు మీ ధైర్య సాహసాలతో మమ్మల్ని ప్రేరేపించారు. మీ నిస్వార్థంతో మమ్మల్ని రక్షించారు. సాయుధ దళాలలో నిర్వహణ విద్య పరిశోధనకు ప్రత్యేకంగా అంకితమైన భారతదేశపు మొదటి సంస్థ సీడీఎం, సైనిక కార్యకలాపాలను పౌరనిర్వహణ సూత్రాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని తెలిపారు. కల్నల్ ఎస్.కె.శర్మ మాట్లాడుతూ "ఈ కళాశాల అభ్యసన, ఆవిష్కరణలకు దిక్సూచిగా నిలుస్తుంది. నిర్వహణ పద్ధతుల ఏకీకరణ ద్వారా నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది" అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన తర్వాత ఆంత్రప్రెన్యూర్ షిప్‌ను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో ఉత్పాదక రంగంలో ఉన్న అవకాశాలను అన్వేషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీఎం అధికారులు, హెచ్‌ఎంఏ సంయుక్త కార్యదర్శి శరత్ చంద్ర మారోజుతో కలిసి హెచ్ ఎంఏ న్యూస్ లెటర్ ను నవీన్ రెడ్డి ఆవిష్కరించారు.

సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్కు వద్ద పోచారం మున్సిపల్ లెవెల్‌లో జరిగిన సీఎం కప్పు విజేతలకు మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి బహుమతులు అందజేశారు. గురువారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్కు వద్ద ఉన్న ఆట స్థలంలో జరిగిన మున్సిపల్ లెవెల్ కబడ్డీ వాలీబాల్, కొక్కో, తదితర ఆటలలో గెలుపొందిన క్రీడాకారులను అభినందించి బహుమతులను అందజేశారు. కబడ్డీలో ప్రథమ బహుమతి చౌదరిగూడ, ద్వితీయ బహుమతి కొర్రెముల జట్లు సాధించారు. వాలీబాల్‌లో ప్రథమ బహుమతి పోచారం, ద్వితీయ బహుమతి కొర్రెముల జట్లు సాధించాయి. ఈ సందర్భంగా క్రీడాకారులకు, పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో చైర్మెన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి రెడ్డి, సూర్వి రవీందర్, మున్సిపల్ మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వాణి, పోచారం మాజీ ఉప సర్పంచ్ అఖిటీ బాల్‌రెడ్డి, పీఈటీలు తిరుమల్‌రెడ్డి, శివరాం, సునీత, మున్సిపల్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- దైవ నామస్మరణతోనే ప్రశాంతత
- మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్





నవతెలంగాణ - జవహర్ నగర్

దేవుడి నామస్మరణతోనే మనిషికి ముక్తి లభిస్తుందని, భగవంతుడి ధ్యానంతో మనిషి ప్రశాంతత పొందుతారని, ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురు స్వాములు బంగారం.. అంటూ కరిమళవాసుడు అయ్యప్ప స్వామిని కొలుస్తూ జవహర్ నగర్‌లో స్థానిక కేసీఆర్ కూరగాయల మార్కెట్‌లో బతుకమ్మ మైదానంలో కార్పొరేటర్ జమల్పూర్ నవీన్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ మహెూత్సవంలో గురువారం మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమం బొల్లారం అయ్యప్ప దేవస్థానం ప్రధాన అర్చకులు ప్రశాంత్ నంబూరి, హరిహరన్ గురుస్వామి, ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామివారి పడిపూజ మహెూత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషం గా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన బాలాజీ నగర్

అయ్యప్పస్వాములు స్వామివారిని భక్తి శ్రద్ధలతో కొలుస్తూ, జెడల రమేష్ భక్త బృందం చేసిన భజన గీతాలతో తీర్థ ప్రసాదాలు, నైవేద్యాలు సమర్పించారు. అభిషేకాలు, మంగళ హారతులు, పాటలు పాడుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శారదా మనోధర్ రెడ్డి, కూతాడి శ్రీకాంత్, అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

- పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ సునీత రాము యాదవ్





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ నగర్‌లో శ్రీరాములు యాదవ్ కన్యస్వామి, మల్లికార్జున యాదవ్ కన్య స్వామిల ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంను అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి మాలదారులను, ప్రజలను అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో దీవించి, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు వారిపై ఉండేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. శ్రీ శ్రీనివాస రావు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, అయ్యప్ప స్వాములు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు ఉచిత శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో వికలాంగులకు సంబంధించి కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15న ఆదివారం అంబర్‌పేట లోని మున్సిపాల్ గ్రౌండ్‌లో వికలాంగులకు సహాయ పరికరాలు ఉచితంగా పంపిణీ నిర్వహించడం జరుగుతుందని గౌతమ్‌రావు తెలిపారు. వికలాంగులు ఈ శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని గౌతమ్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ కొల్లి నాగేశ్వర్ రావు, కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, నేతలు అజయ్, కృష్ణ గౌడ్, శ్యాం రాజ్, చిట్టి శ్రీధర్, రమేష్ యాదవ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల పునర్నిర్మించిన అంబర్‌పేట బొడ్రాయి (నాభిశిల) దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించడానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని ఆహ్వానించిన దేవస్థానం సేవా సమితి ప్రతినిధులు రంగంపల్లి రాజు, కంచె చంద్రశేఖర్, ఎరుకల పూర్ణచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

- ట్రాన్స్‌పోర్టు కమిటీ జాతీయ కార్యదర్శి లక్ష్మయ్య



నవతెలంగాణ-ధూల్‌పేట్

రవాణా రంగం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని సీఐటీ యూ ట్రాన్స్‌పోర్ట్ కమిటీ జాతీయ కార్యదర్శి లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుజాత స్కూల్ ఆటో స్టాండ్ వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్ట్ రం గంలో పనిచేస్తున్న డ్రైవర్స్, ఆటో డ్రైవర్స్ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఆటో డ్రైవర్లందరూ తాము ఎదుర్కొంటు న్నటువంటి సమస్యలను పరిష్కరించుకోవటానికి కమిటీలు గా ఏర్పడి ప్రభుత్వముతో పోరాటం చేయా లని కార్మికు లకు పిలుపునిచ్చారు. ప్రధానంగా ఈ మధ్య కాలంలో ట్రాఫిక్ పోలీసుల ఫోటో చాలానాలు విపరీతం గా వస్తు న్నాయన్నారు. ప్రతి చిన్న పొరపాటు కూడా వేళల్లో చాలా నాలు విధించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా డ్రైవర్ల ను వేధింపులకు గురి చేస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడింద న్నారు. కొత్తగా వచ్చినటు వంటి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం పేరుతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఆహ్వానించదగిన విషయ మేన్నారు. మరో పక్క జీవనో పాధికి ఆధారమైన ఆటో డ్రైవర్ల ఆశ నిరాశగా తయారైందన్నారు. ఆటోరంగం మీద ఆధార పడి నివసించే వాళ్లకు ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నా యన్నా రు. ఇప్పటికే ఫైనాన్స్ లు అధిక వడ్డీలతోటి వాళ్లను ఇబ్బం ది పెడుతుండగా వాటికి తోడు ప్రభుత్వ విధానాలు, అట్లాగే ఓలా, ఉబర్, రాపిడో, లాంటి ప్రయివేట్ వాహనా లకు సంబంధించినటువంటి యాప్‌ల వల్ల వ్యాపారం తగ్గిందని ప్రయాణికులు తగ్గిపోయారని చెప్పారు. ఒకవేళ ప్రభుత్వం రవాణా రంగ కార్మికులను విస్మరించడం చేస్తే రవాణా రంగ కార్మికులందరూ చలో ఢిల్లీ, చలో పార్ల మెంటుతో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయటానికి సిద్ధపడుతు న్నారని హెచ్చరించారు. 2025 మార్చిలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కదం తొక్కుతారని అందుకు డ్రైవర్ల అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ట్రాన్స్‌పోర్టు రంగా రాష్ట్ర కమిటీ సభ్యులు కోట య్య, అబ్బాస్, డ్రైవర్స్ నాయకులు తదితరులున్నారు.

డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవాన్ని పండుగలా చేయాలి

- 14న విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులను ఆహ్వానించాలి
- వసతి గృహాల వార్డెన్లు, ప్రిన్సిపాల్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 14న సంక్షేమ వసతి గృహాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలు 40శాతం పెంపు ప్రారం భోత్సవ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం డైట్, కాస్మోటిక్ చార్జీల 40శాతం పెంపు ప్రారంభోత్స ఏర్పాట్లపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులు, ఆర్సీవోలతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రెసిడెన్షియల్ గురుకులాలు, హాస్టల్‌లలో 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జిల పెంపు ప్రారం భోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందనీ, జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పా టు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురు కులాలు, వసతి గృహాల లోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలసి భోజనం చేస్తారని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానాలను ప్రజాప్రతినిధులకు, విద్యార్థుల తల్లిదండ్రులక్ను పంపాలని ఆదేశించారు. ఈనెల 14న ప్రారంభోత్సవం ఉదయం 11.00 గంట ల నుంచి 12.00 గంటల వరకు వీఐపీలచే పాఠశాలల తనిఖీ, మధ్యా హ్నాం 12.00 నుంచి 12.30 గంటల వరకు విద్యార్థులతో ఇష్టగోష్టి, సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నాం 12.30 గంటల నుంచి 1.00 గంట వరకు కామన్ డైట్ బ్యానర్ ఆవిష్కరణ, హ్యాండ్ బుక్ విడుదల, ము ఖ్యఅతిథిగా ప్రసంగం, మధ్యాహ్నాం 1.00 గంటల నుంచి విద్యార్థు లు, వారి తల్లిదండ్రుల తో కలిసి భోజనం ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఏర్పాట్లు పండుగ వాతావరణంలాగా ఉండాలని ఆయన అధికారులను సూచించారు. ప్రారంభో త్సవ కార్యక్రమం రోజున వసతి గృహాల విద్యార్థులకు ఆదివారం మెనూ శనివారం చికెన్ కర్రీ , బగారా రైస్, మిల్ మేకర్ కుర్మా సాంబార్ అందించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ముకుందరెడ్డి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమాధికారులు ఆర్.కోటిజీ, జి ఆశన్న, ఇలియాజ్ అహ్మద్, ఆర్సీవోలు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజులుగా ఏరులైపారుతున్న మురుగునీరు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

గోషామహల్ నియోజకవర్గం బేగంబజార్ డివిజన్ కిషన్ గంజ్‌లో గత నెల రోజులుగా డ్రయినేజీ మురుగు నీరు ఏరులైపారుతుంది. కిషన్ గంజ్ తమిళనాడు బ్యాంక్ చౌరస్తాలో (ఇంటి నంబర్15-2-425) ఈ మార్గం గుండా డ్రయినేజీ నిండిపోయి ఓవర్ ఫ్లో అవుతుంది. దీనికి సమీపంలో పక్క నే పెద్ద గుంత ఏర్పడటంతో ఆ గుంట లో మురుగు నీరు చేరు తుంది. దీంతో ఆ మార్గం గుండా వెళ్ళే వాహనదారులు ఆ గుంతలో పడి గాయాలపాలవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు స్థానికులు ఫిర్యాదు చేసినా వాటర్ వర్క్స్ సీవరేజ్ అధికారులు పాటిం చుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వెరసి ఆ ప్రాంతం మురుగు నీటి దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతు న్నారు. సమాచారం తెలుసుకున్న గోషా మహల్ నియోజ కవర్గం సీపీఐ (ఎం) కన్వీనర్ పి.నాగేశ్వర్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. సంబంధిత అధికారు లు తక్షణమే స్పందించి నిండిపోయిన డ్రయినేజీ పైపులోని చెత్తను తొలగించి, మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలన్నారు. అదే క్రమంలో ప్రమాద కరంగా ఉన్న ఆ గుంతను పూడ్చాలని కోరారు. గత నెల రోజులు సమస్య ఉన్న అధికారులు స్పం దించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రజలకు ఈ అసౌకర్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు.

శ్రామిక బహుజన విప్లవోద్యమనేత కళ్ళెపు చంద్రన్న

- 5వ వర్ధంతి సభలో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

శ్రామిక బహుజన విప్లవోద్యమ నేత కళ్ళెపు చంద్రన్న అని పలు వురు వక్తలు తెలిపారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చంద్రన్న 5 వర్ధంతి సభ కె.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ రెక్కాడితే గాని డొక్కాడని జీవి తం నుండి వచ్చిన చంద్రన్న, రోజు కూలీగా 1964 లో రైల్వేలోని పార్శిల్ సర్వీసులో పని చేశాడని, ఆతర్వాత 1969 నుండి 1971 వరకు టెలి ఫోన్స్ శాఖలో కూలీగా చేశాడని, 1976లో జరిగిన ఇండ్ల స్థలాల పోరాట ంలో క్రియాశీలకంగా వ్యవహరించి, పట్టాలు సాధించారని తెలియజ శారు. 1978లో ఐడిపిఎల్ కంపెనీలో హెల్పర్‌గా చేరి, కార్మిక యూనియన్ నాయకుడిగా ఎదిగి, అక్రమ అరెస్టు కు, తప్పుడు కేసుకు గురైతే, జైలులో కూడ మౌలిక వసతులకు జైలు ఖైదీల తరపున నిరా హారదీక్ష పోరాటాన్ని చేశారని వెల్లడించారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో గోదావరిలోయ ప్రతి ఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి మార్కిస్టు, లెనినిస్టు రాజకీ యాలవైపు ఆకర్షితుడై, అదే పార్టీకి విప్లవ కార్మిక వర్గ నాయ కుడిగా ఎదిగారన్నారు. ఐఎఫ్‌టీయు నేతగా అనేక విప్లవ కార్మిక సంఘాల తో కలిసి ఏఐఎఫ్‌టీయుగా ఒకే ట్రేడ్ యూనియన్ నిర్మాణంలో అతని పాత్ర ప్రముఖమైనదని గుర్తుచేశారు. ప్రత్యే క తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్య మంలో అనేక సంఘాల ఏర్పాటులో ముందు నిలిచాడని, పది సంవత్స రాలు ఏ రాజకీయ నిర్మాణంలో లేక పోయిన ప్పటికీ, విప్లవ బావాలకు దూరంగా లేరని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ప్రఫుల్ రాంరెడ్డి, స్కైలాబ్ బాబు, ఓపిడిఆర్ లక్ష్మీదేవి, సీనియర్ అడ్వొకేట్ హేమలలిత, ఐఎఫ్‌టీయు. (శ్రామిక స్పందన) షేక్ షావలి, బీఏ ల్ఎఫ్ ధనలక్ష్మి, ఎల్‌హెచ్‌పీఎస్ పాం డు, ప్రజా ఉద్యమ కళాకారుల వేదిక ఏ.యాదగిరి, డోలక్ యాదగిరి, గంగి గంగి రాజ్, లెల్లే(బుజ్జి) సురేష్, ఎం కృష్ణ మోహన్, కళాకారులు ఆలపించి న ఆట పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

విరించి జంక్షన్, పెన్షన్ ఆఫీస్ లింక్ రోడ్డును పరిశీలించిన దాన కిషోర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టు పనుల అమలుపై ఎన్ఐయూఎంలో సమావేశం నిర్వహించిన అనంతరం రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి విరించి జంక్షన్, పెన్షన్ ఆఫీస్ వద్ద రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బం దులను దూరం చేసేందుకు విరించి వద్ద రోడ్డు విస్తరణ, అభివృద్ధి తో పాటు సుందరీకరణ పనుల చేపట్టాలని ఆదేశించారు. అందుకు నిధులు కూడా మం జూరు చేసినట్లు ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ తెలిపారు. ఎలక్ట్రికల్ పోల్‌ల షిఫ్టింగ్ అధికారులకు సూచనలు చేశారు. పెన్షన్ ఆఫీస్ వద్ద బల్కాపూర్ నాలాపై సిమెంట్ బ్రిడ్జి నిర్మించి రోడ్డు 12 అనుసంధానం చేస్తారు. పెన్షన్ ఆఫీస్ జంక్షన్ ట్రాఫిక్ భారం పడకుండా నేరుగా లింక్ రోడ్డు నిర్మాణం సాధ్యా సాధ్యాలపై అధికారులతో చర్చించారు. జంక్షన అభివృద్ధితో సుందరీకరణతో పాటు లింక్ రోడ్డు నిర్మాణ పనులకు చేపట్టేందుకు టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యకార్యదర్శి ఆదేశించారు. చీఫ్ ఇంజినీర్ భాస్కర్ రెడ్డి, జోనల్ ఎస్ఈ రత్నాకర్, ఈ ఈ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



- కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని అందుకు అధికారులు దృష్టి సారిం చాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో నూతన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి నూత నంగా వేయనున్న రోడ్డు పనులను పరిశీలించి, సంబంధిత అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బం ది కలగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, వంజరి ప్రకాష్, అజార్, వంగాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి : పీవైఎల్, పీఓడబ్ల్యూ



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం ప్రజలకు అందడం లేదని, ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడి తీవ్ర స్థాయికి పెరిగిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వైద్య సమస్యపై అసెంబ్లీలో చర్చిం చాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీ.వై.ఎల్), ప్రగతిశీల మహిళా సంఘం (పీ.ఓ.డబ్ల్యు) రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు కె.ఎస్ ప్రదీప్, వి. అజయ్, డి. స్వరూప, సి. హెచ్ శిరోమణి లు డిమాండ్ చేశారు. గురువారం విద్య నగర్ లోని మార్క్స్ భవన్ లో సంఘాల సంయుక్త సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో లో సర్వే నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సమ స్యలకి నిలయాలుగా మారాయన్నారు. డాక్టర్ల, నర్సులు, పారామెడికల్ టెక్నీషియన్స్ కొరత తీవ్రంగా ఉందన్నారు. మందులు అరకొర ఇచ్చి, మిగతా మందులు ప్రయివేట్ మెడికల్ షాపులో కొనుక్కోవాల్సి వస్తుందని ఈ దోపిడిపై అసెంబ్లీలో చర్చించి, దోపిడిని అరి కట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీఓడబ్ల్యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పీవైఎల్, పీఓడబ్ల్యు సంఘాల రాష్ట్ర నాయకులు బి. ఝాన్సీ, ఆవుల మంగతాయి, శోభ, వరలక్ష్మి, ఎం. రవి కుమార్, రాకేష్, బి.ఎస్ కృష్ణ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు కేటాయించాలని మంత్రి పొన్నంకు వినతి



- బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసులు ఏడాదిగా ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులగా ఉన్నారని కావున వెంటనే ప్రభుత్వం వారికి పునర్నివాసం క్రింద డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించి ఆదుకోవాలని బీజేపీ సికింద్రాబాద్ పార్ల మెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గురువారం తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే బస్తీ వాసులు ఇండ్లు లేక, ఆర్థికంగా చాలా నష్ట పోయారని వెంటనే బాధితులకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికా రులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చినట్లు అతి త్వరలో బాధి తులకు ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసు లు ఎంబి కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్‌రావు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగాన్ని తగులబెట్టిన వారిని వెంటనే అరెస్టు చేయాలి'

- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫడరేషన్ సెక్రటరీ జనరల్ వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పర్భానిలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట భారత రాజ్యాంగాన్ని తగులబెట్టిన కాషాయ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫడరేషన్ (ఐహెచ్ ఆర్సీ) సెక్రటరీ జనరల్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ మహారాష్ట్ర ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. గురువారం హిమాయత్ నగర్ లోని పరివర్తన 'లా' ఛాంబర్స్ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాషాయ గుండాలు రాజ్యాంగ పత్రులను తగులబెట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహారాష్ట్రలో ఎన్డీఏ రాష్ట్ర సర్కార్, రాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ వచ్చిన తర్వాతే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ రాజకీయ శక్తులే ఈ దారుణాలకు పునాకుంటు న్నాయని విమర్శిం చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తగులబెట్టిన గుండాలకు ఉరిశిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ నైతిక బాధ్యత వహించి, భారత జాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు, రాష్ట్ర శాఖ అధ్యక్షు లు జె.ఎస్.రావు, దళిత బహుజన పార్టీ గ్రేటర్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్, ఐహెచ్ ఆర్సీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు సిహెచ్.రాజేందర్, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, జాతీయ బీసీ హక్కుల పరిరక్షణ మండలి ప్రెసిడెంట్ కాసానీ అశోక్, నాయకులు కరణం రాఘవేందర్, సుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీనాథ్, డాక్టర్.ఎస్.విజయ భాస్కర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

తెలంగాణ రీజియన్ టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్ టీఎఫ్)కు బుధవారం జరిగిన ఎన్నికల్లో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ శ్రీవాటి శ్రీనాథ్, ప్రధాన కార్య దర్శిగా డాక్టర్. ఎస్. విజయ భాస్కర్‌లు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారని టీఆర్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కటకం రమేష్, మారెడ్డి అంజిరెడ్డిలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పేట్లబుర్జు తెలుగు స్కూల్ అసిస్టెంట్ కాగా ప్రభుత్వ బాలికోన్నత శాలిబండ పాఠశాలలో డాక్టర్.ఎస్.విజయభాస్కర్‌లు పనిచేస్తున్నారని తెలియజేశారు.

ఆటో కార్మికులకు ప్రమాద బీమా రెన్యూవల్ చేయాలి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఐఎన్‌టీయూసీ నేతల వినతి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఆటో కార్మికులకు ప్రమాద బీమా రెన్యూవల్ చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఐఎన్‌టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, నగర అధ్యక్షులు దయానంద్, నాగ మల్లయ్యలు మంత్రి ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి, ఈ స్కీంకు రాజీవ్ డ్రైవర్ ప్రమాద బీమా పథకం అని పేరు పెట్టాలన్నారు. ఈ సంవత్సరం రెన్యూవల్ చేసి డ్రైవిం గ్ లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్ కు ప్రమాద బీమా వర్తింపచేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. బాధితులకు చెక్కులను రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యేల ద్వారా అందించాలని కోరారు. సహజ మరణం, అంగవైకల్యం పొందిన డ్రైవర్లకు రూ. 3 లక్షలు బీమా అందించాలని కోరారు. లైసెన్స్ కలిగిన డ్రైవర్‌కు ఈ బీమా పథ కం వర్తింపజేయాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి త్వర లోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఐఎన్‌టీయూసీ మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శిగా కాకర్ల డి.రాణి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశ భవిష్యత్తు కార్మికులపైనే ఆధా రపడి ఉందని, కార్మికుల ఉద్యమం బల హీనపడితే సమాజంలో మార్పు ఉండ దని, శాంతి, స్వేచ్ఛ, అభివృద్ధి, పోరాటం కోసం కార్మికులు ఎల్లప్పుడూ అప్రమత్తం గా ఉండాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి సూచిం చారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశం లో అంబటి కృష్ణమూర్తి ఐఎన్‌టీయూసీ మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యద ర్శిగా కాకర్ల డి.రాణిని నియమిస్తూ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఐఎన్‌టీయూసీను బలోపేతం చేస్తూ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి బలమైన ఉద్యమాలు నిర్మించాలని అంబటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఐఎన్ టీయూసీ మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి కాకర్ల డి.రాణి మాట్లా డుతూ కార్మికుల ప్రయోజనాల కోసం కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు జ్యోతి, నేతలు రాధక్క, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి అత్యధిక నిధులు..

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్యకి శాశ్వత పరిష్కారానికి అత్యధిక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ చిక్కడపల్లి సోప్ ఫ్యాక్టరీ లైన్‌లో సీవరేజ్ పైప్ లైన్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో వాటర్ పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ రవి చారితో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్య తీవ్రస్థాయిలో ఉందన్నారు. సమస్య పరిష్కారానికి అత్యధిక నిధులు కేటాయించి నూతన పైప్‌లైన్ పనులు ప్రారంభించామ న్నారు. త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబా టులోకి తెస్తామని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకు లు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శంకర్ ము దిరాజ్, సీనియర్ నాయకులు ముదిగొండ మురళి, ఇం ద్రసేనారెడ్డి, నాగభూషణం, కందూరి కృష్ణ, మీడియా ఇన్ చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, జయదేవ్, జనార్ధన్, కొండ మడుగు మధు, శివ యాదవ్, షాప్ జనార్ధన్, కూరగాయల శ్రీనివాస్, సునీల్, వెంకటేష్, మహేష్, శ్రీకాంత్ ముదిరాజ్, జి శ్రీనివాస్, గోక నవీన్, జ్ఞానేశ్వర్, నితిన్, శ్రీధర్ జల మండలి అధికారి మేనేజర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు,

రాష్ట్రవ్యాప్తంగా అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



- ఏబీఆర్ఎస్ఎం నూతన రాష్ట్ర కన్వీనర్ ఆచార్య ఏలూరి యాదయ్య

నవతెలంగాణ-ధూల్‌పేట్

రాష్ట్రవ్యాప్తంగా అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అఖిల భారతీయ రాష్ట్రీయ శైంసిక్ మహా సాంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) నూతన రాష్ట్ర కన్వీనర్ ఆచార్య ఏలూరి యాదయ్య అన్నారు. అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జాతీయ కమిటీ ఆదేశాల మేరకు అతనను రాష్ట్ర కన్వీనర్‌గా ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఏబీఆర్ఎస్ఎం జాతీయ కార్యదర్శి ప్రొఫెసర్ గీతా బట్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుంత లక్ష్మణ్‌లు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె భాస్కర్, డాక్టర్ విప్లవ దత్ శుక్లా, డాక్టర్ శంకర్, డాక్టర్ చిత్త రంజన్, డాక్టర్ నాగరాజు, అని ల్, శ్రీదేవి రవి కుమార్ తది తరులున్నారు.

దగాపడ్డ కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలివ్వాలి

- పాటల పల్లకిలో కళాకారులు



నవతెలంగాణ-ముషీరాబాద్

గత ప్రభుత్వ హయాంలో దగా పడ్డ కళాకారులను ఆదుకోని వారికి ఉద్యోగాలు ఇవ్వాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకం గా పని చేసిన ఉద్యమ కళాకారులకి గత ప్రభుత్వం అన్యాయం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సుందర య్య విజ్ఞాన కేంద్రంలో పాటల పల్లకిలో 32-గంటలు దగాపడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమా న్ని ప్రముఖ గాయకుడు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజకవి అందెశ్రీ, దరువు ఎల్లన్న, అంత డుగుల నాగ రాజు, చక్రాల రఘు, అంతడుగుల రమాదేవి, రాచ కొండ రమేష్, బాజ్జీ, అనువోజు వెంకటేష్‌తో పాటు వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కళాకా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభు త్వంలో సాంస్కృతిక సారథి చైర్మెన్‌గా రెండు సార్లు రసమయి బాలకృష్ణ పనిచేసినప్పటికీ నిజమైన కళాకారుల కు ఉద్యోగం ఇవ్వకుండా నకిలీ కళాకా రులకు ఉద్యోగాలు అమ్ముకున్న దుస్థితి ఏర్పడిందన్నారు. అసలు సిసలైన కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో చివరి రోజు (నేడు) మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొననున్నారు.

శ్రీనివాస్ గొప్ప సుపరిపాలకుడు: మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం చీఫ్ వార్డెన్ డాక్టర్ గ్యార శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం చీఫ్ వార్డెన్ కార్యాలయంలో అయిన విద్యార్థులు, ఆత్మీయులు, నిర్వహించిన జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, ఓయూ ఏసీపీ గ్యార జగన్, ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.చింతకింది కాసీం, ప్రముఖ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, విద్యార్థి నేత నలిగంటి శరత్ చమర్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. శ్రీనివాస్ గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని, నిరంతరం శ్రమిస్తు విద్యార్థులకు దగ్గర అయిన వ్యక్తని అన్నారు.

ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొ.లక్ష్మీ కాంత్ రాథోడ్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ డీన్‌గా ప్రొ.లక్ష్మీ కాంత్ రాథోడ్ నియమితులయ్యారు. అయిన ఓయూ వీసీ ప్రొ.కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాము అందుకున్నారు. ప్రొ.రాథోడ్ గతంలో పాలమూరు యూనివర్సిటీ వీసీగా, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా, హెడ్‌గా విశేష సేవాలు చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంకు ఖెలో ఇండియా నిధులు తీసుకురావాలని కీలక భూమిక పోషించారు. పలువురు అయినకు శుభాకాంక్షలు తెలియజేశారు.



క్రిస్మస్ వేడుకలకు కేటీఆర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఈనెల 14న రహమత్ నగర్ డివిజన్లోని ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్లో జరుగుతున్న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా కేటీఆర్‌ను ఆహ్వానించామని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అన్నారు. కేటీఆర్ వస్తున్న సందర్భంగా.. భారీగా క్రైస్తవ సోదరులు, మహిళలు పాల్గొంటారని ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో డిసెంబర్ 14వ తేదీన జరగబోయే గ్రాండ్ క్రిస్మస్ వేడుకల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ పాస్టర్ ఫెలోషిప్ ప్రతినిధులు, యూసఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా రావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఓయూ యూజీసీ నెట్ పేపర్-1 ఉచిత శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (HCDC) ఆధ్వర్యంలో OURS ఆధ్వర్యంలో బుధవారం ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. యూజీసీ నెట్ పేపర్-1 పై దృష్టి పెట్టిన ఈ ఉచిత పది రోజుల శిక్షణా కార్యక్రమం డిసెంబర్ 12 నుంచి 27 వరకు సీఎఫ్ఆర్‌డీ భవనంలోని ఎలక్ట్రానిక్ క్లాస్‌రూమ్‌లో మధ్యాహ్నం 2:00 గంటల నుండి 5:15 వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డైరెక్టర్, హెచ్‌సీడీసీ ప్రొ.సీవీ.రంజని ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థుల కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం తీసుకుంటున్న అనేక మార్గదర్శకాలలో ఒకటని పేర్కొన్నారు. పేపర్-1కు అవసరమైన కీలక అంశాలను పరిశీలించేందుకు ఈ శిక్షణ ప్రాముఖ్యత కలిగి ఉందని, నెట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. హెచ్‌సీడీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా వినాలని, వారి భవిష్యత్తుకు ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తమన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు ఓయూ సివిల్ సర్వీసు అకాడమీ డైరెక్టర్ ప్రొ.కొండా నాగేశ్వర్ హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ..కాంప్రహెన్షన్ అండ్ కమ్యూనికేషన్ పై ఈ కార్యక్రమం విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వారి లక్ష్యాలను సాధించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం కృషి చేస్తున్నదానికి నిదర్శనం అన్నారు.



చేతివృత్తుల కళాకారులను ప్రోత్సహించాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 10లోని బేటీలాన్‌లో ఏర్పాటు చేసిన 'ది పర్పుల్ పాప్ అప్' ఎగ్జిబిషన్ మహిళలను ఎంతగానో ఆకట్టుకుంది. గురువారం ఈ ఎగ్జిబిషన్‌ను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి వృత్తుల కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు దోహదపడతాయన్నారు. వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాలకు చెందిన ప్రసిద్ధిగాంచిన డిజైనర్లు రూపొందించిన భిన్నమైన వస్త్ర ఉత్పత్తులను ప్రదర్శించినట్టు నిర్వాహకులు పైడి సుచరిత రెడ్డి, శ్రీజ తెలిపారు. ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న డిజైనింగ్ విద్యార్థుల ఉత్పత్తులను సైతం ప్రదర్శనలో ఉంచినట్టు తెలిపారు. ఎగ్జిబిషన్ ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని గుండా ఈశ్వర్ ఫౌండేషన్, పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ల ద్వారా పేద విద్యార్థులకు చదువులు వైద్యం కోసం ఖర్చు చేయనున్నట్టు వారు పేర్కొన్నారు. ఓవైపు వ్యాపారం చేస్తూనే మరోవైపు సామాజిక బాధ్యతను చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అంకాపూర్ స్పైసెస్ స్టాల్‌ను పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. నాణ్యమైన అంకాపూర్‌కు చెందిన ఆర్గానిక్ మసాలాలు తామే స్వయంగా తయారు చేయించి నగరవాసులకు అందుబాటులో ఉంచినట్లు పైడి సుచరిత రెడ్డి తెలిపారు. ఇక్కడ 50కి పైగా స్టార్లలో ఏర్పాటుచేసిన ఉత్పత్తిలో నగరవాసులను ఆకట్టుకున్నాయి.

17 న ఉచిత మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-అంబర్‌పేట

ఈనెల 15వ తేదీన బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో ఉన్న సాయి దత్త హాస్పిటల్‌లో డాక్టర్ కె.శైలజ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు అడ్మినిస్ట్రేషన్ ఇన్‌చార్జి డాక్టర్ కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను గురువారం, రహమత్ నగర్ డివిజన్ ఎంఆర్పీఎస్ నాయకులు రవితేజకు, బోద రవికుమార్, మధుర నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసుకు అందించి అభినందనలు తెలిపారు. నవతెలంగాణ-జూబ్లీహిల్స్

గ్రూప్- 2 పరీక్షలను విజయవంతం చేయాలి

- జిల్లాలో మొత్తం 101 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలు రాయనున్న 48011 అభ్యర్థులు
- 15, 16 తేదీల్లో రెండు సెషన్స్‌లో పరీక్షలు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 15,16వ తేదీల్లో జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలను సాఫీగా జరిగేలా అందరూ సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సరోజినీ నాయుడు వనిత మహావిద్యాలయంలోని శంకర్ జీ హాల్‌లో టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, స్ట్రాంగ్ రూమ్, జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డీవో, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్‌తో ట్రైనింగ్ కమ్ కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15, 16వ తేదీల్లో రెండు సెషన్స్‌లలో నిర్వహించు గ్రూప్-2 పరీక్షలను సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలను శానిటైజ్ చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, లా అండ్ ఆర్డర్ మెయింటైన్ చేయాలని తెలిపారు. 144 సెక్షన్ అమలు చేయాలనీ, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. ట్రాఫిక్ వల్ల అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ క్లియర్ చేయాలని పోలీస్ శాఖను, పరీక్ష జరిగే సమయంలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలని చీఫ్ జనరల్ మేనేజర్ మెట్రోను, అభ్యర్థుల కోసం తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని టీఎస్ఆర్టీసీ ఎండీని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం, మందులు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖను, ట్యాంకర్ల ద్వారా కావలసినంత నీటిని సరఫరా చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ బోర్డు ఎండీకి కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు మధ్యాహ్నం పరీక్ష కోసం 1.30 గంటలకు ఎగ్జామ్ సెంటర్లకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించని ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్స్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్స్, వాచీలు, క్యాలిక్యులేటర్లు, పర్సులు, వాలెట్స్, మొదలైనవి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరగదన్నారు.

జిల్లాలో 48011 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష రాస్తున్నారన్నారు. వీరికోసం 101 కేంద్రాలను ఏర్పాటు చేశామనీ, ఇందులో పీడబ్ల్యూడీ అభ్యర్థుల కోసం 27 కేంద్రాలను కేటాయించామన్నారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పరీక్షల విజయవంతనానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి, అదనపు జిల్లా నోడల్ అధికారి ఈ. వెంకట చారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, జిల్లా నోడల్ అధికారి ముకుంద రెడ్డి, డీఆర్వో ఈ.వెంకటాచారి, రీజనల్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎస్,పోతయ్య, డాక్టర్ కె.పద్మావతి, డాక్టర్ ఎల్ సైదా నాయక్, డాక్టర్ బి.రాజేందర్, అడిషనల్ డీసీపీ భాస్కర్, ఏసీపీ కిషన్, జాయింట్ కస్టోడియన్లు సూర్య ప్రకాష్, కె.జ్యోతి, వి.లావణ్య, కె.ఆదిలక్ష్మి, టి.రవి, చీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జహురుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవ చేసే అవకాశం మదనం గంగాధర్‌కు ఇవ్వాలి

- టీఎంఆర్పీఎస్ ఇటుక రాజేందర్ విజ్ఞప్తి



నవతెలంగాణ-బంజారాహిల్స్

సంచారజాతుల బిడ్డగా జన్మించి ఆకలి కేకలను దిగమింగి విద్యకు ఆమడ దూరంలో ఉన్న విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాన్ని మొదటి దశలోనే సాధించి అత్యున్నత స్థాయికి చేరుకొని వాటన్నింటినీ వదులుకొని ఇప్పటికీ విద్యకు దూరమవుతున్న వారందరికీ విద్యతో పాటు రాజ్యాంగ ఫలాలు అందించాలని సదాభిప్రాయంతో పట్టభద్రుల ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాదు కరీంనగర్ మెదక్ జిల్లా నుంచి పోటీ చేస్తున్న డీఎస్పీ మధనం గంగాధర్‌కు తమ పూర్తిగా మద్దతు ఇస్తున్నట్టు సంచార జాతుల వారితో కలిసి గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు ఇటుక రాజేందర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుడైన ఓ ఎమ్మెల్యేకు వచ్చే వేతనం గౌరవం ఉన్న పదవిలో ఉన్న అన్నింటినీ వదులుకొని ప్రజాసేవకు తాను సైతం అంటూ ముందుకు సాగుతున్న ప్రస్తుతం వీఆర్స్ తీసుకొని పట్టభద్రుల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మదనం గంగాధర్‌కూ పట్టభద్రులైన ప్రతి ఒక్క యువతి యువకుడు ఆయనకు ఓటువేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల ను ఖరారు చేశారని, ఇంకా అభ్యర్థిని ఖరారు చేయని కాంగ్రెస్ పార్టీ మదనం గంగాధర్‌ను అభ్యర్థిగా ప్రకటించాలని ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తారనే నమ్మకం భరోసా తమకు ఉందని తెలిపారు. రాష్ట్రంలో సంచార జాతుల ఎస్సీ ఉపకులాల బాధలు తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ ఎలాగో చేపడుతుంది కాబట్టి ఆ వర్గాల వారికి న్యాయం జరగాలంటే మదనం గంగాధర్ సరైన అభ్యర్థని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సినీ నటుడు మోహన్ బాబు తన అసలు రంగును బయటపెట్టారని మీడియా సిబ్బందిపై దాడినీ ఖండిస్తూ, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఇటువంటివి పునరా వృత్తమైతే సంచార జాతులతో పాటు టీఎమ్మార్పీఎస్ వారందరూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

పీహెచ్‌డీ విద్యార్థుల కోసం భౌతిక శాస్త్ర కార్యశాల



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం పీహెచ్.డి విద్యార్థుల కోసం "అకాడమిక్ సపోర్టు టు స్టేట్ యూనివర్సిటీస్ ఫర్ రీసర్చ్ ఎడ్యుకేషన్" (ASSURE) మాగ్నటిజం కార్యశాలను బుధవారం ప్రారంభించారు. విద్యార్థుల్లో పరిశోధన నైపుణ్యాలు లోతైన అవగాహన కల్పించటంతో పాటు ఆవిష్కరణల దిశగా ప్రోత్యహించేందుకు ఎంతగానో ఈ కార్యశాల ఎంతగానో దోహదపడుతుందని హెడ్ ప్రొ.శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత సభ్యులు, టీఐఎఫ్ఆర్ (TIFR) మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ ముస్తన్సిర్ బార్మా, ప్రొఫెసర్ సుబోధ్ ఆర్.శెనోయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సీఎంఈటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్ రతీష్, ఓఎస్డీ ప్రొ.జితేంద్ర నాయక్, ప్రొ.కరుణ సాగర్, ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు. (ASSURE) కార్యశాలకు ప్రొ.ఎం.శ్రీనివాస్ నాయక్ సారథ్యం వహించారు. విభాగం పీహెచ్డీ విద్యార్థులు, ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

లాపిస్ టెక్నాలజీస్ బిజినెస్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-కంటోన్మెంట్

లాపిస్ టెక్నాలజీస్ బిజినెస్ ఇన్నోవేషన్ సెంటర్ గురువారం తార్‌బండ్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రారంభించింది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బీ2బీ ఐడి సొల్యూషన్స్ హెడ్ హేమేందు సిన్హా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఇన్నోవేషన్ సెంటర్ యాజమాన్యం మాట్లాడుతూ.. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ సహకారంతో రూపొందించిన ఈ కేంద్రం.. ఎల్‌జీ విస్తృత శ్రేణి ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లే ఉత్పత్తులు, సిస్టమ్ ఏసీలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇన్ఫర్మేషన్ డిస్‌ప్లేలు, కమర్షియల్ ఎయిర్ కండిషనర్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రొడక్ట్‌లతో సహా ఎల్‌జీ వారి విస్తృత శ్రేణి ఉత్పత్తులను చూడగలిగే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యాపారాలతో పాటు క్లయింట్లు ఇక్కడ ఉన్న ఎల్‌జీ వారి అత్యాధునిక ఉత్పత్తులను రియల్ టైంలో, పరీక్షించడానికి ఇక్కడున్న ఇంటరాక్టివ్ వాతావరణం వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇన్నోవేషన్ సెంటర్ భాగస్వాములు కస్టమర్లు, సిస్టమ్ ఇంటిగ్రేటర్లకు ఎల్‌జీ వారి అత్యాధునిక పరికరాలను ప్రత్యక్షంగా చూసేందుకు వన్-స్టాప్ గమ్యాన్ని అందిస్తుంది. వారి విజయానికి భాగస్వాములు కీలకమని విశ్వసిస్తున్నా మన్నారు. లాపిస్ ఇన్నోవేషన్ సెంటర్ కేవలం ఉత్పత్తులు మాత్రమే కాదు, ఇది సమగ్ర పరిష్కారాలను అందిస్తుంది. సూపర్ సైన్ సీఎంఎస్ (కంటెంట్ మేనేజ్ మెంట్ సాఫ్ట్‌వేర్) ఇది వ్యాపారాలు తమ ఎల్‌జీ డిస్ ప్లేల అంతటా కంటెంట్‌ను నిర్వహించడానికి, షెడ్యూల్ చేయడానికి అనుమతిస్తుంది. ఒకే పాయింట్ నుంచి అనేక పరికరాలను నియంత్రించాల్సిన వ్యాపారాలకు ఇది అనువైనది, కంటెంట్ వివిధ ప్రదేశాలలో నిరాటంకంగా ఉపయోగించవచ్చు. ఎల్‌జీ కనెక్టెడ్ కేర్.. ఇది రిమోట్ మానిటరింగ్ సొల్యూషన్. ఇది సంస్థలు తమ పరికరాలను రియల్ టైమ్‌లో నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది క్లౌడ్‌పై ఆధారపడి ఉంటుంది, క్రియాశీల పర్యవేక్షణను అందిస్తుంది. ఏసమస్యలైనా వ్యాపార కార్యకలాపాలను ప్రభావితం చేయడానికి ముందే గుర్తించి, పరిష్కరిస్తుంది. కస్టమర్ల అవసరాలను అర్థం చేసుకునేందుకు సేల్స్ టీమ్ వారితో సన్నిహితంగా పనిచేస్తుంది. అంచనాలు, డెలివరీ మధ్య గ్యాప్ లేదని ధృవీకరిస్తుంది. అమ్మకాల తర్వాత కస్టమర్ల సమస్యలను పరిష్కరించే ఒక ప్రత్యేక డైరెక్ట్ సర్వీస్ టీమ్ మాకు ఉంది. ఈ డైరెక్ట్ ఎంగేజ్‌మెంట్ కస్టమర్లకు మద్దతు ఇస్తుందని, ఎల్‌జీ ఈ పరిష్కారాలన్నింటినీ నిర్వహించడం కస్టమర్లకు భారీ ప్రయోజనం.

క్రీడాకారులకు ప్రభుత్వాలు క్షేత్రస్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలి





- రాష్ట్ర ఫిస్ట్ బాల్ అసోసియేషన్ చైర్మెన్

నవతెలంగాణ-కంటోన్మెంట్

క్రీడాకారుల ప్రోత్సాహానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్ర స్థాయి నుంచి శిక్షణ శిబిరాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఫీస్ట్ బాల్ అసోసియేషన్ చైర్మెన్ జంపన ప్రతాప్ అన్నారు. ఫీస్ట్ బాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో తమిళనాడు దిండిగల్ కల్లిపట్టిలో ఈ నెల 27 నుంచి 29 వరకు బాలుర బాలికల సబ్ జూనియర్ నేషనల్ ఫీస్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల సెలెక్షన్‌ను గురువారం బోయిన్పల్లి ప్లేగ్రౌండ్‌లో జంపన ప్రతాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వయం కృషితో పత కాలు గెలిచినా తరవాత ప్రభుత్వాలు కోట్ల రూపాయల నజరాన, ఇంటి స్థలాలు బహుమానం ఇచ్చే బదులు పాఠశాల స్థాయి నుంచి తగిన ప్రోత్సాహం అందించాల న్నారు. నేషనల్ ఫీస్ట్ బాల్ ఛాంపియన్ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు ఛాంపియన్షిప్ సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ ఫీస్ట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట్ కొమ్ము మాట్లాడుతూ.. నేషనల్ ఫీస్ట్ బాల్ పోటీలకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు సెలెక్షన్‌కు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సాయిబాబా యాదవ్, బండి శ్రీను, కుమార్, మధు, మౌలా, వరప్రసాద్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

'కోర్టు రూమ్ ప్రచారం' నుంచి ఫ్యాక్టరీ సందర్శన వరకు..

నాణ్యతపై తన లక్ష్యాన్ని పునరుద్ఘాటించిన ఫ్రీడమ్ ఆయిల్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నటుడు తనికెళ్ల భరణి, 'కోర్ట్‌రూమ్ క్యాంపెయిన్‌లో న్యాయమూర్తి, ఫ్రీడమ్ హెల్తీ వంట నూనెల స్వచ్ఛత, పరిశుభ్రత, భద్రతను మళ్లీ నిర్ధారించడానికి ఫ్రీడమ్ ఆయిల్స్ తయారీ యూనిట్‌ని సందర్శించారు. మానవ స్పర్శ లేని అత్యాధునిక ప్లాంట్‌ను చూసి ఆశ్చర్యపోయారు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ నాణ్యత పరిశుభ్రత పట్ల తన నిబద్ధతను తెరపైకి తెచ్చే సాహసోపేత కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. దాని ప్రభావవంతమైన కథనానికి ఆకట్టుకునే సందేశానికి పేరుగాంచిన ఈకార్యక్రమం విజయవంతమైన కోర్ట్‌రూమ్ సిరీస్‌కి కొనసాగింపుగా పనిచేస్తుంది. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తయారీదారులైన జెమిని ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా)కి చెందిన సీనియర్ ప్రతినిధి వ్యక్తిగతంగా ఎస్కార్ట్ చేయగా, న్యాయమూర్తి తనికెళ్ల భరణి ఫ్యాక్టరీ తనిఖీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం, వీక్షకులను బ్రాండ్ అత్యాధునిక తయారీకి తీసుకువెళుతుంది. ఈ సందర్శన ఫ్రీడమ్ ఆయిల్ పూర్తి ఆటోమేటెడ్ ప్లాంట్‌లో స్వచ్ఛమైన, అధిక-నాణ్యత గల సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను నిర్ధారిస్తూ ప్రత్యేకమైన, తెరవెనుక రూపాన్ని ప్రదర్శిస్తుంది. నటుడు తనికెళ్ల భరణి ప్లాంట్‌లోకి అడుగుపెడుతున్నవేళ, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ప్లాంట్‌లో పూర్తి ప్యాకింగ్ ఇంటిగ్రేషన్‌తో సహా అత్యాధునిక ఆటోమేషన్‌ను ఉపయోగించడం చూసి ఆశ్చర్యపోతారు. దిగుమతి చేసుకున్న ముడి ఎడిబుల్ ఆయిల్‌ను శుద్ధి చేయడం అనేది బెల్జియన్ కంపెనీ డెస్మెట్ బల్లెస్త్రా నుండి తీసుకువచ్చిన తాజా శుద్ధి కర్మాగారంలో జరగటం చేత అధిక స్వచ్ఛత ప్రమాణాలకు భరోసానిస్తుంది. జీఈఎఫ్ ఇండియా అనేది అంతర్గత ఎస్కేయూ మేకింగ్ యూనిట్ కస్టమర్ల కోసం రిఫైన్డ్ ఆయిల్‌ను ప్యాకింగ్ చేయడానికి ఆటోమేటెడ్ అసెంబ్లీ లైన్‌ను కలిగి ఉన్న ఏకైక ఎడిబుల్ ఆయిల్ కంపెనీ. జీఈఎఫ్ ఇండియాలో తయారీ, ప్యాకేజింగ్ ప్రక్రియ అధునాతన యంత్రాల ద్వారా సూక్ష్మంగా నిర్వహించబడుతుంది. మానవ స్పర్శ లేకుండా అన్ని దశలలో స్థిరత్వం, పరిశుభ్రతను నిర్ధారిస్తుంది. శుద్ధి చేసిన నూనె, ప్యాక్ చేయడానికి ముందు 101 కఠినమైన నాణ్యత తనిఖీలను ఎదుర్కొంటుంది. ప్లాంట్ ఐఎస్ఓ, ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాలకు ఖచ్చితంగా కట్టుబడి ఉంది. నాణ్యత, భద్రతకు బ్రాండ్ యొక్క స్థిరమైన నిబద్ధతను ప్రదర్శిస్తుంది. సూక్ష్మ అంశాలపై కూడా ఖచ్చితమైన శ్రద్ధ, అత్యాధునిక సాంకేతికత, ఫ్రీడమ్ ఆయిల్ స్వచ్ఛమైనది, సురక్షితమైనది, అత్యున్నత నాణ్యతను నిర్ధారించడానికి పైన వెలుపల ఎలా వెళ్తుందో హైలైట్ కార్యక్రమం. జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూలి.. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్‌లో నాణ్యత, పరిశుభ్రతలో కొత్త ప్రమాణాలను నిర్దేసించటానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ ప్రచారం పారదర్శకత, వినియోగదారుల విశ్వాసం పట్ల మా అంకితభావానికి నిదర్శనం, ఉత్పత్తి యొక్క ప్రతి దశలో మేము స్వచ్ఛతకు ఎలా ప్రాధాన్యత ఇస్తామనేది ఇది వెల్లడిస్తుంది. ప్యాక్ చేయబడిన ఫ్రీడమ్ కుకింగ్ ఆయిల్ యొక్క పూర్తి పరిశుభ్రత, నాణ్యతను నిర్ధారించడానికి మా తయారీ శ్రేణిలో వంట నూనె కోసం PET తయారీ యూనిట్‌ను ఏకీకృతం చేసిన ఏకైక ఎడిబుల్ ఆయిల్ బ్రాండ్ కూడా మాదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్‌పై వినియోగదారుల విశ్వాసాన్ని బలోపేతం చేస్తుందని, నాణ్యత, భద్రత యొక్క అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే నూనెను ఎంచుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించి, మంచి సమాచారంతో కూడిన ఎంపికలు చేయడంలో వారికి సహాయపడుతుందని మేము ఆశిస్తున్నామని వెల్లడించారు. చేతన్ పింపాల్‌ఖుటే, జీఎం, మార్కెటింగ్, జెమినీ ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ మాట్లాడుతూ.. "ప్రభావ వంతమైన కథనాలను మా ప్రధాన విలువలైన నమ్మకం, శ్రేష్ఠతతో మిళితం చేయడం ద్వారా వినియోగదారుల నడుమ ప్రతిధ్వనించేలా మా ప్రచారం రూపొం దించబడింది. 'కోర్ట్‌రూమ్ అడ్వర్టైజ్‌మెంట్' కోసం న్యాయమూర్తి పాత్రను అంగీకరించే ముందు తనికెళ్ల భరణి ప్రకటనలోని న్యాయమూర్తి, మా ఫ్యాక్టరీని సందర్శించి, ఫ్రీడమ్ ఆయిల్ చేసిన నాణ్యత, అత్యాధునిక మౌలిక సదుపాయాల క్లెయిమ్‌లను చూడాలనే తన కోరికను వ్యక్తం చేశారు. మానవ స్పర్శ లేకుండా శుద్ధి చేయడం నుండి ప్యాకేజింగ్ వరకు ఆటోమేటెడ్ అసెంబ్లీ లైన్‌తో మా అత్యాధునిక తయారీ యూనిట్‌ను ప్రదర్శించడం మాకు ఆనందంగా ఉంది. మా కఠినమైన ప్రమాణాలను, నాణ్యత ప్రమాణాల అంతర్గత వీక్షణను అందించడం ద్వారా వారి ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రయోజనం చేకూర్చే, సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన జ్ఞానంతో వినియోగదారులను శక్తివంతం చేయడం మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఫ్రీడమ్ కుకింగ్ ఆయిల్ కేవలం బ్రాండ్ కంటే ఎక్కువ కుటుంబాలు ప్రతిరోజూ ఆధారపడే స్వచ్ఛత, ఆవిష్కరణ, సంరక్షణ యొక్క వాగ్దానం అన్నారు. ఫ్యాక్టరీ సందర్శన పూర్తి చేసిన తర్వాత, నటుడు తనికెళ్ల భరణి ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క భద్రత, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాల పట్ల సంతృప్తి చెందారు. ఇది భారతదేశంలో వాల్యూమ్ విక్రయాల ద్వారా ఫ్రీడమ్‌ను నంబర్ 1 బ్రాండ్‌గా మార్చింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | www.navatelangana.com

వైకల్యం శాపం కాదు...మరింత మనోబలంతో ముందుకెళ్లాలి

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



నవతెలంగాణ-బేగంపేట్

నేటి యువతే దేశానికి వెన్నెముక అని, దేశ భవిష్యత్తుకు వారి ఆలోచనలు, నైపుణ్యాలు ఎంతో అవసరమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బేగంపేటలోని అధిత్య మెహతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇన్ఫినిటీ పారా స్పోర్ట్స్ అకాడమీని ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న హై పెర్ఫార్మాన్స్ అకాడమీని గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వైకల్యం శాపం కాదని, మరింత మనో బలంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వైకల్యాన్ని ఎదిరించి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండర్ ఆదిత్యను గవర్నర్ అభినందించారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2024 లో జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ లో పథకాలు సాధించిన పారా అథ్లెట్లను గవర్నర్ సత్కరించారు. 2025 లో మరిన్ని పథకాలు సాధించే విధంగా సౌకర్యాలు కల్పిస్తు శిక్షణ ఇస్తున్నామని ఆదిత్య మెహతా ఫౌండేషన్ అధినేత ఆదిత్య తెలిపారు. అకాడమీలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు, శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచ వేదికపై పారా క్రీడాకారులు రాణించడానికి అవసరమైన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రత్యేక పరికరాలతో ప్రతి అథ్లెట్ అవస రాలకు అనుగు ణంగా ఉంటుంద న్నారు. ప్రపంచ స్థాయి కోచ్‌లు, ఫిజియోథెరపిస్టుల బృందం మద్దతుతో ఈ అకాడమీ వ్యక్తిగత మార్గదర్శకత, సంరక్షణ అందిస్తుం దని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఆదిత్య మెహతా ఫౌండేషన్ ట్రస్టీ, మేనేజింగ్ డైరెక్టర్ వనిత దాట్ల, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్,జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంతీయ అధిపతి టీ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారా అథ్లెట్లకు సత్కారం

థాయ్‌లాండ్ లో జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్‌లో దేశానికి కీర్తి తీసుకొచ్చిన పారా అథ్లెట్లను, జాతీయ, అంతర్జాతీయ పారా అథ్లెట్లను గవర్నర్ సత్కరించారు. పారా సైక్లిస్టులు అర్షద్ షేక్, జ్యోతి గదేరియా, హ్యాండ్ సైక్లిస్టులు ప్రశాంత్ అర్కల్, యోగేశ్ అహిరే, పవన్ కనోజిలను గవర్నర్ సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

పేరు మార్పు ప్రకటన

ఆధార్ పేరు:-ఎర్రముద్దంగ శ్రీనివాస్ తండ్రిపేరు ఎర్రముద్దంగ రాములు, ఇంటి.నెం.37-478, జగద్గిరిగనర్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం ఆధార్ నెం.805189847798.
మార్పు చేసినపేరు :- ముద్దంగుల వాసు
తండ్రిపేరు :- ముద్దంగుల రాములు

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: IBRAHIMPATNAM
E.P.No. 6 OF 2023
IN
O.S.No. 122 OF 2022

Between:
1. N. Akshay and another ...DHR/Petitioner
A N D
Sailesh Kumar Gujjar and another ...JDR/Respondent
To,
1. Mr.Sailesh Kumar Gujjar, S/o. Late Nagender Rao Gujjar, Occ: Business, R/o. 4-1-42, Old Bhoiguda, Subhash Road, Secunderabad-03.
2. Nandini Gujjar, W/o. Sailesh kumar Gujjar, Occ: Business, R/o. 4-1-42, OldBhoiguda, Subhash Road, Secunderabad-03.

Please take the SALE NOTICE that the above Execution petition is filed by DHrs. for recovery of amount **Rs. 30,50,969/-** and the properties are attached therefore JDrs are requested to appear before the above mention Hon'ble Court in person or pleader on **27/12/2024 at 10.30am,** failing which appropriate orders will be passed by the Honble Court at ibrahimpatnam RR Dist.Sale notice for:

SCHEDULE PROPERTY AT BACHUPALLE

All that piece and parcel plot of land bearing Plot No.11, admeasuring 200 Sq.Yards in Survey No. 141/^3 situated at: Bachupalle Village, Maheshwaram Mandal, Ranga Reddy District., Under The Jurisdiction of SRO Maheshwaram and bounded by: **NORTH**: Plot No. 10, **SOUTH**: Part of Plot No.11. **EAST**: 40'Wide Road, **WEST**: Plot No.8.

SCHEDULE OF PROPERTY AT LEMOOR

All that piece and parcel of an open plot of land bearing Plot No.18, admeasuring 300 Sq.Yards in Survey No. 57/6/^C, 58/7/^A, 58/7/^C, situated at: Lemoor Village, Maheshwaram Mandal, Ranga Reddy District., Under The Jurisdiction of SRO Maheshwaram and bounded by: **NORTH**: 33'Wide Road, **SOUTH**: Plot No.19. **EAST**: 33'Wide Road, **WEST**: Plot No.20.

(BY ORDER OF THE COURT)
Sd/- **Ch. VANDANA MALATKAR,**
Advocate,
Plot No. 11, Samrat Colony,
West Marredpally,
Secunderabad.
Cell: 9848875075

PUBLIC NOTICE

The general public is hereby informed that Sri.Ashok Kumar Jain S/o. Vijayraj Jain and Sri. A. Mayank Jain S/o.Sri. Ahsok Kumar Jain both R/o. Flat No.401, 4th Floor, GHMC No.14-2-168, Shahinayatgunj, Hyderabad entered into Agreement of Sale with Smt. Geeta Devi and others for purchase of Flat Nos. 401 and 402 bearing GHMC No.14-3-298, 298/A & 298/2 to 4 measuring 2110.0 Sq.feet with undivided share of land 30.49 Sq.yards out of 816.0 Sq.yards, in Town Sy.No.50, Ward No.45, Block M, Situated at Joshiwadi, Begum Bazar, Hyderabad and paid part sale consideration to them. Subsequently, they approached our client ICICI Home Finance Co., Ltd. Dilshuknagar Branch, Hyderabad for Home Loan. During the scrutiny of the documents the said Ashok Kumar Jain and A. Mayank Jain failed to produce the Legal Heir Certificate/Family Member Certificate of Late. Jaiprakash, Chanda Bai, Prem Prakash Bohra and Vishal Bohra, they informed to our client that those documents are and not in their Vendor's possession. They also assured that the Schedule Property is not pledged or deposited anywhere for any debt, claim or any liability and they also assured that the property is unencumbered one. In the said circumstances my client ICICI Home Finance Co., Ltd. is going to sanction Home Loan to them.

Any person or persons having any right, interest over the below motioned Schedule Property may contact the undersigned with all relevant documents in original in support of their claim WITH IN SEVEN days from the date of this publication, thereafter my client will proceed to complete the Loan transaction and objections if any raised thereafter will not be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Residential Flat Nos.401 and 402, 4thFloor, "Vakrangee Pride" having Built up are of 2110 Sq.feet with an undivided share of land admeasuring 30.49 Sq.yars out of 816 Sq.yards in the Premises bearing GHMC Nos. 14-3-298,14-3-298/A, 14-3-298/2,14-3-298/3 and 14-3-298/4, Town Sy.No.50, Ward No.45, Block M, Situated at Joshiwadi, Begum Bazar, Hyderabad, Telangana State and bounded by: North: Open to Sky, East: 6'-7" wide Corridor, South: Duct & Flat No.405, West: Open to Sky

N.RAMA RAO, Advocate,
"Umamaheswara Nilayam" Flat No. 104. Gayatri Towers, H.No.2-2-1109/1/3, Sharada Nagar, Bagh Amberpet, Hyderabad-13, Cell: 9849068841

IN THE COURT OF THE HON'BLE II Adll JUNIOR CIVIL JUDGE AT: MALKAJIGIRI
O.S. No. 53 OF 2023

BETWEEN:
UNION BANK OF INDIA
Malkajgiri Branch, ...Plaintiff
AND
Well Tech Systems ...Defendant
To
1. Well Tech Systems
Rep by its Prop.Ch Veera Chary S/o Badraiah
Age 52 Yrs Occ Business
R/o 12-1-503/14/A,
Laxmi Nagar Lalapet,
Secunderabad.

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **19-12-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B.PRAVEEN KUMAR,
Florance Marry, Advocates
Office at 105, Plot 31,
Hanmanth Reddy Complex,
Chittareddy Colony,
Tadbund X Road,
Secunderabad-09

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, HANAMKONDA DISTRICT, At : HANAMKONDA
O.S.No. 4792 of 2022

Between
1) P.S.Sreedhar Rao, S/o Smt.Late P.Padma, and others. ...Plaintiffs
AND
1) Gunda Srinivas Murthy Alias Gunda Srinivas, S/o Late Gunda Veeranna, Aged about 85 years, Occ: Retd. Employee, R/o.H.No.5-1-116,5-1-117,Near Golden Press, (opposite to SriRamulavavari hindu temple), ,Jambagh,Hyderabad-500012. Phone No.9441423417.
2) Gunda Giridhar S/o. Late Gunda Satyanarayana Murthy, Alias Satyanarayana, Aged about ;63 years, Occ:Business, R/o, B-45,Beside Swagruha Sweet Shop, Road No .9 Opp.Huda Complex, Kothapet, Saroornagar, Hyderabad. Pin500035, Telangana.Phone: 7093147040.
3) Gunda Pradeep Kumar, S/o Late Gunda Satyarayana Murthy, Aged about 60 years, Occ:Employee in Singareni Calories, CF26,Singareni Bhavan, Lakdikaphool, Redhills, Hyderaba. Pin No.500004. Telangana. Phone No.9491145251.
4) Smt.Gunda Vedavathi Murthy, D/o.Late Gunda Satyanarayana Aged about 58 Years, R/o.B-45,Beside Swagruha Sweet Shop, Opp.Huda Complex, Kothapet, Saroornagar,Hyderabad.Pin500035 Telangana.Phone No:9849510575.
5) Smt.Gunda Swaroopa Murthy, D/o Late Gunda Satyanarayana, Aged about 55 Years, Occ:House Wife,R/o.H No. B-45,Beside Swagruha Sweet Shop, Opp.Huda Complex, Kothapet. ...Defendants

Please take a notice that the above named plaintiffs have filed above suit vide O.S.No. 4792/2022 have been file in the court of Hon'ble Principal Junior Civil Judge, Hanumakonda District . The said case is stand posted to 2nd January 2025.for appearance before the Hon'ble court on **02.01.2025 at 10:30 A.M** either in-person or through the counsel, otherwise the matter will be decided exparte in your absence. **CLAIM :SUIT FOR PARTITION AND SEPARATE POSSESSON PLAINT FILED UNDER ORDER- VII, RULE 1 & 2 R/w. Sec. 26 OF CPC**

(1)SCHEDULE PROPERTY

All that the Residential House at Hanamkonda District bearing H.No.6-8-87 admeasuring 500 Sq.Yards situated at Hanamkonda Town bounded by :North : 20 " Road, South : Residential House, East:Residential Apartment Backside,West : H.No.6-8-86

(2)SCHEDULE PROPERTY

All that the Residential House at Mahabubabad muncipality bearing H.No.2-5-1 admeasuring 600 Sq.Yards situated at Mahabubabad Municipality bounded by :North : House No.2-5-2, Road. Sout 30" Road East :60" Road, west : Open gate 20 " road

(3)SCHEDULE PROPERTY

All that the Residential House at Mahabubabad muncipality bearing H.No.2-5-72 admeasuring 180 Sq.Yards situated at Mahabubabad Municipality,T.S. bounded by :North: House No.2-5-74/1,South : House No. 2-5-73. East : 20 " Road, West : 60 " Road

(4)SCHEDULE PROPERTY

All that the Agriculture land admeasuring Ac.5-0400 gts in Sy.No. 75, situated at Edulapusapalle village and Mahabubabad Mandal, Mahabubabad District and bounded by :North : Open Land,South : Open Land East : Open Land.

(5)SCHEDULE PROPERTY

All that the Agriculture land admeasuring Ac.5-0400 gts in Sy.No. 75/A/1, situated at Edulapusapalle village and Mahabubabad Mandal, Mahabubabad District and bounded by :North: Open Land South : Open Land, East: Open Land ,West : Open Land.

//BY ORDER OF THE COURT//
Sd/- **AKULA VENKATRAM, G.HARIKRISHNA,** Advocates,
H.No. 8-7-91/86/20-A, Padamavathi Nagar Colony, Hastinapuram Central, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE; SANGAREDDY DISTRICT, AT:: ZAHEERABAD.
O.S.No.13 OF 2022

BETWEEN:
G.Anthony Reddy ...Plaintiff
AND
P.Sulochana and others ...Defendants
TO
Syed Shakil, S/o Syed Suleman aged about 38 yrs, Occ: business R/o.at H.No.1-71, Mungi, Nyalkal village & Mandal Sangareddy District. Also R/o. at H.No.8-4-369 /593/J,NRR Puram, NA, Site-3, Borabanda Sanath Nagar, Hyderabad-500018 ...Defendant No.2

Please take notice that the above-named Plaintiff filed the above suit against the Defendants for Specific Performance of the agreement and also seeking for cancellation of Registered Sale Deed vide registered document bearing No.973/2021 registered in the office of the Tahsildar and Joint Sub Registrar, Nyalkal, the matter same is posted to 03-01-2025 for your appearance. If you have any objection, claim, title or interest over the Suit Schedule Property you may appear before the above-mentioned court on 03-01-2025 at 10:30 a.m. either in person or through an Advocate, otherwise the Hon'ble Court will proceed with the matter in your absence.

//BY ORDER OF THE COURT//
D.RAMAKRISHNA
MOHAN GOUD.K
PONNAM RAVINDAR
ADVOCATES
O/O.11-14-294/1, Siri Nagar,
LB Nagar, Hyderabad
Cell;9866267880

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XXVII Addl.M.M,RANGA REDDY DIST, AT: MAHESWARAM
O.S.No.149 OF 2020

Between:
The Society of Trustees of Indigenous Church in India Rep. by it's Elder & Authorised Person M.Stephen ...Plaintiff
AND
G.Konda Reddy & 4 others ...Defendants
To,
D-2.Smt.V.Pramodini W/o. V.Raghava reddy Age: 56 years, Occ:House wife R/o.Sai residency, Kondapur Village, Serilingampally, R.R.Dist, T.S

Sir, Whereas the above named plaintiff has filed the above suit seeking for partition and separate possession against you and others in respect of the suit schedule property. The Hon'ble court posted the matter on 27-12-2024 at 10.30. am for your appearance.

Therefore, you are hereby requested to appear before the Hon'ble junior civil judge cum xxvii Addl.M.M, at: Maheswaram, Ranga Reddy dist- T.S. at 10.30. am on 27-12-2024 either in person or through your counsel duly instructed. Otherwise the matter will be heard and decided exparte in your absence.

(By order of the court)
ANAJAIAH KANDULA
R.Malleshwari
Advocates
H.No.3-1-694Road No.6,
Kakathiya colony, L.B.Nagar, Hyd,
Ph.9949059075
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF HON'BLE ADDL. Junior Civil Judge AT: DEVARAKONDA
IA.No.7 of 2022
in
O.S.No.2 of 2022

Between:
Komireshetty Janardhan ....Petitioner/Plaintiff
AND
Gundu Sathaiah and others ...Respondents/Defendants
To,
1.Komireshetty Venkataiah S/o Narsimulu Aged about 58 years, Occupation: Agriculture R/o H.No.15-413, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy Dist.
2.Komireshetty Janardhan S/o Narsimulu Aged about 72 years, Occupation: Retired Government Employee, M.Mallepally Vg., Chintapally Mandal, Nalgonda District Presently Residing at H.No.1-6-19, Near LNS Temple, Chaitanyapuri, Dilsukhnagar Hyderabad.
...Respondents/Defendants No. 5 and 6

Please take notice that, the Petitioner/Plaintiff had filed the IA No.7 of 2022 seeking interim order in OS No. 2/2022, on the file of Hon'ble Addl. Junior Civil Judge, at Devarakonda. And the above matter has been posted on 08-01-2025 for your appearance. Hence, you are hereby directed to appear before the Hon'ble Court either in person or through advocate on 08-01-2025 at 10:30 AM, failing which the matter will be decided in your absence.

K.SREENIVAS
L.BHASKAR
Advocates
Counsel for the Plaintiff.
Office :Flat#402, Ravikiran Aprts,
Vinaynagar Colony, Saidabad,
Hyderabad, Cell: 9348303819

IN THE COURT OF THE HON'BLE XXVIITH ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
I.A.NO.53 OF 2024
IN
O.S.NO.48OF 2022

BETWEEN:
M.Jayanthi &another ...Petitioners/Plaintiffs
AND
Mr.Sailesh Kumar Gujjar ...Respondent/Defendant
Mr.Sailesh Kumar Gujjar, S/o Late Nagender Rao Gujjar Aged 55. Business, at 4-1-42, 43, 45/A, Old Bhoiguda, Secunderabad 500 003 ....Respondent/Defendant

Whereas Plaintiffs M.Jayanthi &another has instituted above suit for recovery of money for Rs.51,85,000/- against you. Plaintiffs also filed above I.A.No. 53 of 2024,Petition Filed Under Order VI Rule 16 And 17 Of C.P.C. Read with Section 151 of C.P.C.for the amending the Plaint in Main Suit. You are hereby to appear in the Court in person or through an advocate duly instructed. The said IA stand posted on 08-01-2025 at 10.30 A.M failing which the matter will be heard and decided Ex-Parte

(BY ORDER OF THE COURT)
G.V.Giridhar,
B.N.Radhakrishna Yadav,
B.Naveen Kumar
Advocates
Plot No. 77, Syndicate Bank Colony. West Marredpally, SECUNDERABAD57 500026. Cell. No. 8341742340

IN THE COURT OF HON'BLE ADDL. Junior Civil Judge AT: DEVARAKONDA
O.S.No.516 of 2021

Between:
Komireshetty Janardhan ..Plaintiff
AND
Gundu Sathaiah and others ...Defendants
To,
1.Komireshetty Venkataiah S/o Narsimulu Aged about 58 years, Occupation: Agriculture R/o H.No.15-413, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy Dist.
2.Komireshetty Eshwaraiah S/o Narsimulu Aged about 63 years, Occupation: Agriculture R/o H.No.1-9-202/5, Hanuman Colony Kushaiguda, ECIL Post, Hyd
...Defendants No. 5 and 6

